బోరు పక్షముల నుండి రక్షణకు
డబుల్ బర్డు బ్రాండ్ టార్పాలిన్స్‌ను
నిల్వచేయడమే వాడండి.
మీ సమీప డీలర్లను లేదా
మాన్యుఫాక్చరర్స్
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టుబాక్స్ నెం. 229, దావణగిరి-577002ను సంప్రదించండి
ఫోన్స్: 4404, 3889. Telex: 0844-225

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ఇంజనీరింగ్ & మెడికల్ ఎంట్రెన్స్ కోచింగ్
గత ఐదు సంవత్సరముల నుండి రాష్ట్రంలో
అత్యధిక ఇంజనీరింగ్ సీట్లుసాధిస్తున్న ఏకైకసంస్థ
విజ్ఞాన్ ట్యూటోరియల్స్ ఫోన్:24906
4/7, బ్రాడీపేట, గుంటూరు.
సీట్స్ రిజర్వేషన్ ప్రారంభం : 10-3-1986
క్లాసులు ప్రారంభం : 2-4-1986
యల్. రత్తయ్య, M.Sc.,M.Ed.,D.J.
డైరెక్టర్.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – మంగళవారం – 18-3-1986 – సంపుటం: 72 – సంచిక: 343 – పుటలు: 8 – వెల: 70 పైసలు – ✱ HYDERABAD EDITION

శోభరాజ్ పరారీపై సమగ్ర దర్యాప్తుకు పార్లమెంటులో ప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, మార్చి 17

శోభరాజ్, మరో ఆడగుడు జైలు నుంచి నాటకీయంగా తప్పించుకు పోయిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించగలమని ప్రభుత్వం పార్లమెంటులో హామీఇచ్చింది. శోభరాజ్ పరారీ ఉదంతం గురించి ఆందర్జాతీయ పోలీసు సంస్థ ఇంటర్‌పోల్‌సు కూడా హెచ్చరించామని ప్రభుత్వం ప్రకటించింది.

శోభరాజ్ పరారీ ఉదంతానికి బాధ్యులైన జైలు అధికారులమీద తుది రేమ వమోదు చేశామని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్దా పార్లమెంటు ఉభయ సభలలో వెల్లడించారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని తీవ్రమైన అంశంగా పరిగణిస్తున్నదన్నారు. బాధ్యులయిన వారిని రక్షించే ప్రశ్నేతలెత్త

జలంధర్‌లో కర్ఫ్యూ

చండీఘర్, మార్చి 17:

రెండు మతవర్గాల మధ్య ఘర్షణల అనంతరం జలంధర్ నగరం పాంథ్రీ అంతటా కర్ఫ్యూ విధించారు. హిందు శివసేన ఇచ్చిన బంద్ పిలుపు పాక్షికంగా మాత్రమే అమలు జరిగింది.

హోషియార్‌పూర్ జిల్లాలో ఒకవర్గపు వ్యాపారిని కాల్చివేశారు. ఆదివారం నాడు మత సంఘర్షణలు పోలీసుకాల్పుల్లో అయిదుగురుమరణించిన బాటాలావట్టణానికి సోమవారంఆదనపుపోలీసులబలగాలనెట్టారు. బాటాలా పట్టణంలో ఆదివారం కర్ఫ్యూ విధించారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా వుంది.

సంఘ వ్యతిరేకులు స్థానిక బాటిక మరియిపాలన్నంతొలంగించి వందుకు వేరన్దు సంఘటనలకు పాల్పడేయాలనేదిమాండ్‌కు మద్దతుగా శివసేన జలంధర్ బంద్‌కు పిలుపు ఇచ్చింది.

గత 24 గంటలలో పంజాబ్‌లో వలు ఇతర బాధ్యతల సంఘటనలు జరిగాయి.

బేగంబజార్‌లో ఇరువర్గాలఘర్షణ: పోలీసు కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17

ఒకే మతానికి చెందిన ఇరువర్గాలు సోమవారం బేగంబజార్ పరిసరంలో మర్రణంకు దిగడంతో వారిని చెదర గొట్టేందుకు పోలీసులు రెండు సార్లుగాలి లోకి కాల్పులుజరిపారు.

పోలీసుల కాల్పులలో ఎవరూ గాయపడ లేదు. అయితే ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఏడుగురు గాయపడినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది.

గత శనివారంనాడు ఇరువర్గాల మధ్య గొడవలు రావడంతో ఒక వర్గానికిచెందిన 70 మంది ఈరోజు అసిస్టెంట్ పోలీస్ కమీషనర్‌కు ఒక వినతిపత్రాన్ని ఇచ్చి వెడుతూ, మరోవర్గానికి చెందిన దుకాణాలపై దాడిచేయడానికి ప్రయత్నించారు.

కమల్‌ఖాన్ దేవిడీవద్ద ఇరువర్గాల ఘర్షణలకు పాల్పడగా వారిని చెదర గొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జీచేసి, వదిలం చేకపోవడంతో గాలిలోకి కాల్పులు జరిపారు.

ఈ సందర్భంగా పోలీసులు 12 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

కలైడోస్కోప్

రాజధానీ నగరాలు జీవనది ఒడ్డున వుంటే నీటి ఎద్దడి సమస్యలుండవు!

కళాశాల అధ్యాపకుల ప్రతినిధులతో ఎట్టకేలకు విద్యామంత్రి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17:

సమ్మె చేస్తున్న కళాశాల అధ్యాపకుల ప్రతినిధులతో విద్యాశాఖ మంత్రి శ్రీ గారి మద్దుకృష్ణమనాయుడు సోమవారం తమ కార్యాలయంలో చర్చలు జరిపారు.

అధ్యాపకుల కోర్కెలపై జరిగిన ఈ చర్చలు మంగళవారం కూడా కొనసాగు కాయి. మంత్రి చాంబర్‌లో జరిగిన ఈ చర్చలలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కాశీ పాండ్యన్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ గోపాలకృష్ణ, లెక్చరర్ల సంఘ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకోర్కెల గూర్చి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులతో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వెంకటరెడ్డి సోమవారం మూడుగంటల పాటు చర్చలు జరిపారు.

ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయి

పెళ్ళివారికి ఎదురైన మృత్యువు: 5గురి దుర్మరణం

హైదరాబాదు, మార్చి 17

మెదక్‌జిల్లా పటాన్‌చెరువు వద్ద ఒక పెళ్ళిబృందం ప్రయాణిస్తున్న జీపును ఒక ట్రక్కు ఢీకొనడంతో పెళ్ళివారిలో అయిదుగురు మరణించారు. మరో నలుగురికి గాయాలు తగిలాయి. వీరిని నగరంలోని గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.

ప్రమాదానికి గురైన పెళ్ళి వారు రామచంద్రాపురంలోని బి.హెచ్.ఇ.యల్. కాలనీకి చెందినవారు పటాన్‌చెరువుకు 12 కిలోమీటర్ల దూరంలో జాతీయరహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ట్రక్కు డ్రైవరు పరారైనట్లు తెలిసింది.

రు.30 కోట్లవిలువసహజవాయువుదహనం

న్యూఢిల్లీ, మార్చి 17

1984-85లో 305 కోట్ల 20 లక్షల ఘనపు మీటర్ల సహజవాయువు తగల బెట్టడం జరిగిందని, పెట్రోలియం సహజవాయుల శాఖామంత్రి శ్రీ శంభుశరణ్‌సింగ్ నేడు రాజ్యసభకు తెలిపారు. దీని విలువ రూ 30 కోట్ల 52 లక్షలని ఆయన చెప్పారు.

సహజవాయువును నిల్వచేసే బుల్లింగ్ సామగ్రి పదుపాయం లేక దానిని తగుల బెట్టేసట్లుగా వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ సామగ్రి దేశంలో పమ్మిద్దిగా ఉందని ఆయన శ్రీ పై. ఎస్. భూపత్‌రావు ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నాడు

ప్రమాదకర రసాయనాలు

దేశంలో ఆపాయకరమైన రసాయన పదార్థాల ఉత్పత్తిని, నిర్వహణను సమన్వయపరచడానికి ఒక సమగ్రబిల్లు ప్రతిపాదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తగిరి చర్చలు రేపు కొనసాగే అవకాశం దని ఆయన స్పష్టం చేశాడు.

21నుండి ఇంటర్‌బోర్డు సిబ్బంది సమ్మె

తమ కోర్కెలగూర్చి విద్యామంత్రి శ్రీ మదుకృష్ణమనాయుడుతో ఈ నెల 15వ తేదీన చర్చలు విఫలమైనాయనీ, కనుక ఈనెల 21నుండి నిరవధికసమ్మె జరపాలని నిర్ణయించినట్లు ఇంటర్మీడియెట్ బోర్డు సిబ్బంది సంఘం తెలియజేసింది. సిబ్బంది సంఘ అధ్యక్షులు శ్రీ వి. మనోహరరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ పి. వి. రామారావు సైమేరకు ఒక ప్రకటన చేశారు.

నగరంలో బ్రిటిష్‌బృందం: ముఖ్యమంత్రితో భేటి

హైదరాబాద్, మార్చి 17:

బ్రిటిష్ ప్రభుత్వానికి చెందిన విదేశీ అభివృద్ధిశాఖ సమీక్షబృందం సోమవారం నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును కలుసుకున్నప్పుడు ఆయన తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమకార్యక్రమాలను, ప్రత్యేకించి పట్టణాలలో మురికి వాడల మెరుగుదలకు చేపట్టదలచిన కార్యక్రమం తారికి వివరించారు.

జంటనగరాలలో మురికి వాడలమెరుగుదలకు బ్రిటిష్ ప్రభుత్వం విదేశీ అభివృద్ధిశాఖ సహాయం అందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ఎలా సాగుతున్నదీ అందనా చేసేందుకు వారు నగరానికి వచ్చారు.

వాతావరణం

గరిష్టఉష్ణోగ్రత	37 డిగ్రీలు
కనిష్ట ఉష్ణోగ్రత	22 డిగ్రీలు
గాలిలో తేమ	29 శాతం

రాష్ట్రంలో బస్సురూట్లు దశలవారీగా జాతీయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17:

రాష్ట్రంలోని బస్సు రూట్లను దశల వారీగా జాతీయం చేస్తామని రవాణాశాఖ మంత్రి శ్రీ కుందూరు జానారెడ్డి తెలిపారు.

నేటి మధ్యాహ్నం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్స్, రోడ్ల అభివృద్ధిపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ జానారెడ్డి పైవివరాలను తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 18 జిల్లాల్లోని బస్సు రూట్లు జాతీయమైనాయి. మరో అయిదు రూట్లు జాతీయం కావలసి వున్నాయనీ కాగా ఇటీవల కడపను చేశామని మంత్రి వివరించారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రైవేట్ బస్సులను అద్దెకు తీసుకుని నడపటం వల్ల ఎలాటి నష్టం రావటంలేదని తద్వారా అత్యధికాదాయం వస్తున్నదని ఆయన చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 8472 బస్సులు రోడ్డురవాణాసంస్థ నడుపుతున్నదనీ, రయాణీకుల అవసరాల మేరకు ఏటా యిదువందల నుంచి ఆరువందల బస్సులు అదనంగా పెంచుతున్నదని మంత్రి చెప్పారు.

గత మూడేళ్లుగా కార్పొరేషన్‌లో శాంతి వాతావరణం నెలకొని వున్నదని ఆయన చెబుతూ ఉద్యోగులకూ యాజమాన్యానికి మధ్య పత్రబంధాలు ఉన్నాయన్నారు.

దేశంలోని అన్నిరాష్ట్రాల రవాణా సంస్థలతో పోల్చి చూస్తే మన సంస్థ అగ్రస్థానంలో వున్నదని స్టార్స్‌లో కంటే కొనాలు జరుగుతున్నాయని చేసిన ఆరోపణలో సత్యం లేదనీ, బహుళ చిన్న చిన్న తప్పులు జరుగుతుండొచ్చు కనుక ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే తప్పకుండా కొంటామని మంత్రి చెప్పారు.

80-81 సంవత్సరంలో కిలోమీటరుకు 32 పైసలు ఖర్చవుతుండేదనీ ఇప్పుడు కిలోమీటరుకు 20 పైసలు మాత్రమే ఖర్చవుతున్నదనీ, పొంతకోణాలు జరగకుండానికి ఆస్కారమే లేదని ఆయన అన్నారు.

ఒక్క మహారాష్ట్ర కార్పొరేషన్‌ను మినహాయిస్తే దేశంలోని మరే కార్పొరేషన్లు ఇవ్వనంత వేతనాలను మన కార్పొరేషన్ ఉద్యోగులకు చెల్లిస్తోందని శ్రీ జానారెడ్డి తెలిపారు.

రాష్ట్ర విద్యుత్ సర్వీసులు పొందకుండా అర్టీసీ యాజమాన్యం విశాలాంగులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, జర్నలిస్టులకు 10 కోట్ల 94 లక్షల రూపాయల రాయితీలను కల్పించిందని మంత్రి తెలిపారు.

అర్టీసీ ఉద్యోగులపిల్లలకు శిక్షణ ఇవ్వటానికి ఈ ఏడాది అక్టోబరులో ఏలూరులో ఒక ఐ.టి.ఐ. శిక్షణాసంస్థను నెలకొల్పుతామనీ, ఈ ఏడాది అక్టోబరులోగానే బెల్లంపల్లిలో బస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తామని శ్రీరెడ్డి ప్రకటించారు.

రోడ్లు-భవనాల శాఖకు కేటాయించిన నిధులు తక్కువయినప్పటికీ ప్రభుత్వం నుంచి హెచ్చునిధులను రాబట్టేందుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. 83-84లో పదికోట్లు, 84-85లో పదకొండు కోట్లు, 85-86లో పద మూడుకోట్లు ఈ శాఖకు కేటాయించటం జరిగిందనీ అయితే 86-87కు ఎకరంగా అయిదుకోట్లను నుంచి 18 కోట్లను కేటాయించామని మంత్రితెలిపారు.

రోడ్ల వివరాలనికొస్తే ప్రస్తుతం 294 పనులు చురుకుగా కొనసాగుతున్నాయనీ, 9,300 కి.మి. పొడవుగల జిల్లాహద్దు రోడ్ల నిర్మాణాన్ని కూడా చేపట్టామని ఆయన తెలిపారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రానికే కేంద్రం నుంచి అత్యధిక ప్రాధాన్యత లభిస్తున్నదనీ, ప్రస్తుతం 116 పనులు చేపట్టామని హైదరాబాద్ - కర్నూలు, హైదరాబాద్ - కామారెడ్డి రోడ్ల మధ్య ప్రపంచ బ్యాంకు సహకారంతో రూ. 29 కోట్లు 36 లక్షలను వెచ్చించి పూర్తిచేస్తామని ఆయన పేర్కొన్నాడు.

అంతకు ముందు జరిగిన చర్చలో జనతాపార్టీ సభ్యుడు శ్రీ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ మిసీ ఎమర్జెన్సీ కాండవం చేస్తోందని ఆరోపించారు.

ట్రాన్స్‌పోర్టుడిపార్టుమెంటు ఇబాళాన్స్ వర్కుడిపార్టుమెంటే గామారింది. ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ల పేరిట వేధింపు చర్యలకు గురిచేస్తోంది. యాజమాన్యానికి-కార్మికులకీ మధ్య సమన్వయ వాతావరణం ఏర్పడలేదు. లాభాలువస్తే తెలుగుదేశం ప్రభుత్వం...లాభాలొస్తే యాజమాన్యం... నష్టాలొస్తే కార్మికులు బాధ్యులా?" అని శ్రీ నాయిని ప్రశ్నించారు.

"మీరలా విట్యాగా రాజకీయాలు నడుపుతున్నారు. ఆర్టీసీలో ఇబాళా మిసీ ఎమర్జెన్సీ నడుస్తోంది. ఉద్యోగులిచ్చే పేరింపు చర్యలకు గురి చేస్తున్నా"రని ఆయన విమర్శించారు.

తె.దే.కు చెందిన శ్రీ ఆనందరావు, శ్రీ దుర్గాప్రసాద్, శ్రీ బి. కృష్ణమూర్తి, వరదాసరోజిని, సి.పి.ఐ కి చెందిన శ్రీ జి. మల్లేష్ కాంగ్రెస్‌కు చెందిన శ్రీ కె.వి. సుబ్బారెడ్డి, సి.పి.ఎంకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణ తదితరులు కూడ చర్చలో పాల్గొన్నారు. తర్వాత పద్దుని సభ ఆమోదించింది.

కాంగ్రెస్ పార్టీనుంచి చౌదరి బహిష్కరణ

న్యూఢిల్లీ, మార్చి 17 :—

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో నామినేషను దాఖలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎ. ఎస్. చౌదరిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధి శ్రీ చౌదరిని పార్టీ నుంచి తొలగించారని. ఈ తొలగింపు వెంటనేఅమలులోకి వస్తుందని ఎఐసిసి ప్రకటించింది. పార్టీ అధికార అభ్యర్థి శ్రీ జి. స్వామినాయక్‌కు పోటీగా శ్రీ చౌదరి నామినేషను వేసిన విషయం తెలిసిందే.

సహకార సంఘాలు అన్నిటికి వెంటనే ఎన్నికలు: శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17 :

సహకార వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణకు ప్రతిపాదించిన "సింగిల్ విండో పద్ధతికి" కేంద్రప్రభుత్వ ఆమోదం లభించినా, లభించకపోయినా మిగిలిన సహకార సంఘాలన్నింటికీ వెంటనే ఎన్నికలు జరపాలని శాసన సభలో వివిధ ప్రతిపక్షాల సభ్యులు డిమాండ్ చేశారు.

అయితే సహకార శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు ఈ సహకార సంఘాలకు ఎన్నికలు ఎప్పుడు జరిపేది ఇద్దమిద్దంగా చెప్పకుండా, సింగిల్‌విండో పద్ధతికి ఆమోదం తెలపవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సార్లు విజ్ఞప్తి చేసిందనీ, ఈ పద్ధతికి కేంద్ర ఆమోదం వచ్చిన తర్వాత ఎన్నికలు జరుపుతామని తెలిపారు.

సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ని.హెచ్. రాజేశ్వరరావు, శ్రీ వి. నారాయణరావు అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానంచెబుతూ సహకార వ్యవస్థలో సింగిల్‌విండో పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

సహకారశాఖ రాష్ట్రప్రభుత్వ పరిధిలోనే ఉన్నప్పటికీ, సహకారశాఖకు "బాబాట్" రిజర్వు బాంకుల ద్వారా ఆర్థికసహాయం అందుతున్నందున సింగిల్‌విండో- వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించేముందు కాస్త్రి కేంద్ర ఆమోదంకోసం పంపాలని మంత్రి చెప్పారు.

సింగిల్ విండో పద్ధతిని ప్రయోగాత్మకంగా మూడుజిల్లాల్లో ఎత్తివేశ పెట్టే యోచన లేదనీ, కేంద్ర ఆమోదం లభిస్తే ఈ పద్ధతిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలుచేస్తామని శ్రీ దివాకరరెడ్డి అనుబంధ ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

సింగిల్ విండో పద్ధతికి, ఎన్నికలకు ముడిపెట్టడం సరిగా లేదనీ, కేంద్ర ఆమోదంతో సంబంధం లేకుండా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికలు జరపాలని సి. పి. ఎం, నాయకుడు శ్రీ నర్సా రాఘవరెడ్డి డిమాండ్ చేశారు.

వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికైన సభ్యులు లేకుండా అని అధికారుల చేతుల్లో ఉన్నందున దుణాల మొత్తాలు 40 శాతానికి పడిపోయాయని శ్రీ ఎ. ధర్మారావు (కాం) అన్నాడు.

సహకార రంగంలో ప్రభుత్వాధ్యక్షంగా ఎన్నుకోబడిన వారికే అప్పజెప్పాలన్నది ప్రభుత్వ విధానమనీ, అందుకే అనేక సహకార సంఘాలకు ఇప్పటికే ఎన్నికలు నిర్వహించామనీ, సహకార వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించేముందు ఎన్నికలు పెట్టడం మంచిదిగాదనీ, సింగిల్ విండో పద్ధతికి కేంద్ర ఆమోదం రాగానేఎన్నికలు జరుపుతామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో ఏర్పడిన అనావృష్టి కారణాల వల్ల సహకార పరపతి సంఘాల ద్వారా ఇచ్చే దుణాల మొత్తం కొద్దిగా తగ్గిందని మంత్రి చెప్పారు. అనావృష్టి వల్ల ఇకాయిలు పెరిగాయని ఆయన చెప్పారు.

రైతులు సహకారసంఘాలకు చెల్లించవలసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందా అని జనతా సభ్యుడు శ్రీ సి. సర్వారెడ్డి అడగ్గా, ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రామకృష్ణుడు చెప్పారు.

సి.పి.ఐ. నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, కొత్త పద్ధతి రాదు. పాత పద్ధతి కొనసాగినివ్వడు. అందువల్ల పాత పద్ధతి వ్యవకారం ఈ సంఘాలకు ఎప్పుడు ఎన్నికలు జరుపుతారు అని అడిగాడు.

జూన్‌లోగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు-ఎన్నికలు జరుపుతారా? అరవరా? శ్రీ పి. వెంకటపతి (మా.క) ప్రశ్నించారు.

తెలుగు దేశం పార్టీ హైదరాబాదు నగర పాలకసంఘానికి అన్ని హంగులు సమకూర్చుకొని ఎన్నికలు జరిపి సర్వ వ్యవసాయ పరపతి సంఘాలకు గూడా అన్ని హంగులు చేసుకున్నాక ఎన్నికలు జరుపుతారా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. చెంగారెడ్డి అడిగాడు.

కేంద్రం అనుమతిరాకపోయినా ఏ లేదీలోగా ఎన్నికలు జరుపుతారని శ్రీ రామకృష్ణారావు (సిపిఎం) అడిగాడు.

ఈ కొద్ద పరిమితిలోగా సింగిల్ విండో పద్ధతికి అనుమతి యివ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాసిందా అని శ్రీ టి సీతారాం (తె.దే) ప్రశ్నించాడు.

హైదరాబాదు నగర పాలకసంఘానికి 18 ఏళ్ళు ఎన్నికలు జరగకపోయినా మేము ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందనీ. సింగిల్‌విండో పద్ధతి పరిగాలేదని, అందువల్ల సింగిల్‌విండో పద్ధతికి ఆమోదం తెలపమని కేంద్రానికి అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి వ్రాశారని. కొద్దినెలల్లో కేంద్ర ఆమోదం లభిస్తుందని అనుకున్నామనీ, ఆమోదం వచ్చాక ఎన్నికలు జరుపుతామని మంత్రి తెలియ జేశాడు.

ట్రిబ్యునల్ సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 17:

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చట్టం సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. కార్మికుల సర్వీసు తగాదాలు, యితర అంశాలను త్వరగా తేల్చడానికి ఈ బిల్లు తోడ్పడుతుందని మంత్రి శ్రీ బిదంబరం చర్చలో పాల్గొంటూ చెప్పారు. కార్మికుల చట్టబద్ధమైన హక్కులను ఈ బిల్లు అవరోధం కాబోదన్నారు. కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునళ్ళను విరివిగా ఏర్పాటు చేయాలని మన్నారు. సి.పి.ఎం. సభ్యుడు త్రిపతి పాదించిన సవరణ తీర్మానాన్ని సభ అంతకుముందు తిరస్కరించింది.

170మంది డాక్టర్లకు సర్వీసు నుండి ఉద్వాసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17

సర్వీసులో వుండి అనధికారికంగా దేశాలకు వెళ్ళిన 170 మంది ప్రభుత్వ డాక్టర్లను సర్వీసు నుండి తొలగిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కె. ఎస్. ఎస్. కోటేశ్వరరావు వెల్లడించాడు.

శాసన సభలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో సర్వశ్రీ ఎం.వి.మైసూరారెడ్డి, ఎం. నాగిరెడ్డి, టి. అన్యుతకుమార్, జనార్దనరెడ్డి, జె. వి. దివాకరరెడ్డి, రాంభూపాల్‌చౌదరి, జె. విత్తరలజన్‌దాస్, ఎస్. రాజశేఖరరెడ్డి, జక్కా వెంకయ్య తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విదేశాలకు వెళ్ళేందుకు ఇద్దరు డాక్టర్లు వెంటుమాడ్లు విరళ్యంతర పత్రాలు పొందారట్లు చెప్పారు. వారు డాక్టర్ శాంతి, డాక్టర్ పై. విద్యాసాగర్ అని మంత్రి చెప్పారు.

శ్రీ విద్యాసాగర్‌కు తుల ప్రాతి పదికపై పక్షపాత వైఖరితో రెండు పర్యాయాలు సర్టిఫికేట్లు ఇచ్చారని శ్రీ పైమైసూరారెడ్డి ఆరోపించగా, ఆయనకు 1978 లోనూ 1984లోనూ విరళ్యంతర పర్టిఫికేట్లు ఇచ్చారనీ. అప్పుడు తానుమంత్రిగా లేమని శ్రీ కోటేశ్వర రావు అన్నాడు.

దీర్ఘకాలిక సెలవులో ఉండి అనధికారికంగా విదేశాలకు వెళ్ళిన డాక్టర్లు జనరావు 170 మంది వరకు ఉంటారనీ, వారిని సర్వీసునుండి తొలగిస్తామని మంత్రి చెప్పాడు.

సర్వీసునుండి గైర్ హాజరై సదాడాక్టర్లను తొలగించి వారిస్థానే కొత్తవారిని నియమించ వచ్చునగదా నని పి.టి.సి, నాయకుడు శ్రీ పి.హెచ్. విద్యాసాగర్‌రావు సలహాఇచ్చాడు.

ట్రాన్స్‌ఫార్మర్ల కొరత

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ రాష్ట్రంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కొరత లేదని చెప్పడంతో అందుకు ప్రతిపక్షాలసభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు.

కడప జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతోందని వి.వి.ధ పార్టీలకు చెందిన సర్వశ్రీ ఎం. రాగారెడ్డి, పి. వెంకటపతి, దూదిగిరిరెడ్డి, సుహమ్మద్ జానీ, ఎన్. రామచంద్రరెడ్డి, బద్దంబాల్‌రెడ్డి, వి. శ్రీరాములు సభ్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ప్రభుత్వరంగంలో శ్రీశైలం సమీపంలో తయారీ కేంద్రం నుండి ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ కేంద్రం 1985-86లో 6,200 ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇంతవరకు 5,203 వచ్చాయనీ మిగతా ట్రాన్స్‌ఫార్మర్లు ఈ నెలాఖరులోగా అందజేయడం జరుగుతుందని మంత్రి చెప్పాడు. రాష్ట్రంలో ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేసే సంస్థలు 27ఉన్నాయని అయన చెప్పాడు.

ప్రభుత్వరంగ సంస్థ తయారు చేసిన సంస్థలనుండే రాష్ట్ర విద్యుత్ సంస్థ ట్రాన్స్‌ఫార్మర్లు కొంటుందా అని శ్రీ పి.రామచంద్రారెడ్డి అడగ్గా, సభ్యుల సలహాను తప్పక పరిశీలిస్తామని మంత్రి చెప్పాడు.

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 17-40 ఎకరములు విస్తీర్ణము గల భూమి ప్రజాహితకార్యాలకు అంటే పెద్దకుడిసినతగినది, ఆర్థికంగా వెనుకబడిన వారిగుండ్లనివేసవస్థంములనిమిత్తం అవసరమైనదని భూసేకరణ చట్టంలోని 3, 7 నిబంధనల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి, నెల్లూరు నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ నిబంధన క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ నిబంధన (1) వ ఉప నిబంధన క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 9 వ నిబంధన (1) వ ఉపనిబంధనలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన తదనంతరమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి, నెల్లూరు కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలం : నెల్లూరు గ్రామము : రేగడిగూడూరు

సర్వే నెం.	భూమియొక్క వివరణ	భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణము ఎ. సెం.
1	2	3	4
80	వ్యవసాయ యోగ్యం	1) రంగయ్యగారి రంగారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	5-88
		2) పోరం తిమ్మరెడ్డి తండ్రి నాగిరెడ్డి	
79/1	"	1) తెలుగు వెంకటరామయ్య తండ్రి పుల్లయ్య	2-63
		2) అంబాల తిమ్మారెడ్డి తండ్రి అంకిరెడ్డి	
67/1ఎ	"	1) తమిట పుల్లయ్య తండ్రి తిమ్మన్న	1-57
		2) తెలుగు నుంకన్న తండ్రి చిన్నానాకన్న	
66	"	1) దేశం రామిరెడ్డి తండ్రి పి. లక్ష్మిరెడ్డి	7-32
		2) దేశం నారాయణరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి	
		3) దేశం వెంకటరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి	
		మొత్తం	17-40

(సం) జి. సత్యనారాయణ,
కలెక్టరు, కర్నూలు.

DIPR No. 1035/Ad1/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 7-55 ఎకరములు విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పెద్దకుడిసినతగినది, ఆర్థికంగా వెనుకబడిన వారిగుండ్లనివేసవస్థంములనిమిత్తం అవసరమైనదని భూసేకరణ చట్టంలోని 3, 7 నిబంధనల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి, నెల్లూరు నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ నిబంధన క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ నిబంధన (1) వ ఉప నిబంధన క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 9 వ నిబంధన (1) వ ఉప నిబంధనలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన పిదప తదనంతరమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందనికూడ ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి, నెల్లూరు కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలం : నెల్లూరు గ్రామం : రేగడిగూడూరు

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క యజమాని ఆక్రమణదారుని పేరు	తీసుకొన్న విస్తీర్ణము ఎ. సెం.
1	2	3	4
479/2	వ్యవసాయ యోగ్యం	1) వంగల శేషమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి	3-39
		2) పోతవు చిన్నపురెడ్డి తండ్రి చిన్న సుబ్బారెడ్డి	
480	"	1) వంగల పెద్ద రమణారెడ్డి తండ్రి వంగల వెంకటరెడ్డి	4-04
		2) వంగల చిన్న రమణారెడ్డి తండ్రి వంగల వెంకటరెడ్డి	
		3) వంగల వెంకటక్రిష్ణారెడ్డి తండ్రి వంగల వెంకటరెడ్డి	
		4) వంగల రామలక్ష్మమ్మ భర్త నారాయణరెడ్డి	
481/2ఎ	"	1) వంగల చిన్న రమణారెడ్డి తండ్రి వంగల వెంకటరెడ్డి	0-12
		మొత్తం	7-55

(సం) జి. సత్యనారాయణ,
కలెక్టరు, కర్నూలు.

DIPR No. 1035/Ad 1/C2/86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: Sri Radha Krishna, Phones: 236992, 235867.

రాజస్థాన్‌లో పాకిస్తాన్ హిందువుల అక్రమ ప్రవేశం

న్యూఢిల్లీ, మార్చి 17:

పాకిస్తాన్ నుండి రాజస్థాన్‌లో నవగర్ ప్రాంతంలోకి సరిహద్దు దాటి వచ్చిన 37 మంది హిందువులను సరిహద్దు భద్రతాదళం అదుపులోనికి తీసుకున్నట్లు ఒక ప్రకటన వెలువడింది. వీరిలో 16 మంది మహిళలు, 13మంది పిల్లలు ఉన్నారు.

వారు తమ సామానులన్ని 16 గాడిదలపై ఎక్కించుకుని వచ్చినట్లు ఈ ప్రకటన తెల్పింది.

దుర్గంధం గుప్ మంది

ఇదంతా రోజూ రోజూకూ గందరగోళంగా కనబడుతూ వుండటంతో ఇందులో ఏదో త్రికోణ ముందని రంగస్వామి అనుమానించాడు. దబ్బు వాపస్ చేయ్యమని ఆయన నాగరత్నమ్మకు లెటర్ వ్రాశాడు. జూలై 21-22 తేదీల్లో వెళ్ళి స్వయంగా అమెను కలిసి ఉద్యోగం పద్దు-డబ్బు తిరిగి ఇచ్చివేయ మన్నాడు.

ఆగస్టు 10, 1985 న రంగస్వామి సరాసరి బెంగుళూరు వెళ్ళి డిజిపికి కలిసాడు. ఆయనకు కూడా తన గోడంతా విన్నవించు కున్నాడు దబ్బు మొత్తం ఇచ్చివేయ వలసిందిగా అమెకు లెటర్ వ్రాస్తానని లేదా అమొత్తానికి ప్రామిసరి నోట్రాసి ఇవ్వవలసిందిగా అమెకు చెబుతానని రంగస్వామికి డిజిపి హామీ ఇచ్చాడు. వెళ్ళి తన పోదరికి కూడా కలవవలసిందిగా ఆయన సలహాఇచ్చాడు.

రాజీలో కూడా మడతపేచీ

అక్టోబర్ 20. 1985 న ఒకరాజీ తేదిరింద్రి, మూడువాయిదాల్లో రూ. 12.500 లు ఇవ్వడానికి నాగరత్నమ్మ ఒప్పుకున్నది.

మొదటివాయిదా కాలూకు రూ. 5వేలు రాయల్ కొప్పర్‌లోని కెనరా బ్యాంకు పేర బేరర్ చెక్ ఈ ఏడాది జనవరిలో ఇచ్చేటట్లు-

రెండోవాయిదా మొత్తం రూ. 5వేలు, ఈ ఏడాది మార్చి 31 నాటికిచ్చేటట్లు-

మూడోవాయిదా మొత్తం రూ. 2,500 లు ఏప్రిల్ 30న రంగస్వామి బావమరిది కె.సి. శేషగిరి పేరిట ఒక బేరర్ చెక్ ఇచ్చేటట్లు ఒప్పందం కుదిరింది.

ఇంత తతంగం ఎందుకయ్యా అంటే రంగస్వామితో నాగరత్నమ్మకు ఎటువంటి ప్రత్యక్ష వ్యాపార సంబంధాలున్నట్లుగా ఆధారాలు దొరకకుండా జేయడానికే!

అంతటితో నాగరత్నమ్మ తృప్తిచెందకుండా, ఈ మేరకు వంతకాలు పెట్టవలసిందిగా రంగస్వామిని అడిగింది. ముఖ్యమంత్రికి, డిజిపికి, గూఢచార విభాగంమీద రింపెండ్సు, హోం మంత్రికి ఇచ్చిన ఫిర్యాదులను వెలిగాలు ద్వారా ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.

రు 30వేలు తీసుకొని రు 12,500లు మాత్రమే ఇస్తానన్నదేమిటి? అందులో కూడా మొదటివాయిదా రు 5వేల కాలూకు చెక్కు ఎక్కడికి పోయినట్లు?

పంపకాలు సాగిన విధం బెట్టిదనగా...

నవంబర్ 11,1985న రంగస్వామి ముఖ్యమంత్రికి చ్చిన ఫిర్యాదులో నాగరత్నమ్మ అతని దగ్గర తీసుకొన్న రు 3 వేలను ఎవరికి ఎంతెంత వంచినట్లు చెప్పినది కూడా వివరించాడు.

నాగరత్నమ్మ వాటా రు 12,500లు శ్రీమతిళకుంతలా హెగ్డేవాటా రు 15,000 డిజిపివాటా రు 2,500లు

అందువల్ల బేతులు మారిన దబ్బుకు తాను జవాబుదారీ కాదనీ, తనవాటా మొత్తానికి అంటే రు. 12,500 కు మాత్రమే తాను బాధ్యుడనవనీ, ఆ మొత్తం వాపసు ఇస్తానని అమె రంగస్వామికి చెప్పిందట!

డిఐజిపి గారూ! మీరేమంటారు?

ఈ వ్యవహారాన్ని డి.జి.పి. దృష్టికి తీసుకురాగా— "విజిలెన్స్ కమిషన్స్ ఈ కేసును చేపట్టినందువల్ల నేనేమీ వ్యాఖ్యానించ దల్చుకోలేదు" అని ఆయన తెలిపాడు.

లోకాయుక్త విచారణకంతో విజిలెన్స్ కమిషన్ రద్దయింది కదా దీనిపిగాడు. అని చెప్పినప్పుడు "ఓహో అలాగా! అయితే అది లోకాయుక్త విచారణలో ఉన్నది కదా అని ఆయన అన్నాడు.

తనుంటుకోణం కాలూకు ఆరోపణలన్ని ఉపలోకాయుక్తకు వివేదిస్తామని దేశీయాంగమంత్రి శ్రీ వి. రామయ్య కూడ మందికి తెలియచేశారు.

బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి రాక

లండన్, మార్చి 17:

బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి సర్ జాఫ్రీ హాఒ అధికార హోదాలో ఈ నెల 30నుండి ఏప్రిల్2 వరకు భారతదేశంలో పర్యటిస్తాడు. ఆయన న్యూఢిల్లీలోని నాయకులతో ఉభయ దేశాలమధ్య పరస్పర ధానం గురించి ఉగ్రవాదులను ఇంగ్లాండు నుండి బహిష్కరించడం గురించి చర్చిస్తాడు.

ఆయన పర్యటనమేరంగా వస్తున్నాడు. ఏప్రిల్ 2 నుండి 5 వరకు పాకిస్తాన్‌లో పర్యటిస్తాడు.

నూతన కార్యవర్గాలు

హైదరాబాద్, మార్చి 17:

మెదక్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడు- కెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు- బండారు గాలయ్య, కార్యదర్శి- రామోదరరావు, కోశాధికారి - విశ్వనాథం.

జడ్చర్ల జర్నలిస్టుల సంఘానికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడు- హెచ్.కె. శంకర్, ఉపాధ్యక్షులు- గుండన్న, ప్రధానకార్యదర్శి ఎ.డి. మిషన్, కార్యదర్శులు- వి. వెంకటేశ్వర్లు, ఎ. అబ్దుల్ శుకూర్, కోశాధికారి- ఎస్. దీపక్‌రావు, కమిటి సభ్యులు- పి. హరిదాసన్, కె. లింగన్న, ఎస్. మోహనరావు, కె.ఆర్. చౌదరి, కె. క్యాంరావు.

బాంకు దోపిడీ

పాట్నా, మార్చి 17

శుక్రవారం మధ్యాహ్నం ఇక్కడికి 12 కిలోమీటర్ల దూరంలోని దానాపూర్ ప్రాంతంలో గ్రామీణబాంకుపై కొందరు పాయదులు దాడిచేసి రు. 2 లక్షలను దోచుకున్నారు.

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ,

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

(ఎలక్ట్రికల్ ప్రాజెక్టు)

టెండర్ నోటీసు నం. E/61/86

ఎన్. ఎఫ్. సి. హైదరాబాద్ వద్ద డిస్పెన్సరీని స్థిరణకు కలర్ పైరింగ్, రైటింగ్ & ఎత్తింగ్ ఇన్‌స్టలేషన్, వెహికిల్ సెయిన్ ఆనెన్సు, ప్లాస్టా కటింగ్ డికేటింగ్ మరియు డికంటెమ్నేషన్ భవనములు నకుగాను సీలువేసిన టెండర్లు 26-4-86 మ. 2 గం. వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇ. సి. ఐ. ఎల్. పోస్ట్, హైదరాబాద్-500762 వారిచే కోరబడు చున్నవి. అంచనా ఖరీదు రు 1,25,000 దరావత్తు సొమ్ము రు. 3125. ఈ క్రింది డాక్యుమెంట్లను క్రాతమూలకమైన దరఖాస్తునకు జతపర్చి వంపి 20-3-1986నుండి 5-4-86 వాటి వరకు పని రోజులనైనా ఉ. 10 గం.లు మరియు సా. 4 గం.ల మధ్య టెండరు డాక్యుమెంట్లు పొంద వచ్చును.

1) మానేజర్ (పైపాస్) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వారి పేర్న తీసికొన్న రు. 75 (తిరిగి యివ్వబడదు) లకు క్రాసు చేసిన బ. పి. ఓ. 2) ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు 3) గత 5 యేండ్ల కాలంలో ఇటువంటి స్వభావం మరియు స్థాయిగల పనులను నిర్వహించినట్లు విదర్శనంగా పనుల జాబితాతోపాటు క్లయింటు నుండి పొందిన సర్టిఫికేట్లు / టెస్టిమోనియల్స్ 4) ఆర్థిక స్థోమతను తెలుపుటకై బ్యాంకర్లు లేదా ఇటువంటి వారి నుండి పొందిన సాల్వెన్సీసర్టిఫికేటు, అసంపూర్తి దరఖాస్తులు పరిశీలించబడవు. ఇతర వివరాలను యీ కార్యాలయంలో వివరమైన టెండరునోటీసునందుచూడవలెను.

davp 645(438)85

హెగ్డే అర్ధాంగి హస్తం

(నవ పేజీ తరువాయి)

కార్యాలకు 15వ తేదీ కలవమని ముఖ్యమంత్రి అతనికి చెప్పాడు 15న వెడితే ఇంకొక్కరోజు ఆగిరమ్మని ఆయన రంగస్వామికి చెప్పాడు.

దుర్గంధం గుప్ మంది

ఇదంతా రోజు రోజుకూ గందరగోళంగా కనబడుతూ వుండటంతో ఇందులో ఏదో త్రికోణ ముందని రంగస్వామి అనుమానించాడు. దబ్బు వాపస్ చేయ్యమని ఆయన నాగరత్నమ్మకు లెటర్ వ్రాశాడు. జూలై 21-22 తేదీల్లో వెళ్ళి స్వయంగా అమెను కలిసి ఉద్యోగం పద్దు-డబ్బు తిరిగి ఇచ్చివేయ మన్నాడు.

ఆగస్టు 10, 1985 న రంగస్వామి సరాసరి బెంగుళూరు వెళ్ళి డిజిపికి కలిసాడు. ఆయనకు కూడా తన గోడంతా విన్నవించు కున్నాడు దబ్బు మొత్తం ఇచ్చివేయ వలసిందిగా అమెకు లెటర్ వ్రాస్తానని లేదా అమొత్తానికి ప్రామిసరి నోట్రాసి ఇవ్వవలసిందిగా అమెకు చెబుతానని రంగస్వామికి డిజిపి హామీ ఇచ్చాడు. వెళ్ళి తన పోదరికి కూడా కలవవలసిందిగా ఆయన సలహాఇచ్చాడు.

రాజీలో కూడా మడతపేచీ

అక్టోబర్ 20. 1985 న ఒకరాజీ తేదిరింద్రి, మూడువాయిదాల్లో రూ. 12.500 లు ఇవ్వడానికి నాగరత్నమ్మ

చర్చకు విద్యామంత్రి సమ్మతి

(నవ పేజీ తరువాయి)

విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఎంతో శ్రద్ధఉన్నదనీ, పరీక్షల తర్వాత వరిశాలు రావడానికి గతంలో 85 రోజులు పట్టేదనీ. రాత్రింబవళ్ళు కష్టపడి గతఏడాది 35 రోజుల్లోనే వరిశాలు వెలడి చేశామనీ ఈసారి కూడా అదే ఉద్దేశంలో పరిశాలు చేసుకుంటే ఉపాధ్యాయులు పరీక్షలముందు పనిమీద వెళ్ళడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఎంతో బాధతో కూడి విషయాలు చెబుతున్నారనీ. ఆయన అన్నాడు.

మమ్మ నాయకులతో చర్చించి తేదీని విద్యామంత్రి చెప్పలేకపోతే ముఖ్యమంత్రిని సలహా నిమిత్తంకుంటాను. వి. జె. పి. పక్షనేత శ్రీ ఎ. నరేంద్ర అన్నాడు. "మేం నిర్దేశించుకొని చెబుతామంటేనా అని విద్యామంత్రి అన్నాడు.

ఈ దశలో బాగారెడ్డిలేని సభకూంతా నేను నాయిదానేని మీ చాంబర్‌లో ప్రతిపక్ష నాయకులతో సంప్రదించండని సభకని కోరాను సభాపతి సభను వాయిదా వేస్తానమనుంటున్న సమయంలో రెవెన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి లేచి విద్యామంత్రి తర్వాత అడుగుతామని హామీ ఇచ్చారు. మీరు అడిగిన దాన్ని బట్టి ఒప్పుకున్నారు కదా అన్నారు.

తన విజ్ఞతాధికారాన్ని ఉపయోగించి సభకని నిర్ణయం తీసుకోవల్సిందిగా శ్రీ బాగారెడ్డి అన్నారు. అప్పటికి సభలోనే హామీ ఇవ్వాలంటే ఎలాగండి. ఇంకోక్కడియట్ వకీళ్లు పిర్యాదుచేస్తారు. తేదీలేగా ఈ నెల 19 లేగా పిలుస్తానన్నారు కదా. అంటే పరీక్షల తర్వాత అనికాదు అర్థం అని విద్యామంత్రి వివరించాడు.

ఈ దశలో సభకని కర్పించుకోవాలని 19 వ తేదీ లోపు అన్నారు కదా.అంటే రేపే మరి అని ప్రతిపక్షంవారికి వర్ధిల్లిన్నదానికి ప్రయత్నించాడు.

ఎల్లుండిలోపు అంటే రేపు తర్వాత ఉదయంకానగా అర్థమని రేపెన్యూమంత్రి వివరణ ఇస్తూ, రేపే పిలుస్తానని చెప్పడంవల్ల ప్రతిపక్షం వాడ అభ్యంతరం చెప్పాడు. రేపు తర్వాత పిలుస్తామని విద్యామంత్రిని చెప్పమనండి అని వాడు అన్నాడు.

మమ్మ నాయకులను పిలిచి చర్చిస్తానని నేను స్వయంగా చెప్పాను. పిలుస్తాను అని విద్యామంత్రి మళ్ళీ స్వష్టం చేయడంతో సభాపతి ఈ విషయంపై ఇక తర్కం అనుమతి ఇవ్వనంటూ ఎజెండాలోని అంశాలను చేపట్టాడు.

అంతకుముందు బ్రిటిష్ నాయకులు సర్వశ్రీఎం.బాగారెడ్డి(కాంగ్రెస్),సి.హెచ్. రాజేశ్వరరావు (సిపిఐ) పద్మా రాధారెడ్డి (సిపిఎం)సి.ఎల్. విద్యాసాగరరావు(బిజెపి) నాయినిపిల్లింగారెడ్డి(జనతా)మాజీమంత్రి (పబ్లిక్) వెంటనే విద్యామంత్రి ఉపాధ్యాయుల కళాశాల రెక్టరర్ల నాయకులతో చర్చించి అక్షరాదిమంది విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన తీర్చాలని కోరారు. ఈ విషయంలో సభాపతి వారిని తీసుకొని కళాశాల రెక్టరర్ల నాయకులు ప్రభుత్వం ప్రతిపక్షం వారితో చాంబర్‌లో తర్చలు ఏర్పాటుచేసినా సరితం శీఘ్రపరిష్కారం కాలేదు.

వివాహాలు

హైదరాబాద్ శాస్త్రిపుత్రు, శాస్త్రి బ్రిటిష్ రోడ్లు శాఖవారాలు పెన్షిపార్ సెక్రటరీ శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి కుమార్తె చి॥ కాంత కుమేదను, లేట్ శ్రీ వి. రంగనాయకులు కుమారుడు చి॥ కమల్ కుమార్‌కు 17 వ తేదీ ఉదయం 5-59 గంటలకు ఎగ్మిషన్ గ్రౌండ్స్‌లోని గాంధి పెంటపని హాలులో సైదంగా వివాహం జరిగింది. ముఖ్య మంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, ఎ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మండలి వెంకట కృష్ణారావు, కుటుంబ మంత్రులు ఉన్నవారికాలు. కేంద్ర పరిశ్రమల్ శాఖ వట్టుల శ్రీ జి.వి. కృష్ణారెడ్డి పెద్దఎత్తున అనధికారులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహం సందర్భంగా శ్రీ మూర్తి నేటి సాయంకాలం తేనేటి విందుచేశారు.

* * *

హైదరాబాద్ శాస్త్రిపుత్రు శ్రీ కుటుంబ శ్రమిరాజు జ్యేష్ఠపుత్రుడు చి॥ మురళీ కృష్ణ పార్థసారథి, లేట్ శ్రీ కె. ఈశ్వరయ్య కనిష్ఠపుత్రిక చి॥ కొణిజేటి లక్ష్మికి 17 వ తేదీ నెల్లూరిలో 3-41 గం.లకు విద్యానగర్ కమ్యూనిటీ హాలులో వివాహం జరిగింది. పలువురు బంధు మిత్రులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మైలారం జంటహత్యల ముద్దాయి అరెస్టు

విజయవాడ, మార్చి 17

మైలారం జంట హత్యల కేసులో ముద్దాయి గొల్ల లింగన్నను యెల్లారెడ్డి పల్లిలో, డి.వి.పల్లి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ తంబ్రికాంతరెడ్డి అరెస్టు చేశారు.

ఉగ్రవాదులకు సమయంచేస్తూ తూస్వాములకు వెదిరింపు ఉత్తరాలను అందజేస్తున్న మరో ముద్దాయి తూమాబాయిని కూడా అరెస్టు చేసినట్లు ఎస్‌పి శ్రీ ఎమ్. వి. రామతంబ్రరావు తెలిపాడు. (వి)

ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి

ఆదోని, మార్చి 17:

కర్నూలుజిల్లా ఫుట్‌బాల్ సంఘానికి కార్యదర్శిగా శ్రీ కె. శివారెడ్డి కడపటి అధ్యక్షులు స్వీకరించాడు. రాష్ట్ర ఫుట్‌బాల్‌సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జి. వెంకటేష్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపాడు. [కం]

బస్సుకోసం వినతి

ఆదోని, మార్చి 17:

ఆదోని నుండి బళ్లారికి సుద్యాహ్నం పూట ఆర్టీసీ బస్సులతోపాటు ప్రయివేటు బస్సులుకూడా నడుస్తున్నాయి. సాయంత్రం బస్సులులేవు. అందువల్ల సాయంత్రం బడుస్సర నుండి తొమ్మిదిన్నర గంటలలోగా రెండు బస్సులు నడపాలని స్థానికులు కోరుకున్నారు. [కం]

అమరజీవి పొట్టి శ్రీరాములుగారి 85 వ జన్మదిన సందర్భంగా మార్చి 16 న ఆయన విగ్రహానికి పుష్పమాల అర్పించినప్పటి ఫోటో. ఎడమనుండి: శ్రీ యం. వి. కృష్ణారావు, శ్రీ జలగం వెంగళరావు, మరియు పొట్టి శ్రీరాములు స్మారక సమితి అధ్యక్షులు శ్రీ కొత్తూరు శీతయ్య గుప్త.

యువ ఇంద్రజాలికునికి సన్మానం

ప్రపంచంలోని ఎకైక మేజిక్ స్కూలు బాలానందం మేజిక్ స్కూలు విద్యార్థి, ప్రొ॥ వి. వి. పట్టాభిరామ శిష్యుడు మాస్టర్ పామల నేలు మేజిక్ ప్రదర్శన ఇటీవల సికింద్రాబాద్ అర్ట్స్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైస్ చాన్సలర్ శ్రీ నవనీతరావు నేలును అభినందించి "కల్చరల్ అంబాసిడర్"గా అనే బిరుదు ఇచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ-బిలార్షరైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

VBRE/KZJ/DEN/56/86 తేది: 26-2-86

ఈక్రింది పంతకందాదులకై విడివిడిగా సీలువేసిన టెండర్లు తేది 9-4-86 మధ్యాహ్నం 3 గంటల వరకు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	సుమారు విలువ	దరావత్తు సొమ్ము డిపాజిట్
		రూ.	రూ.
1.	రామగుండం : వుద్దేశించిన సివిల్ క్వార్టర్లు టైప్-II-32 యూనిట్లను (డి/ఎస్) ప్రహరీగోడ మరియు గ్రౌండును అదనపుచేసి నిర్మించుట.	12,45,000	20,000
2.	రామగుండం : వుద్దేశించిన టైప్-III సివిల్ క్వార్టర్లు 8 యూనిట్లు (డి/ఎస్)ను సెప్టిక్‌ట్యాంక్ మరియు సీవర్ లైనుతోపాటు మరియు టైప్-IV 2 యూనిట్లను (ఎస్/ఎస్) నిర్మించుట	6,03,500	12,100
3	రామగుండం : వుద్దేశించిన టైప్-I క్వార్టర్లు 18 యూనిట్లు (డి/ఎస్)ను ప్రహరీ గోడ మరియు భూమిని అదను చేయుటతోపాటు నిర్మాణం.	7,38,500	14,800
4.	సిర్పూర్ కాగజ్‌నగర్ : వుద్దేశించిన సివిల్ క్వార్టర్లు టైప్-III 8 యూనిట్లను (డి/ఎస్) సెప్టిక్ ట్యాంక్ మరియు సీవర్ లైన్లతో నిర్మించుట.	4 85 500	12,100
5.	సిర్పూర్ కాగజ్‌నగర్ : వుద్దేశించిన టైప్-I క్వార్టర్లు 36 యూనిట్లను (డి/ఎస్) సెప్టిక్ ట్యాంక్ మరియు సీవర్ లైన్లతోపాటు నిర్మించుట.	16,65,000	20,000
6.	సిర్పూర్ కాగజ్‌నగర్ : వుద్దేశించినసివిల్ క్వార్టర్లు టైప్-II - 34 యూనిట్లు (డి/ఎస్) నిర్మించుట.	13,65,000	20,000

(ఇయిటములు అదు మాత్రమే)

పెండర్లు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, దక్షిణ మధ్య రైల్వే కాజీపేట వారి నుండి ఈ క్రింద తెల్పినట్లు పొందిన నకీల పారములందే వుండవలెను వీటి అరీదును సీనియర్ క్యాషియర్, (డి) రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడ లేదా చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే సికింద్రాబాద్ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపైగల ఏదేని స్టేషన్‌మాస్టర్‌కు వారికి చెల్లించి పొందిన నగదు రసీదును పెండరు ఫారముల ఖరీదై యు అభ్యర్థనలోపాటు (దీనిలో పెండరుదారుని చిరునామా దాఖలుపర్చాలి) జతపర్చి దాఖలుపర్చి పొందవచ్చును

పెండరు ఫారం ఖరీదు :

క్రమ సంఖ్య	వివరాలు	పెండరు ఫారం ఖరీదు
1)	పెండరు ఫారం కంట్రాక్టరునకు నేరుగా డ్రాయింగ్ లేకుండా అమ్మినపుడు ఎస్‌టి 5%+అదనపుటాక్స్ 1½%+ఎస్‌సి10% చొప్పున	రు 30
2)	కాంట్రాక్టరునకు డ్రాయింగ్‌తోపాటు పెండరు ఫారములు రిజిస్టర్డ్ పోస్టులో పంపినపుడు(రూ 30+10=40)+ఎస్.టి 5% అదనపు పన్ను ½%+ఎస్ సి 10% చొప్పున	రు. 40

పెండరు ఫారము అదిలీ చేయబడవు మరియు పెండరు ఫారం ఖరీదు తిరిగి ఇవ్వబడదు,

పోస్టు ద్వారా పెండరు ఫారం వారికి అందు తేది	24-3-86
పెండరు ఫారములకుగాను స్వయంగా అభ్యర్థనలను అందుకొనుటకు అందు తేది	4-4-86
దరావత్తు సొమ్ము డిపాజిట్ చెల్లించుటకు అందు తేది	9-4-86 సు. 2 గం. లకు
పెండరు దాఖలు పర్చుటకు అందు తేది	9-4-86 సు. 3 గం లకు
పెండర్లు తెరువబడు తేది మరియు సమయం	9-4-86 సు. 3-30 గం.లకు

డివిజనల్ ఇంజనీర్,
రైల్వే ఎలక్ట్రిఫికేషన్, కాజీపేట-506003.

PUB 612/85-86

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్
(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజెస్)
నిగాలుమ్ కింగ్ స్పెర్జర్ (P. O.) కిరాలుమ్ - 380015
Gram : STORES/HINDZINC Telex : 0495-243
Tele : 7301-7309
TENDER NOTICE No. VZS/IC/62 Dt. 7-3-1986

మైల్డ్ స్టీల్ రోల్డ్ సెక్షన్స్ కొత్తని అమ్మకము

ఈ దిగువ జాబితాలోని వస్తువులకు సీలువేసిన పెండర్లను కోరడమైనది. పెండరు కవరుపై పెండరు నోటీసు నెం., తేది, పెండర్ల చిరునామా, పెండర్లు తెరచు తేదీ స్పష్టంగా పేర్కొనవలెను.

క్ర.నెం.	జాబితా	పరిమాణం	ధరావతు
1.	మైల్డ్ స్టీల్ రోల్డ్ సెక్షన్స్ 3 మీటర్ల పొడవుకు మించని రౌండ్స్, స్క్వేర్స్, ఫ్లాట్స్, యాంగిల్స్ అన్నీ కొత్తవి.	200 మె.ట.	రూ. 30000/-

షరతులు, నిబంధనలు :

1. పెండర్లను పార్టీ లెటర్‌హెడ్స్‌పై 4-4-1986 న, 2-30గంటల వరకు దాఖలు చేయవలెను. సదరు పెండర్లు అదేరోజు సా. 3గంటలకు తెరవబడును. ఆలస్యంగా అందిన పెండర్లు అంగీకరించబడవు.
2. సామగ్రి తనిఖీ : పై సామగ్రిని మా స్టోర్సు డిపార్టుమెంటులో 26-3-86 తేదీ నుండి మ. 2 గం.-సా. 4 గం. మధ్య తనిఖీ చేసుకొనవచ్చును.
3. ధరావతు డిపాజిటు : పై తెలియపర్చిన ధరావతును సీనియర్ మేనేజరు (అకౌంట్సు), హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నంవారి పేర్న డిమాండు డ్రాఫ్టును పెండరుతో తప్పనిసరిగా జతపర్చవలెను. ధరావతు పై విధంగా జతపర్చని పెండర్లు విరాకరించబడును.
4. తెలియపర్చిన రేటు, అమ్మకం పన్నుకు అదనము.
5. అందిన అవర్లను పెండర్లు తెరచిన తేది నుండి 2 మాసములు వెల్లుబాటులో వుం

తెలంగాణాలో ఎక్కువ డిగ్రీ కాలేజీలు తెరవాలని గ్రాడ్యుయేట్స్ కోరిక

హైదరాబాదు, మార్చి 17

తెలంగాణా ప్రాంతంలో డిగ్రీ కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేయవలసిందిగా తెలంగాణా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అసంతృప్తి ప్రకటించింది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉన్నత విద్యకు అవకాశాలు తుంటుపడి పోతున్నాయని వెంటనే ఎ.కె.శేఖర్‌రావు నాయకత్వంలో పలు డిగ్రీకళాశాలలు తెరవాలని, ముఖ్యంగా 35 లక్షల జనాభా ఉన్న రాజధాని నగరంలో మూడే డిగ్రీ కళాశాలలు ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం తగ్గ తీసుకోవాలని ప్రసిడెంట్ శ్రీ అర్. సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ కర్నాటి లింగయ్య సంయుక్త విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ల అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తూ జూనియర్ లెక్చరర్ (గ్రేడ్-1) అనే మాటకు బదులుగా జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా మార్చాలని కోరారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యవర్గం

శ్రీ పి. రాంకృష్ణారెడ్డి అధ్యక్షులు సర్వ శ్రీ లక్ష్మణ్, పి. రాజయ్య, మల్లప్ప ఉపాధ్యక్షులు శ్రీ అబ్దుల్ రజాక్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. పాపయ్య కార్యదర్శి. సర్వశ్రీ వి. శంకరయ్య, కె.వి. ఇమాన్యుయల్‌రాజు, సి. రామలింగయ్య కె. పద్మనారాయణ సంయుక్త కార్యదర్శి. శ్రీ బంగారయ్య ఆర్థికకార్యదర్శి సర్వశ్రీ కె. వెంకట్‌రెడ్డి కె. లక్ష్మయ్య లక్ష్మణ్ జిల్లా కౌన్సిలర్‌లు.

డి. సి. శర్మ అవార్డుకి దరఖాస్తులు

జాతీయ అధ్యాపక సంక్షేమ నిధినాథు ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి. సి. శర్మ పేర మూడునగదు అవార్డులు వర్తి ఏర్పాటు ఇస్తారు. నగదు రూ. 1000 చొప్పున ఉంటుంది. ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ, హైయర్ సెకండరీ పాఠశాలల్లో పని చేసే 31 నాటికి 30 ఏళ్లు ఉత్తమోత్తమమైన సేవ చేసిన వారు దీనికి దరఖాస్తులు పెట్టుకోవచ్చు. విద్యా ప్రమాణాలను పెంచడంలోను, బోధనేతర విషయాలలో అసక్తికరమైన పనిచేసినవారు, పుస్తకాలు వ్యాసాలు వ్రాయడంలోను ప్రతిభను ప్రదర్శించిన వారు దీనికి అర్హులు. అభ్యర్థులు తమదరఖాస్తులను(2 కాపీలు)సెక్రటరీ, డైరెక్టర్, నేషనల్ ఫౌండేషన్ ఫర్ టీచర్స్ వెల్‌ఫేర్ ఒకకాపి,రాష్ట్రపాఠశాల విద్యాశాఖ డైరెక్టరు- ఒక కాపీ పంపవచ్చు. దరఖాస్తులు ఈ నెల 31 లోగా చేరాలి.

పింక్ ఫేవర్స్ వార్షికోత్సవం

పిన్ స్ట్రీట్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం, పింక్ ఫేవర్స్ స్కూల్ వార్షికోత్సవం, పటేల్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిప్పర్ శ్రీ బి.ఎస్. పీటర్ అధ్యక్షతన జరిగింది. పటేల్ నగర్ న్యూమెథడిస్ట్ స్కూలు కరస్పాండెంట్ శ్రీమతి హేమలత ఎలిస్ ప్రసంగించారు. శ్రీ కె. విజయ సత్యానంద్ వందన సమర్పణ చేశారు.

బ్లాక్‌బెల్ట్ ప్రదానోత్సవం

కోజన్‌సీ మార్షల్ ఆర్ట్స్ పాఠశాలలో డైరెక్టరు, చీఫ్‌ఎగ్జామినర్ శ్రీ మహ్మద్ అలీ రాష్ట్రంలోని 10 మంది కరాటే టీచర్లకు 3 వారాల పాటు శిక్షణ ఇచ్చారు. మొదటి డిగ్రీబ్లాక్‌బెల్ట్ హైదరాబాదుకు చెందిన శ్రీ శశికుమార్‌కి. కర్నూలు నగరంనుండి వచ్చిన శ్రీ ఎన్. యాదయ్య గెలుచుకోగా, రెండోడిగ్రీ బ్లాక్‌బెల్ట్‌ను విశాఖపట్టణం నుండి వచ్చిన శ్రీ అచ్యుత రెడ్డికి లభించింది. మిగతా వారికి నేవి యెల్లోస్ బెల్టులు లభించాయి.

విదేశాలలో బాలబాలికలకు గ్రామీణ శిబిరం

యూరోపులోని ఆమస్టర్‌డాంలో జూలై 11 నుంచి ఆగస్టు 7 వరకు, ఫిన్‌లాండులో జూన్ 20 నుండి జూలై 24 వరకు అంతర్జాతీయ బాలబాలికల గ్రీన్ గ్రామ శిబిరం నిర్వహిస్తాడు. రాష్ట్రం నుండి 11-12 ఏండ్లమధ్య ఉన్న ఇద్దరు బాలికలను, ఇద్దరు బాలురను, 16-7 ఏండ్ల మధ్య ఉన్న ఒక యువకుడిని ఫిన్‌లాండుకు ఎంపిక చేయవలసిందిగా అంతర్జాతీయ సంస్థ రాష్ట్రంలోని అనుబంధ సంస్థకు తెలియ జేసిందని కార్యదర్శి భాగూరి పంజయ్ ప్రసాద్ తెలియ జేశారు.

ఆయాదేశాల్లో అక్కడున్న తరిస్తాడు కాని రాజ పోషణ అక్కడుదు, ఇతర వ్యయం అక్కడుదు బాలబాలికా ప్రతినిధులే భరించుకోవాలి. అయితే ప్రతినిధులు మాత్రం తుదకైనవారై ఉండాలి. సంస్కారం, దక్కటి ఇంగ్లీషు భాషా జ్ఞానం కలిగి ఉండాలి.

ఈ శిబిరంలో పాల్గొనదలచిన వారు కాశీర్‌మాన్‌సన్ 6-3 682.ఎ గ్రీన్ లాండ్స్‌రోడ్. రాజ్‌భవన్‌రోడ్. హైదరాబాదు 482 దరఖాస్తులు ఏప్రిల్ 20వ తేదీకి పంపాలి.

ఎల్.ఐ.సి. పాలసీదారులకు ప్రత్యేక బోనసు చెల్లింపు

హైదరాబాద్, మార్చి 17:

జీవిత బీమాపథకం పాలసీదారులకు ఈ నెల 30వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేకవాల్యుయేషన్, బోనసు లభిస్తుంది. సెప్టెంబరు 1న వార్షికోత్సవం జరుగుతుంది. ఈ నెల 31న పాలసీలు అమలులో వున్న వారందరికీ ఇది వర్తిస్తుంది.

గత వాల్యుయేషన్ పరిశీలనలో ప్రకటించిన బోనసుగాక ఈ ప్రత్యేక బోనసు అదనంగా లభిస్తుంది. డివిజనల్ మేనేజరు శ్రీ టి. పాలరై మండ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 31 లోగా పాలసీలు క్రొత్తగా తీసుకున్న వారందరూ ఈ బోనసుకు అర్హులని తెలిపారు.

బీమాసంస్థ 84-85లో రు 54వేల కోట్ల విలువకు క్రొత్తగా పాలసీలు సమోదు చేయించింది. ఈ ఏడాదిలో నిర్దేశించిన రు. 6800 కోట్ల లక్ష్యాన్ని అధిగమించగలమని చెప్పారు.

ఫిబ్రవరి 28న క్రొత్తగా అమలు అయిన పాలసీల విలువ రు. 75 కోట్ల వేరకు హైదరాబాదు డివిజన్‌లో జరిగాయని, బొంబాయి తదుపరి స్థానం హైదరాబాదుదేనని వివరించారు. కోట్ల విలువకు వ్యాపార రాబడిన అధికారుల సంఖ్య ఆరోజున 85 అని చెప్పారు. ఇది కూడా బొంబాయి తదుపరి స్థానమే నన్నారు.

ఏడవ వర్షాణాళలో రు. 10 వేల కోట్ల విలువకు ఈ సంస్థ పాల్గొంటున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంస్థ పెట్టుబడులు రు. 300 కోటులు తెలియ జేశారు. ఇందులో మూడవ వంతు గృహ నిర్మాణ ప్రాజెక్టులకు మళ్లించబడుతున్నది. విద్యుత్సంబంధిలో పెట్టుబడి రు. 78 కోట్లు, జిల్లా పరిషత్ ఎత్తకాలలో పెట్టుబడి రు. 6 కోట్లు.

వరంగల్లు డివిజన్ పనిచేస్తుంది త్వరలో ప్రారంభిస్తుందని శ్రీ పాలరై చెప్పారు.

ఎల్.టి.సి నిధుల దుర్వినియోగం

జనగామ, మార్చి 17:

లీవ్ ట్రావెల్ కన్సెషను పథకాన్ని దుర్వినియోగం చేయడానికి ఆరోపణపై 14 మంది ఉపాధ్యాయుల నుంచి రూ 90 వేల రూపాయలను తిరిగి రాబట్టుకుంటున్నారు. ఐదుగురు వంతున మొత్తం కోట్టునుంచి పైచెల్లుకున్నారు.

జనగామ మండలిలో లీవ్ ట్రావెల్ కన్సెషను పొందడానికి అర్హులయిన వంతున్న 150 మంది దాకా వున్నారు. వీరు ఈ పథకాన్ని ఉపయోగించుకునేందుకు వీలుగా వ్యక్తిత్వం మండలి రూ 90 వేల రూపాయలు మంజూరు చేసింది. ఫిబ్రవరి 14 న తేదీన 125 మంది వంతున్న ఎల్ టి సి సౌకర్యం ఉపయోగించుకోవడానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులు ఆ వంతున్నవారు 26 వ తేదీన అందాయి. ఇందరు వంతున్న ఒకేసారి ఎలా నెలవులమీద వెళ్లగలరన్నది అనూహ్యం.

ఏదేమయినా రాష్ట్రంలోని పరిహద్దు గ్రామాలకు వెళ్లవచ్చిన వీరంతా విద్యుల సమర్పించడం భాయం. ప్రయాణపు బస్సు అసరేటర్లనుంచే వీరు బిల్లులు సంపాదిస్తారనేది కూడా నిర్వివాదాంశం. వీరుదాబలు చేసే బిల్లులకు కేటాయించిన నిధులు ఎంత వరకు సరిపోతాయనేది సందేహాస్పదమే. కాగా ఆడిట్‌లో ముందు ముందు అభ్యంతరాలు వస్తే వీరివద్దనుంచి కూడా తిరిగి ప్రయాణ బిల్లులు రాబట్టుకునే అవకాశం లేకపోలేదు.

అసలు ఈ తతంగం అంతా లేకుండా ప్రభుత్వోద్యోగులందరికీ నాలుగేళ్ళకో సారి ఎల్‌టిసి కన్సెషను కింద నెలరోజుల జీతం యిస్తే బాగుంటుందని కొందరు భావిస్తున్నారు. ఈ పథకాన్నికి అర్హులయిన వారు అర్టీసీ బస్సుల్లోనో, రైళ్ళలోనో ప్రయాణించాలని షరతు విధిస్తే దుర్వినియోగానికి అస్కారం లేకుండా పోతుందని మరో కొందరు అభిప్రాయపడుతున్నారు. (కం)

అధ్యాపకుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా వికారాబాద్ కళాశాల అధ్యాపకులు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఐ.ఎ.ఎస్. పరీక్షలకు ఐ.పి.ఎస్. అధికార్లను అనర్హులుచేస్తూ నిబంధనలు మార్పు

న్యూఢిల్లీ, మార్చి 17:

భారతీయ పోలీసు సర్వీసు నిబంధనలను మార్పు చేస్తున్నారు. క్రొత్తగా ఇందులో చేరినవారు ఐ.ఎ.ఎస్. పరీక్షలకు మునుముందు హాజరుకుండా చేయడం ఈ మార్పుల ఉద్దేశం. యువకులైన పోలీసు అధికారులు తమ విధినిర్వహణ నుంచి దృష్టిని మరోవైపు మళ్ళించకుండా చూడడం నిమిత్తం ఇలా చేస్తున్నారు.

ఒకవేళ పోలీసు సర్వీసుకు ఎంపికయిన వారెవరయినా ఐ.ఎ.ఎస్.కు పోటీ చేయదలిస్తే ఇందుకుగాను వీరాదిగ గడువు ఇస్తారు. ఆ విధమే కావలిస్తే ఐ.పి.ఎస్.లో చేరవచ్చు. కాని ఏడాది సీనియారిటీ పోతుంది.

సుమారు 50 శాతం ఐ.పి.ఎస్. రిక్రూట్లు ఇ.ఎ.ఎస్. పరీక్షకు తయారవడంలో హడావిడిగా వుంటున్నారు. దాదాపు 10 శాతం రిక్రూట్లు ఎంపిక కాగానే శేడర్ వదలి వెడుతున్నారు ఈ విధంగా అర్హులు గలవారు లభించడంలో కొరత ఏర్పడుతున్నదని అధికార వర్గాలవారు చెప్పారు.

పోలీసు అధికారులను 16 ఏండ్ల సర్వీసు పూర్తవగానే డి.ఐ.జి. హోదాకు ప్రమోట్ చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను హోంశాఖ కోరింది. 20 ఏండ్ల సర్వీసు అవగానే ఐ.జి. హోదాకు ప్రమోట్ చేయడానికి వీలు కల్పించాలని సూచించింది. క్రొత్తగా చేరేవారికి ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ సలహాలు ఇచ్చింది. శిక్షణ కార్యక్రమాల అమలు విషయమై హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ జె. ఎస్. బిదారీ శ్రద్ధ వహిస్తాడు. రిక్రూట్ అవగానే ప్రాథమిక శిక్షణ ఇస్తారు. ఆ విధమే మూడేండ్ల విస్తృత శిక్షణపొందాలి. ఇందుకు వీలుగా కోర్సులు రూపొందించబడ్డాయి.

6 నుంచి 10 ఏండ్ల సర్వీసు గల వారికి జూనియర్ మేనేజ్‌మెంటు కోర్సు 6 వారాలపాటు వుంటుంది. సీనియర్ మేనేజ్‌మెంటు కోర్సు 10 నుంచి 16 ఏండ్లు సర్వీసు గలవారికి 4 వారాలపాటు నిర్వహిస్తారు. 16 ఏండ్లు మించిన సర్వీసు గలవారికి రెండు వారాలకోర్సు వుంటుంది.

శిక్షణకు కాలా ఏరియా అన్ని అంశాలతో రూపొందించాడు. నవభారతంలో పోలీసుల పాత్రకు దాగా సంబంధించిన దిగా వుంటుంది.

వ్యక్తిత్వ వికాసం, నైతిక ప్రవర్తన గురించి ఒకపత్రం ప్రవేశ పెట్టబడింది. పోలీసు పర్యవేక్షణ, మనిషి ప్రవర్తన పట్ల అవగాహన, ఇప్పటి వక్రాలకు కలవడ్డాయి. ఈ పత్రాలు పరిపాలనా నిర్వహణ, నేరం కనిపెట్టడం, చట్టాలు మున్నగు వాటికి సంబంధించినవి.

ఒక బిట్‌రోర్ కార్యకలాపం కిందనిరాయుధంగా పోరాటం, యోగాధ్యయనం తుత చేర్చబడ్డాయి. మొత్తం మార్పులు 1050 నుంచి 2050 వరకు పెంచాడు. ఇవి యు. పి. ఎస్. సి. ఎంట్రన్స్‌తో సమానం.

దీని వలితంగా ప్రొబేషనర్లు తమ శిక్షణ పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తి చూపుతారు. అకాడిమిలో వచ్చిన మార్పులు వారి చివరి ర్యాంకింగ్‌లో లెక్కకు వస్తాయి. కాల్పులు, కమ్యూనికేషన్లు, డ్రైయివింగు, పైప్ రైటింగు, కంప్యూటర్‌లో శిక్షణ మేడుగుపడవచ్చు.

విశాఖపట్నంలో తూర్పు నౌకాదళాధిపతిగా వుంటూ ప్రమోషన్‌పై ఢిల్లీ వెళ్ళిపోతున్న వైస్ అడ్మిరల్ జె. జి. నాడ్‌కర్ణి, తూర్పు నౌకాదళాధిపతిగా పదవీస్వీకారం చేసిన వైస్-అడ్మిరల్ ఎస్.సి. చోప్రాని అభినందిస్తున్నారు.

అణుపాటవ పరీక్షల అజమాయిషీ వై ఒప్పందం :గోర్బచెవ్‌కు రీగన్ ప్రతిపాదన

వాషింగ్టన్, మార్చి 17:

అణుపరీక్షల అజమాయిషీలో అమెరికా సాధించిన నూతన సాంకేతిక విజ్ఞానంలో పాలుపంచుకోవలసిందిగా అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ రష్యా నాయకుడు శ్రీ గోర్బచేవ్‌కు లేఖ వ్రాసినట్లు వైట్ హౌస్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ జెర్జియన్ తెలిపారు.

ఏప్రిల్ మూడవ వారంలో అమెరికా అణుపరీక్ష కేంద్రం "నెవెడా" లో జరిగే పరీక్షను సందర్శించి, ఒక పరీక్షను నిర్వహించటానికి రష్యా నిపుణుని పంపవలసిందిగా శ్రీ రీగన్ ఆహ్వానించాడు. ఈ నూతన విధానంలో అజమాయిషీకి అంగీకారం కుదిరితే అణుపరీక్షల బహిష్కరణ ఒప్పందం కాంతియుత అణు విస్ఫోటన ఒప్పందాలను అంగీకరించగలమని శ్రీ రీగన్ స్పష్టం చేశాడు. దావివల్ల రెండు దేశాలు పరీక్షల అజమాయిషీని మెరుగుపరచుకోవచ్చునని ఆయనఅన్నాడు.

ఆ రెండు ఒప్పందాలను సెనేట్ ఆమోదానికి సమర్పించాలని, అణుపరీక్షల బహిష్కరణపై రష్యాతో చర్చలు పునః ప్రారంభించాలని శ్రీ రీగన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ముందుగా ప్రకటించిన మార్చి 31 తదుపరతకూడా అణుపరీక్షల విలువుదలను పొడిగిస్తామని రష్యా ప్రకటించడంతో ఒత్తిడి పెరిగింది. అమెరికా అణుపరీక్ష జరిపేదాకా తాము ఈ విలువుదల పాటిస్తామని రష్యా ప్రకటించింది. ఈ విలువుదల ఏలువును అమెరికాతిరస్కరించింది.

రష్యా చేపిన అణుపరీక్షలు తాము కూడా జరిపిన విమ్మట ఆ విషయం మాట్లాడవచ్చునని. అయితే మెరుగైన పరీక్షల అజమాయిషీని అంగీకరించటం ద్వారా దాని గురించి యిప్పుడు సంధి ఇంతవచ్చునని అమెరికా అన్నది.

మాస్కోలో విదేశాంగ ఉప మంత్రి శ్రీ వ్లాడిమిర్ కాంప్లెక్స్కోవ్ విలేకరులతో మాట్లాడుతూ అణు పరీక్షల విలువుదల విషయాన్ని అమెరికాలో తామే తేల్చుకోదలచినట్లు చెప్పారు. అణుపరీక్షల విలువుదలపై పై నెలలో చర్చలు జరిపాలని రష్యా ప్రతిపాదించిందని, దానికి అమెరికా అంగీకరిస్తే తమ బృందానికి రష్యా అణుశక్తి అధికారి అధికారి శ్రీ అంద్రోపిక్ పెట్రోస్యాంక్స్ నాయకత్వం వహిస్తారని శ్రీ కాంప్లెక్స్కోవ్ ప్రకటించారు.

అంతరిక్ష ఆయుధాల తగ్గింపుపై అమెరికా రష్యాలు జెనీవాలో జరపనున్న చర్చలలో అమెరికా బృందానికి శ్రీరోనాల్డ్ లేమన్ నాయకత్వం వహిస్తారని శ్రీ రీగన్ ప్రకటించాడు. ఆయన జనవరి నెలనుండి వైట్‌హౌస్ జాతీయ భద్రతా సంఘంలో రక్షణ, నిరాయుధీకరణ విభాగాధికారిగా వున్నాడు.

సారాత్రాగి ముగ్గురి మృతి

కలకత్తా, మార్చి 17:

మాలా జిల్లా మెహబుగ్రామంలో లైసెన్సు షాపులో సారాత్రాగి ముగ్గురు మరణించారు. మరో 100 మంది అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. వీరిలో 50 మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

భారతీయ విద్యాభవన్ స్నాతకోత్సవంలో ప్రజా సంబంధాల పి. జి. పరీక్షలో ప్రథమశ్రేణి సంపాదించిన హైదరాబాదు ఆకాశవాణి కేంద్రం అసిస్టెంటు డైరెక్టరు డా. ఆర్. ఎ. పద్మనాభరావుకు బంగారు, రజత పతకాలను బహూకరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. భాస్కరన్.

విశాఖ విమానాశ్రయం నౌకాదళానికి అప్పగింత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 17

విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో ఇప్పటి వరకు సివిల్ ఏవియేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ విమానాశ్రయాన్ని తూర్పు రక్షణ నౌకాదళానికి అప్పచెప్పబడింది.

ఈ సమావేశానికి తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ శ్రీ ఎస్. సి. చోప్రా, సివిల్ ఏవియేషన్ డిప్యూటి డైరెక్టర్ జనరల్ శ్రీ కె. ఎన్ ఎస్. కృష్ణన్, జిల్లా కలెక్టర్ శ్రీ కె.వి. రావు హాజరయ్యారు.

విమానాశ్రయాన్ని నౌకాదళానికి బదిలీ చేసే అధికార పత్రాలపై నౌకాదళం తరపున కమాండర్ భరత్, సి. ఎ. తరపున శ్రీ సారంగి వాటి సంతకాలు చేశారు. సంతకాలు అయిన తరవాత తూ. నా. అధినేత శ్రీ చోప్రా ప్రసంగిస్తూ భారతదేశ రక్షణావసరాల దృష్ట్యా తూర్పు తీరాన ఉన్న విశాఖపట్నం దాదా కీలక స్థానంలో ఉందని, ఇది కాక భారత దేశానికి ఉన్న సువిశాలమైన ఆర్థిక సముద్ర మండలాన్ని నిరంతరం పరిరక్షించవలసిన గురుతర బాధ్యత తూర్పు రక్షక నౌకాదళంపై ఉందని ఈ కారణాల వల్ల విశాఖ విమానాశ్రయం నౌకాదళాధిపతి ఆధ్వర్యంలో ఉండవలసివచ్చిందనిఆయన అన్నారు.

విమానాశ్రయం నౌకాదళ ఆధ్వర్యంలో ఉన్నా సివిల్ విమానాల రాక పోకలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడానికి సివిలియన్ ప్రయాణికుల వసతులను అభివృద్ధి చేయడానికి నౌకాదళబడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేసి నిరంతరం కృషి చేయగలదని కూడా శ్రీ చోప్రా తెలియజేశారు.

రాత్రి వేళల్లో విమానాల రాకపోకలు సాగించడానికి, దారి విమానాలు రావడానికి కూడా విశాఖ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని శ్రీ చోప్రా హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ (ఐ) తో సహకారానికి సిద్ధంగాలేం: సి పిఐ

పాసింగ్‌బోస్‌నగర్ (పాట్నా) మార్చి 17:

మతోన్మాదశక్తులను అణచివేయటంలో కేంద్రానికి సిపిఐ పూర్తి మద్దతునివ్వడానికి సిద్ధంగా ఉన్నదన్న వార్తను పార్టీ అధికార ప్రతినిధి ఒకరు ఖండించారు.

కేంద్రం మతోన్మాద ప్రాంతీయ శక్తులతో రాజీ కుదుర్చుకోవడం తమ పార్టీకి ఎంతమాత్రం ఇష్టం లేదని, తమ పార్టీ కాంగ్రెసుకు సహకరిస్తుందని ఎన్నడు మాటివ్వలేదని ఆయన స్పష్టం చేశారు.

ఇక్కడ జరిగిన 13వ పార్టీ కాంగ్రెసులో కొందరు పట్టుదల పార్టీ నాయకత్వం క్రమశిక్షణ వదలిపోతున్నట్లు చేస్తోందని, పార్టీని సరియైన మార్గంలో నడిపించలేకపోతోందని విమర్శించారు. అయితే ప్రస్తుతం నాయకత్వం మార్చదలచుకోలేదని పార్టీ అధికార ప్రతినిధి అన్నారు.

ఉపాధ్యాయులకు ఎన్జీవోల మద్దతు

అనంతపురం, మార్చి 17:

రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ఎన్జీవోల సంఘం అనంతపురంలో పూర్తి మద్దతును ప్రకటించింది.

ఆ మేరకు ఒక ప్రకటనచేస్తూ జిల్లా కార్యదర్శి శ్రీ మందరరాజయ్య ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని ఖండించారు. ముఖ్యమంత్రి తోక్యం చేసుకొని ఉపాధ్యాయుల డిమాండ్లను సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (వా)

గ్రామీణాభివృద్ధికి ఇతోధిక కృషి

సిద్ధిపేట, మార్చి 17:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద తర్జనా తీసుకుంటోందని రవాణాశాఖ మంత్రి శ్రీ జానారెడ్డి, దామ్మాట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ వెల్లడించారు.

తొగుట గ్రామంలో రు. 2 లక్షల 30 వేల ఖర్చుతో నిర్మించిన బలహీన వర్గాల హరిజన కాలనీ, హరిజన విద్యార్థి వసతి గృహాన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

తొగుట మండలా బాంక్ వారిచ్చిన డబ్బాలను, దామ్మాటలో ఆంధ్రా బ్యాంక్ వారిచ్చిన రు. 6 లక్షల డబ్బాలను పంపిణీ చేశారు. వెంకటరావుపేట గ్రామంలో కడలూడు వాగుపై రు. 3.5 లక్షలతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు.

గ్రామ పంచాయతీ భవనాన్ని, క్రాంతి పథం క్రింద రు. 1.30 లక్షలతో నిర్మించిన నింగాడుపుండి పల్లెబహాద్, టిప్పారం గ్రామాలకు వెళ్ళే రోడ్డును ప్రారంభించారు. తొగుట గ్రామపంచాయతీ పరిధిలోని బండపల్లి గ్రామ హరిజనవాడలో వీధి దీపాలను ప్రారంభించారు.

దామ్మాట శాసన సభ్యుడు శ్రీ డి. రామచంద్రారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఏ ద్ది సే ఉపశాసన సభ్యుడు శ్రీ తంద్ర శేఖరరావుకూడా పాల్గొన్నారు. తొగుట గ్రామ సర్పంచ్ శ్రీ మత్యంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. (కం)

విశాఖపట్నంలో "నేవల్ డాక్ యార్డు" అడ్మిరల్ నూపరింటెండెంటు పదవీస్వీకారంచేసిన రియర్ అడ్మిరల్ బి భూషన్

ఎల్.ఐ.సి. పాలసీదారులకు ప్రత్యేక బోనసు చెల్లింపు

పి.సి.సి. (ఐ) ఎస్.సి,ఎస్.టి. విభాగానికి కొత్త అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి. బాలయ్య.

కోడూరు శిబిరంలో 3 వేల పశువులు

అనంతపురం, మార్చి 17:

జిల్లాలోని బిందపత్రూడు మండలంలో కోడూరు గ్రామంలో నిర్వహిస్తున్న 'పశు శిబిరం'లో యింతవరకు 3000 పశువులు సమోదయినట్లు పశు సంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డా. డి. రాజశేఖర నాయుడు తెలిపారు.

ఈ ప్రాంతంలో తీవ్రంగా నెలకొన్న అనావృష్టి, పశుగ్రాసం కొరతలనుదృష్టిలో వుంచుకుని యీనెల 1వ తేదీ నుండి యీ శిబిరం ప్రారంభించారు. దీనివల్ల ప్రయోజనం పొందుతున్న 1750 మందిలో ఎక్కువమంది చిన్న, మధ్యతరగతి రైతులేనని ఆయన చెప్పారు.

మంచినీటి సౌకర్యంకోసం 3 గొట్టపు బావులు, అనేక తాపెలు ఏర్పాటు చేశామని, యిప్పటివరకు 50 లారీల పశుగ్రాసం శిబిరానికి అందిందని రోజు 7 లారీల మేత అవసరమని డి. నాయుడు వివరించారు. పశువులలో జబ్బుపడిన 60 పశువులకు చికిత్స చేయిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్, అడుగుడ పెటరినరి అధికారులు, అడుగుడ ఇన్స్‌పెక్టర్లు, అడుగుడ అసెండర్లు కియమితులైనారని ఆయన చెప్పారు. (వా)

విజయా బాంకు చిరునామా మార్పు

అనంతపురం, మార్చి 17:

అనంతపురంలో వై. పుల్లారెడ్డి కాంప్లెక్స్‌లోవున్న విజయా బాంకును కుబేర్‌రోడ్డులోని 15/130 యింటిలోనికి మార్చారు. ఈ నెల 13 వ తేదీన బాంక్ డి. ఎం. శ్రీ హెచ్. బి. అర్. శెట్టి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. (వా)

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు : 1938–1972.

ఒడలెరయని యొనరించిన నరవర యప్రియము తన మనఃఉసకగు దా
తొడలకు కవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు కిల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. ఫాల్గునమాస శు. సప్తమి : మంగళవారం

1986వ సం. మార్చి 18 : మంగళవారం. శు. సప్తమి : వ. 8.58. మృగశిర : రా. 3.14. వర్జ్యం : ఉ. 6.38 మొదలు 8 26 వరకు.

1986 వ సం. మార్చి 19 : బుధవారం. శు. అష్టమి : వ. 11.12. అశ్వని : తె. 5.38. వర్జ్యం : వ. 12.28 మొదలు 2.14 వరకు.

శ్రీ క్రోధననామసం. ఫాల్గునమాస శు సప్తమి : 18-3-1986 మంగళవారం

మేయర్ శ్రీ ప్రకాశరావు

కొత్తగా ఎన్నికైన హైదరాబాదు నగరపాలక సంఘం ఉంటుందా, రద్దు అవుతుందా అన్న సందిగ్ధస్థితిలోనుంచి బయటపడి, ఈ 14వ తేదీన జరిగిన ప్రథమ సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్లను, స్థాయీ సంఘాన్ని ఎన్నుకోగలిగిందంటే అక్కడికదే విశేషం నగర పాలకసంఘం ఎన్నికలలో ఏ పార్టీకి విస్పష్టమైన మెజారిటీ రాకపోవటం, 88 స్థానాలుగల ఏకైక పెద్దపార్టీ మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీతో పొత్తు పెట్టుకొనటానికి చెరి 24 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్(ఐ)గాని, తెలుగుదేశం పార్టీగాని సుముఖంగా ఉన్నట్లు కనిపించక పోవటంతో [కనీసం బాహాటంగా] అవలు ఈ సంఘం నిలుస్తుందా అన్న అనుమానం ఎందరికో కలిగింది. ఎన్నికలలో పెద్దఎత్తున దొంగఓట్లు పడ్డాయనీ, ఇతర అక్రమాలు జరిగాయనీ దాదాపు అన్ని పార్టీలవారు అంటూ పరస్పర నేరారోపణలకు దిగటంతో యీ అనుమానం మరింత ఎక్కువ అయింది. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు రేపు జరుగుతాయనగా కాంగ్రెస్[ఐ]పార్టీ మజ్లిస్ అభ్యర్థులను బలపరచనున్నట్లు ప్రకటించిన మీదట కనీసం ప్రస్తుతానికి నగరపాలక సంఘం అస్థిత్వానికి ప్రమాదం తొలగిపోవటమేకాక, మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నికలు నిరాఘాటంగా జరిగిపోయాయి.

రాష్ట్ర రాజధాని నగరపాలక సంఘంలో మొత్తం 100 మంది కార్పొరేటర్లు ఉన్నారు. జంటనగరాలనుంచి ఎన్నికైన 18 మంది శాసనసభ్యులు, నలుగురు లోక్‌సభ సభ్యులకు కూడా ఈ సంస్థలో సభ్యత్వం ఉన్నది. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు మజ్లిస్, తెలుగుదేశం పార్టీలతోపాటు కేవలం 12 స్థానాలుకల భారతీయ జనతాపార్టీ కూడా అభ్యర్థులను నిల్పింది. తెలుగుదేశం పార్టీతో సమానంగా స్థానాలుకల కాంగ్రెస(ఐ) మాత్రం అభ్యర్థులను నిల్పకపోవటం గమనార్హం. ఇప్పుడు ఎవరు ఏమని భాష్యం చెప్పినా 88 స్థానాలుకల మజ్లిస్ పార్టీని కాదని తమ అభ్యర్థులను గెలిపించుకోగల సత్తా తెలుగుదేశం పార్టీకిగాని, భారతీయ జనతాపార్టీకిగాని లేక ఆ రెంటికీ కలిపిగాని లేదన్న విషయం నిర్వివాదం. మరి ఆ పార్టీలు ఎందుకు అభ్యర్థులను నిల్పినట్లు? ఇదిఒక రాజకీయ వ్యూహంగా తోచక మానదు. భారతీయ జనతాపార్టీమాట ఎలాఉన్నా, తెలుగుదేశంపార్టీ మజ్లిస్‌తో బేరం సాగించేందుకే తన అభ్యర్థులను నిల్పిందని కొందరికి అనుమానం కలుగటం అసహజమేమీ కాదు. (మజ్లిస్-తెలుగుదేశం పార్టీలమధ్య కొంతకాలంగా సఖ్యత లేనిమాట నిజమే అయినా రాజకీయ పక్షాలమధ్య విరోధాలు, స్నేహాలు శాశ్వతమైనవి కాదుకాబట్టి వీరికి కలిగిన అనుమానాన్ని తేలికగా కొట్టివేసేవీలు లేదు.) అలాగే కాంగ్రెస(ఐ) తన అభ్యర్థులను నిల్పకపోవటం, మజ్లిస్ అభ్యర్థులను బలపరచనున్నట్లు చివరవరకు చెప్పకపోవటం ఇతర పార్టీలను తికమక పెట్టడానికేనన్న భావం చాలామందికి కలుగటంకూడా సహజమే. నగరపాలక సంఘంలో కాంగ్రెస(ఐ) మజ్లిస్‌ను బలపరుస్తుందని ఎన్నికలఫలితాలు వెలువడినప్పటినుంచి అంతా అనుకుంటున్నదే. కాంగ్రెస(ఐ) ఆదిలో ఏమిచెప్పినా చివరకు జరిగింది అదే. మతతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకొనటం తప్పని ఎవరు అన్నా ఆ తప్పుచేయని రాజకీయ పార్టీయే లేదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

మేయర్, డిప్యూటీమేయర్‌లుగా ఎన్నికైన శ్రీ కె. ప్రకాశరావు, శ్రీ ఎం కె మోబిన్‌లకు 68ఓట్లు చొప్పునవచ్చాయి. పోలింగ్‌కి ముందే తెలుగుదేశంపార్టీ సభ్యులు వాకౌట్ జరపటంతో ఆ పార్టీ అభ్యర్థులకు 19 ఓట్లు చొప్పున వచ్చాయి. మేయర్ శ్రీ ప్రకాశరావు నగరపాలక సంఘంచరిత్రలో ఈ పదవిని అలంకరించిన రెండవ హరిజనుడు కావటం సంతోషించతగ్గ విషయం. ఈ గౌరవం పొందినందుకు ఆయనను అభినందించక తప్పదు. కారణం ఏమైనప్పటికి ఒక హిందువును అందునా ఒక హరిజనుణ్ణి మేయర్ పదవికి నిల్పి గెలిపించిన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ రాజధానినగరంలో మత సామరస్య పరిరక్షణకు తోడ్పడి లౌకిక విధానాలపట్ల విశ్వాసాన్ని నిరూపించుకొనగలదని ఆశించాలి. మంచినీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం మొదలైన పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చటానికి కొత్త మేయరు, ఆయన పార్టీ వారు కుల, మత పార్టీ విభేదాలకు అతీతంగా కృషిచేయ్యాలి. ఈ కృషిలో వారికి కాంగ్రెస (ఐ) తెలుగుదేశం పార్టీల సహకారం అవసరమని వేరే చెప్పనవసరం లేదు. మేయర్ ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీల సభ్యులమధ్య జరిగిన వాగ్యుద్ధం కొందరికైనా వినోదం కలిగించి ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి నిన్న మొన్నటిదాకా మిత్రపక్షంగా ఉన్న భారతీయ జనతాపార్టీ నగరపాలక సంఘానికి ఎన్నికలు ప్రకటించబడింది లగాయతూ ఆ పార్టీకి గర్హ శత్రువుగా మారటం వింతగాతోచక మానదు.

చిన్న మొత్తాల పొదుపు : రాష్ట్రంలో కృషి

దేశం, రాష్ట్రంలోని ప్రజలలో పొదుపుచేసే అలవాటును ముమ్మరం చేసేందుకు భారత ప్రభుత్వ జాతీయ పొదుపుసంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ చిన్నమొత్తాలపొదుపు శాఖ కృషిచేస్తున్నాయి. జాతీయ పొదుపుసంస్థ ప్రధానలక్ష్యమైన చిన్న మొత్తాల పొదుపును ఉపాలా శాఖ ద్వారా ప్రోత్సహించేందుకు పథకాలు సెక్యూరిటీలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిన్నమొత్తాల పొదుపు శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

అన్ని తపాలాశాఖ కార్యాలయాలలో సెక్యూరిటీలు, అకౌంట్లుద్వారా పనూలైన మొత్తం మూడింట రెండిన వంతును నిర్ణీత కాలానికి ఉపాధి మూలితో భారత ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు మలివి తరహా దుణాలుగా ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం దాని పనులు సమీకరణకు ప్రజల పొదుపుద్వారా వసూలుచేసే కార్యక్రమాన్ని పెంపొందిస్తుంది. నెలవారి ప్రాతిపదికమీద రాష్ట్రప్రభుత్వానికి ఈ నిధులు బదలాయింపు జరుగుతుంది. ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 1985 సెప్టెంబరులో అన్ని తపాలా శాఖ కార్యాలయాల నుండి రూ. 15 కోట్లను వసూలుచేసినట్లయితే, అక్టోబరు మాసంలోనే రాష్ట్రప్రభుత్వానికి రూ. 10 కోట్లను భారత ప్రభుత్వం విడుదలచేస్తుంది. అందువలనే, ఈ పద్ధతిద్వారా పనులు సమీకరణలో రాష్ట్ర ప్రభుత్వాలు అమిత శ్రద్ధ కక్తులను కనపరుస్తున్నాయి. అనేక రాష్ట్రప్రభుత్వాలు తమ రెవిన్యూ వస్తు ద్వారా వసూలుచేసిన మొత్తం కంటే ఎక్కువగా కొన్ని రాష్ట్రప్రభుత్వాలు జాతీయ పొదుపుసంస్థ ద్వారా సాధిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 1984-85 ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు రూ. 100 కోట్లనుదాటి రూ. 150 కోట్లకు చేరాయి. అంటే, భారత ప్రభుత్వంవల్ల రాష్ట్రప్రభుత్వానికి దాని పనులకు అధికం చేసేందుకు రూ. 100 కోట్లు అదనంగా అయినాయి. ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు రూ. 300 కోట్లకుపైచే అవకాశాలు వున్నాయి.

పొదుపు సంస్థలో పొదుపు చేసిన వ్యక్తికి కూడా అధిక లాభం పొందుతున్నాడు. బ్యాంకు అకౌంటు ప్రారంభిస్తే ఇచ్చే వడ్డీకంటే జాతీయ పొదుపుసంస్థ సెక్యూరిటీ అకౌంట్పై అతనికి ఎక్కువ వడ్డీ వస్తుంది.

బ్యాంకులకంటే ఆ విధంగా ఎక్కువ వడ్డీరేటు సంపాదిస్తూ, కేంద్రప్రభుత్వంచే నిర్వహింపబడుతున్న దీనిలోపెట్టుబడి పెట్టడానికి, పొదుపుచేసిన డబ్బుకి ఎక్కువ భద్రతకూడా అభిస్తుంది.

సోషల్ సెక్యూరిటీ సర్టిఫికేట్, రికరింగ్ డిపాజిట్ అకౌంటు అనే రెండు పేర్లతో జాతీయ పొదుపుసంస్థ సెక్యూరిటీలు అకౌంట్పులను జీవిత భీమా సౌకర్యాలతో కల్పించింది. 10 సంవత్సరాలకు బ్యాంకులో రూ. 1000ల పెట్టుబడికి రూ. 2,980 లను మాత్రమే యిస్తాడు, అదే 10 సంవత్సరాలకాలంలో రూ. 1.000 లకు జాతీయ పొదుపుసంస్థలో సోషల్ సెక్యూరిటీ సర్టిఫికేట్‌లో పెట్టుబడి పెడితే ఆ పదిసంవత్సరాల కాలంలో అతని జీవితానికి నష్టభరణంకల్పిస్తూ పదో సంవత్సరం అంతమయ్యేటికి రూ. 3,000 అతను ఇస్తుంది.

5 సంవత్సరాలకు పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ అకౌంటు మాదిరి ఏ చందాదారుడైనా నెలకు రూ. 20లకు ఎక్కువ కాకుండా రక్షిత పొదుపు ప్రణాళికలో అంతర్భాగంగా పెట్టుబడి పెట్టవచ్చును. క్రమబద్ధంగా మొదటి 24 నెలలు చందాకట్టిన ప్రతివ్యక్తి ఈ రక్షితపొదుపు ప్రణాళిక సౌకర్యాన్ని పొందుతాడు. క్రమబద్ధంగా 24 నెలలు చందాకట్టిన తర్వాత చందాదారుడు చనిపోతే, తంజావూరుకు మొత్తం 5 సంవత్సరాల కాలానికి చెల్లించిన విధంగా, అతని నామినీ ఐదుసంవత్సరాల రికరింగ్ డిపాజిట్ అకౌంటుకు గడువు పూర్తయ్యేటప్పటికి పొందే మొత్తాన్ని పొందుతాడు.

జాతీయ పొదుపుసంస్థ యొక్క సెక్యూరిటీ అకౌంట్పులోని అన్ని పెట్టుబడులు బాబడి పన్ను చట్టంలోని 80 (సి) లేక 80 (ఎల్) లేక రెండు ప్రయోజనాలకు అర్హత కలిగి వున్నాయి. ఏడు సంవత్సరాల జాతీయ పొదుపు సర్టిఫికేట్, పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు అకౌంటు, పదిసంవత్సరాల మనీలేటిడ్ డైమ్ డిపాజిట్ అకౌంటు, పబ్లిక్ ప్రావిడెంటు ఫండు అకౌంటువలె కాన్ని సెక్యూరిటీలు, అకౌంట్పులకు బాబడిపన్ను మినహాయింపు ఉన్నది. జాతీయ పొదుపు సంస్థయొక్క మిగిలిన సెక్యూరిటీ అకౌంట్పులలో పెట్టుబడులకు ఇతర సర్టిఫికేటు సెక్యూరిటీలతో సహా రూ. 2.65.000 వరకు సంవత్సరపన్నునుండి మినహాయింపు ఇచ్చాడు.

పదవీ విరమణచేసిన ఉద్యోగస్తులు, వారు పదవీ విరమణవల్ల అధిక మొత్తంలోపొందే గ్రాట్యుటీ, రిటైర్‌మెంటు ఇంకా ఆదాయాలను పెట్టుబడిగా పెట్టితే, ప్రతి ఆరునెలల కొకసారి 12 శాతం వడ్డీనిచ్చేలా జాతీయ పొదుపు సర్టిఫికేట్ 6వ ఇష్యూప్రకారం వారికి క్రమబద్ధంగా రాబడివచ్చే విలున్నందున పదవీ విరమణ చేసిన ఉద్యోగస్తులకు ఇది ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తుంది.

నామినేషన్, బదలాయింపు, తనఖా పెట్టకొనే సౌకర్యాలు :- సెక్యూరిటీ అకౌంటుగల వ్యక్తి చనిపోయినపుడు మొత్తాన్ని పొదుపు చేసిన అతను ఆమె ఈ మొత్తాన్ని తీసుకొనేందుకు ఒకరు అంత కంటే ఎక్కువ మందిని నామినేట్ చేయవచ్చును. నామినీలు, వీలునామా పత్రాలు, ఆస్తికి ఉత్తరాధికారి అను సర్టిఫికేట్ల వంటి న్యాయపత్రాలను దాఖలు చేయనవసరంలేదు. సెక్యూరిటీ అకౌంట్ గల వ్యక్తి చనిపోయినట్లు సర్టిఫికేటు దాఖలుచేసి ఆ మొత్తాన్ని, దానికి నిర్ణయించిన వడ్డీతోసహా తీసుకోవచ్చును, అదే విధంగా అకౌంటును గానీ, సర్టిఫికేటునుగానీ దేశంలోని ఏ ఇతర పోస్టాఫీసులకైనా బదలాయింపు చేసుకోవచ్చును. అలాగే రుణాలు, అడ్వాన్సులు కొరకు వీటిని బ్యాంకుల్లో జమచేసేటట్లుకానే పొత్తర్యంకూడా సెక్యూరిటీలు, అకౌంట్పు కలిగియున్నాడు. అత్యావశ్యకత సమయంలో జాతీయ పొదుపుసంస్థ సెక్యూరిటీలు, అకౌంట్పు అందు గడువుకు ముందేనగదుగా మార్చుకోవచ్చును.

ఒకదులేక ఉమ్మడి డిపాజిట్లు సంవత్సరానికి పొందే 5.5 శాతం వన్నులేని వడ్డీకి అదనంగా వారి పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు అకౌంటులో ఏప్రిల్ నుండి సెప్టెంబరువరకు గానీ, అక్టోబరు నుండి మార్చి వరకు గానీ కనీసం రూ. 200 బ్యాలెన్సు ఉంచుకొంటే, వారు ఆకర్షణీయమైన బహుమతులకు అర్హులవుతారు

అన్ని రకాల పెట్టుబడి దారులకు, పొదుపుదారులకు ఒక పూర్తిపొదుపు ప్రణాళికను జాతీయ పొదుపుసంస్థ ప్రతిపాదిస్తుంది. పెట్టుబడికాలంలో పెట్టుబడిదారునికి ఎక్కువ రిక్వెరిటీ వదుపాయం ఉంటుంది. వారి చిన్న మొత్తాల పొదుపు నుండి మూలధనం పెంచేందుకు త్వరలో జాతీయపొదుపు సంస్థ వివిధరాబడి పద్ధతుల పొదుపు పథకాలను ప్రజలకు సమకూర్చుతుంది. అదే సమయంలో మన రాష్ట్ర జాతీయాభివృద్ధిలో పాల్గొనే అవకాశాన్ని జాతీయపొదుపుసంస్థ ప్రజలకు కల్పిస్తోంది.

(అం. ప్ర. స. పౌ. శా)

ఒక తండ్రి ఆవేదన

ఆర్యా, ప్రస్తుతం జరుగుచున్న ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమ్మెను దృష్టిలో పెట్టుకొని ఒక సామాన్యునిగా గాక, బాధ్యతగల ఒక తండ్రిగా యీ లేఖ వ్రాస్తున్నాను.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయులే ఈరోజు వారి భవిష్యత్తుకు ఆటంకము కల్పిస్తున్నారని నేను అనుకుంటున్నాను. ఈనాడు విద్య సామాన్యునికి అందుబాటులోలేనంతగా ఖరీదుకు పెరిగిపోయింది. ఇటువంటి పరిస్థితిలో మధ్యతరగతి కుటుంబీకులు చిన్న జీతాలు వచ్చే తల్లిదండ్రులు తమ పిల్లలని ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఒక్క సంవత్సరము వృథా అయిపోతుంటే ఆ తల్లిదండ్రులకు ఎంతనష్టాతరంగా వుంటుందో ఉపాధ్యాయులు ఆలోచించకపోవడం శోచనీయం. విద్యార్థుల భవిష్యత్ పరంగా ఆలోచిస్తే వారి జీవితంలో ఒక సంవత్సరం వృథా అయితే అది తిరిగి రాదుకదా. ఆ సంగతి తెలిసిన గుడువుడు పథకం మాని యీ సమ్మె చేయడం కేవలం విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బ తీయడమే అవుతుందని నా అభిప్రాయం.

అధ్యాపకులు, లెక్చరర్లు న్యాయమైన కోర్కెలు కోరడంలో ఎంతమాత్రం అన్యాయం లేదు. అలా కోరే హక్కు వారికి వుంది. కానీ, సమయం మాని విద్యార్థుల పరీక్ష సమయంలో సమ్మె చేయడం నూటికినూరుపాళ్ళు అన్యాయం.

సమ్మెకాలం పూర్తయిన తర్వాత ప్రభుత్వము అధ్యాపకులు ఒక నిర్ణయానికి వచ్చి సమ్మె విరమిస్తారు. అప్పుడు సమ్మెకాలంలోని వారిజీతాలను తిరిగి యివ్వమని కోరతారు ప్రభుత్వం అంగీకరిస్తుంది. సమ్మెకాలంలో జీతాలు వారికందుతాయి. కాని సమ్మెకాలంలో వృథా అయిన విద్యార్థుల కాలం తిరిగి రాదు. సమ్మెకారణంగా వృథా అయిపోయిన ఆ సంవత్సరము మళ్ళీ తిరిగి రాదు. సమ్మె ఫలితంగా వృథా అయిన వారి చదువును ఎవరు తిరిగి ఇవ్వగలరు? ఈ దేశంలో ఎన్నో విద్యార్థులసంఘాలు, యూనియన్లు అసోసియేషన్స్ వున్నాయి. వారంతా యీ సమయంలో ఎందుకు మౌనంగా వున్నారో నాకర్థం కావడము లేదు. ఇలాంటి సమయంలో విద్యార్థి సంఘాలు ముందుకొచ్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపరిష్కారంచూపడం ఎంతైనా అవసరం. విద్యార్థి యూనియన్లు వివిధ పార్టీలు, విధానాలు వుండి వుండవచ్చును. కాని ఇటువంటి సమయంలో వారంతా ఏకమై కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. యూనివర్సిటీవారు, విద్యాశాఖవారు, బోర్డువారు ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యముగా నిలబడి పరీక్షలను జరిపించవలసిన అవసరం ఎంతైనా వుంది. వారికి సహకరించడానికి విద్యార్థుల తల్లిదండ్రులుగా మేమంతా సిద్ధంగావున్నాము. మాలో కూడా డిగ్రీలున్నవారు ఎందరో అన్నాను కాని, ఉపాధ్యాయుల సమ్మె కారణంగా పరీక్షలను మాత్రం నిలిపివేసి విద్యార్థుల భవిష్యత్‌ను పాడుచేయవద్దని యూనివర్సిటీ వారికి, బోర్డువారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సర్వతనేని ప్రభాస, మోగల్‌రాజపురం, విజయవాడ-10.

మనిషికి ఒకకార్డే బ్రాయాలి

ఆర్యా, ప్రభుత్వం వారి చౌక ధరల దుకాణములలో ప్రతివారికి రెండు లేక మూడు కార్డులు వరుసగా వ్రాస్తున్నారు; ఈ విధంగా వ్రాయడం వలన జనం కొద్దిమంది ఉన్నప్పటికి సమయం చాలా వేస్తు పడుతుంది పిల్లలు, పెద్దలు, వృద్ధులు గంటల తరబడి ఎండలో వుంటున్నారు. అధికారులు ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని నా మనవి, మనిషికి ఒక కార్డుకన్న ఎక్కువ రాయికూడదు.

కె. వి. శేషగిరిరావు, ఎ. సి.గార్డెన్స్ పోస్టాఫీసు, రాజమండ్రి.

పేదన సమస్య

ఆర్యా, మా పేదన గ్రామము మునిసిపాల్టి అయి చాలా రోజులు అయినది. కాని ఈ పట్టణములో నిత్య అవసర వస్తువులలో ఒకటి ముఖ్యంగా మడుగు రోడ్లులేవు. ఇవి బంటు మిల్లి రోడ్ నెంబరు నుండి పోలీస్ స్టేషన్ వరకు. ఇరువైపుల మడుగురోడ్లు లేవు. ఈ గ్రామ ప్రజలకు యూరెన్ పాస్ చేయుటకు చాలాఇబ్బందికరగా ఉన్నది. స్థానిక ప్రజలు దాదాపు 50 000 మంది ఇతర గ్రామాలనుండి వచ్చిపోవువారు 30000 మంది ఉన్నారు ఈ పట్టణ వాసులకు ఈ సమస్య ఎవరు తీరుతుందో?

బోరెం వెంకటేశ్వరరావు, ఇరటలు, పేదన (కృష్ణా).

నాగార్జునసాగర్‌లో

ఆర్యా, రవాణా శాఖామంత్రి శ్రీ జానారెడ్డి వినోదక వర్గమైన మూర్తి కేంద్రముగా చరిత్రప్రసిద్ధి చెందిన నాగార్జునసాగర్ డ్యాంలో హిల్‌కాలనీ నుండి పైలాన్‌కి వెళ్ళేదారిలో రోడ్లు అన్నియూ గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉన్నవి, ఈ రోడ్డు ప్రధాన రహదారి కాబట్టి ఎన్నియో బస్సులు, లారీలు రోజూ ప్రయాణిస్తుంటాయి. బస్సులలో, లారీలలో ప్రయాణించే ప్రయాణికులు ముక్కుంగాని వృద్ధులు, స్త్రీలు (గర్భిణీ స్త్రీలు) చాలా ఇబ్బంది పడుతున్నారు.

దీనిని ఇరుదులు రైనట్లో పెన్‌ప్రెంట్స్, అసోసియేషన్, నాగార్జునసాగర్ డ్యామ్ 508 202.

పొదు పెందుకు చేయకూడదు

ఆర్యా. పెట్రోలు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగాయని ప్రభుత్వాన్ని దూషించకపోతే. పాడికాన్ని పొదుపుచేసి ధరలను ఎందుకదుపులోనికి తీసుకొని రాకూడదు. వంటకేగాక నీళ్ళు కాచుకుందుకు గ్యాస్ వాడడం, అవసరం లేకపోయినా స్కూటర్లు మరియు ఇతర వాహనముల మీద తిరగడం మనిషికి అదనపు భారమే అవుతుంది, అవిరగ్గిస్తే కొంతలో కొంత మనకు దేశానికి గూడా మేలు జరుగుతుంది. గత రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభాకు నానాటికి తరుగుతున్న నిధులు (పెట్రోలియం) ఉత్పత్తులు ఎలా సరిపోతాయి. పై విషయము దృష్టిలో వుంచుకొని మనకు మనము పరిశీలించుకుంటే ధరల పెరుగుదలకు ఈ బంద్‌లు అంజరులు చేయము. అలజడులు చేయటం మూలముగా మనకే నష్టం ఏ వస్తువేదర అయిన తగ్గాలంటే ఆ వస్తువును మనము అసలు వాడికుండా వుండటమే? గాన ఈ పేరుతో ఒకరిపై ఒకరు బురదలు జల్లుకుని మనకుమనమే నష్టము పొందకుండు కొంతలోకొంతైనా పొదుపు చేసి దేశ సౌభాగ్యానికి తోడ్పడడం ఎంతైనా అవసరము.

బి. జె. యల్. భాస్కరరావు. ఏటిగట్టు, ఏలూరు-535006.

నెలకొల్పడం కాదు నిలబెట్టగలగాలి

ఆర్యా. విశాఖ జిల్లా యలమంచిలి మండలంలో ఇటీవల సేవా సంస్థలు ఎక్కువవుతున్నవి. బాల సంఘం, లోగడ. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉచిత విద్య అని, వయోజనవిద్య అని, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ అంటూ, స్త్రీలకు ఉచిత విద్య అంటూ కొన్ని సంస్థలు లేచి, లేచినంత కాలం నిలబడలేదు. ప్రారంభోత్సవాలు చేయడం పెద్దల్ని ఆహ్వానించడం, క్రమశిక్షణ పత్రికల్లో ప్రచురించుకోవడం సంస్థల ఉద్దేశ్యమైతే, నిష్కలంకమైన సంస్థలకు అదిమార్గము మన్నగా తయారవుతోంది. సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యలు నేర్పే స్వచ్ఛందసేవా సంస్థలన్నా కూడ గ్రహించాలి. అమ్మ శిక్షణలు, దృక్పథం యంతో మెలిగి యలమంచిలికి కీర్తి తేగలరని కాంక్షిస్తున్నాను.

టి. ఎన్. ఆనంద్, డైరక్టర్ అడ్వర్టైజిమెంట్స్, యలమంచిలి.

స్నేహ బంధము

కదలిరా! కుందనపు బొమ్మలా
మదిలో మెదిలావు ఊహా
సుందరిలా
మిళమిళ మెరుపులతో
తళతళ మెరుస్తూ
కురవాలి వెన్నెల జల్లులా
విరియాలి వసంతములా
మెరవాలి పుత్తడి బొమ్మలా
అవ్వాలి అరుంధతిలా
అవకూడదు అనార్కలిలా

-చైతన్య

ఉత్తరకాండ

-యమిజల పద్మనాభస్వామి

11వ సర్గ

విశ్రేణిలో గుణరసస్మారకం నార్థసే వత్తు మీదృశం
సామ్నావి రాక్షసేంద్రేణ ప్రత్యాఖ్యాతో గరీయసా 11
కింవిన్నాహ తదా రక్షోఽధ్యాత్వా కస్యచికిర్షితం
ధనవతి మా అన్న. గౌరవింపదగినవాడుగాని ఎదిరింపదగినవాడు కాడు. నువ్వు ఇలా అనకు తగదు- అని మృదువుగా కాస్త మాటకు అడ్డువల్కాగా ఆ కాస్త దక్షిణపుని అశ్కారిక మనోభావం తెలుసుకుని ఒకింతకైనా మాటాడక ఊరకున్నాడు.
కస్య విత్వద కాలస్య వసంతం రావణం తతః 12
ప్రహస్తః ప్రత్రిరం వాక్యం ఇదమాహ ప కారణం
అలాగు రావణుడు ప్రశాంతంగా అని అక్కడి ఉండగా కొంతకాలంఅయాక మహాలి సచివులలో ఒకడు ప్రహస్తుడనేవాడు సకారణంగా రావణునితో సమ్మదగినదిగా అన్నాడు.
దశగ్రీవ! మహాబాహో! నార్హసేవత్తు మీదృశమ్ 13
కింతంతా! మహాబల సంపన్నుడివు. నువ్వు ఇలాటి మాటలు అనరాదు.

(సశేషం)

డెయిలీ సీరియల్

తెరచాటు ప్రేమం

వెంకటేశ్వర్లు

ఇమిడి

[గత సంచిక తరువాయి]

23 ఉన్నగా సుజాత దగ్గరకెళ్ళాడు. "మరో రోజా పెడవాడుంటే, బాబ్బు పూరికెరుతున్నారండీ... అందులో డబ్బు, బాల్చిస్తాడున్న రోజాకి పెళ్ళవ పోతే, రేపు నేనం మనమీద పెట్టేస్తాడు. అందుకే మిమ్మల్నింతగా బతిమాలుతున్నాను." అంటూమె అర్థిస్తున్నట్లుగా.

"బలవంతం" అన్నమాటకు విశ్వనాథ్‌కి నవ్వొచ్చింది.

"సరే అయితే. నీ బలవంతానికి నేను అంగీకరిస్తాను. మరి నేను కూడా బలవంతం చేస్తే..." అన్నాడు.

"మీరు బలవంతం చేయక్కర్లేదు." అతని వుద్దేశం అర్థం చేసుకుని అంటామె.

"ఇప్పుడు మీ అమ్మకూడా వస్తోందా?"

"ముందు వస్తానంది. కాని ఎందుకో తడబాటు కనంది."

ఇద్దరూ హెల్ క్లాక్కుకి చెప్పాడు ముందు సుజాత, మరోరెండు నిముషాలకు విశ్వనాథ్ అడిగిన వదిలి రోడ్డు చేరుకున్నారు.

బాబ్బు వెళ్ళే పూరు సలబై కిలోమీటర్ల దూరంలో వుంది.

విశ్వనాథ్ రానుబోను టాక్సీ బేరమాడాడు. ఇద్దరూ టాక్సీ ఎక్కారు.

"ఇంకేం ఏదైనా పెళ్ళి సంబంధం గురించేగా వెళ్ళేది" అన్నాడు విశ్వనాథ్.

"ఏమీకాదు. పెళ్ళికొడుకు. పెళ్ళికూతురు సిద్ధంగానే వున్నారు."

"అయితే ఆలస్యం దేనికి"

"మంచిరోజు చూడాలిగా" సుజాత అలవాటైనవు తిరిగి చెప్పింది.

"దేనికి మంచిరోజు... ముందువాళ్ళకి వెనకేదవాళ్ళా?"

"ముందేమిటి... వెనకేమిటి"

"ముందు అంటే పెళ్ళి. వెనకంటే కోరికం అని"

"ఏదైనా శాస్త్రప్రకారం జరగాలి. పెళ్ళి తరువాతే మీరన్న వెనకది జరిగితే బాగుంటుంది. అంతేగాని వెనకమంచి ముందుకెడితే ఏం బాగుంటుంది?"

"ముందేమిటి వెనకేమిటి... అంతా విశ్వయిపైపోయాక ఎట్నుంచి పెళ్ళినా వరవాలేదు. అసలు ముందుకంటే వెనకే బాగుంటుంది." విశ్వనాథ్ మరింత వివరాలు చెప్పేసరికి సుజాతకు నవ్వాగటంలేదు.

డ్రైవరుకు తెలుగుదాదు. కాని అతని మనసులో ఓ భావం మెదిలింది. తూరి నవ్వులు చూస్తూంటే- అది, బహుశా పీడకుకు కొత్తయివుంటాయి ... అందుకే ఎక్కడో దూరం వెడుతున్నాడు. ఈ పట్నంలో యిన్ని హోటళ్ళుంటే ఎందుకో అనవసరపు బడ్డు, పైము వేట్టు పోవేలే, ఏదో తంటాలు తడుతున్నాడు: అనుకున్నాడు.

కాడు రోడ్డుమీద టాక్సీ తోడుగా పడుతోంది. టాక్సీలో ప్రేమికులు కబుర్లు మధ్య నవ్వులు... విశ్వనాథ్ అప్పుడప్పుడు ఆమె మారిపోయిన ఏమిటబాబు అందాలని చూస్తున్నాడు.

అరగంట తరువాత ఏదో చిన్నవూరు వచ్చింది. టాక్సీని ఆపమని చెప్పాడు విశ్వనాథ్. అక్కడో చిన్న రోడ్డు సైడు హోటలు వుంది.

"ఏం తీసుకుంటారు?" అడిగాడతను.

"ఇప్పుడు తూడా పంబోదన అలానే వుందాలా?" వంటి విగువుదాటాయి తీపి మాటలు. ఎదుపెక్కిన జుగ్గలపై నుమువుదనం పెరుగుతోంది.

"ఇంకేం ఏంకావాలో చెప్పలేదు"

"ఇప్పుడెందుకండీ... బోజనంచేసే బయలుదేరాం కదా... అనవసరపు బడ్డు దేనికి" అందామె.

"బడ్డు మీకు తగులుతుందని భయమా... నేనే యిస్తాలెండి డబ్బు." నవ్వుతూనే అన్నా ఆమెకు కోపం వచ్చింది.

ఇద్దరూ కూల్ డ్రింక్సు త్రాగి టాక్సీ ఎక్కారు.

టాక్సీ బయలుదేరింది.

"మొన్న మీరు మా వూరికి వచ్చారుకదా... మా వదినని చూసేవుంటారు... అవిచేమందో తెలుసా... మనకి పరిచయం ఎలా అయింది .. మీరు మా యింటికి వస్తుంటారా... నినిమాలకు వెడుతూంటారా.. ఎటువంటివారు .. అంటూ ప్రశ్నల వర్షం కురిపించిందనుకోండి."

"మీరేం చెప్పారు" విశ్వనాథ్ అడిగాడు.

[ఇంకావుంది]

దినఫలం

18-3-1986 మంగళవారం శకః సం: 1907 . ఫాల్గుణం 27

మేషం వ్యాపారమందు లాభం, బాగా అజమాయిషీ చేయవలసిన అవసరమున్నది. ఎవరిపాటలు చేసే వారిని మందలించుకోవాలి.

వృషభం రాజకీయంగా ఏ విధంగ

నాటక ప్రయోక్త కీ. శే. గోపాలస్వామి

తెలుగు నాటకం వెలుగులీనుతూ దేశ మంతటా వెదజల్లిన కళావేత్త, విద్యావేత్త, ఆంధ్రయూనివర్సిటీ వైస్‌చాన్సలర్, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి పూర్వాధ్యక్షులు కీ.శే. మార్కా వేణుగోపాలస్వామి. కె.వి. గోపాలస్వామి గారు 1933 - 42 మధ్య మద్రాస్ ప్రెసిడెన్సీ హైకోర్టు అడ్వకేట్‌గా అనేక నాటకాలకి దర్శకత్వం వహించారు. 1942 - 63 మధ్య ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారుగా నాటకాలూ, నాటికలూ, సంగీతరూపకాలూ కలిసి సుమారు మూడువేల్పై ప్రదర్శింపజేశారు. గోపాలస్వామిగారు నిజాంగా ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగునాటక రేనెర్లిల్లడానికి ఎంతో దోహదం చేసింది. ఆంధ్రా విశ్వకళా పరిషత్ గుంటూరులో ఉన్నప్పుడు మేరా నాటకరంగంలో అనేక ప్రయోగాలు చేశారు. అయన పర్యవేక్షణలో రంగస్థలానికన్న రంగస్థల నటులు వెండితెర నటులయ్యారు, రచయితలు మనోరంజకులయ్యారు.

1943 నుండి 1963 వరకూ తెలుగు లిటిల్‌థియేటర్ అధ్యక్షులుగా, 1951 లో ఆంధ్రనాటక కళాపరిషత్ అధ్యక్షులుగా, 1957 నుండి 1966 వరకూ ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి సభ్యులుగా, 1958 నుండి 1963 వరకూ అమెరికన్ నేషనల్ థియేటర్ అసోసియేషన్ సభ్యులుగా, అమెరికన్ ఎడ్యుకేషనల్ థియేటరు అసోసియేషన్ సభ్యులుగా, బ్రిటిష్ డ్రామా లీగ్ సభ్యులుగా కె. వి. గోపాలస్వామిగారు ఆంధ్ర నాటక రంగానికి చేసిన సేవ అపారమైనది. అనన్య సామాన్యమైనది. ఆంధ్ర విశ్వకళాపరిషత్ అనుబంధ కళాశాలల్లో నాటకశాలను నిర్మింపజేశారు. 1961లో ఆంధ్రా విశ్వకళాపరిషత్‌లో నాటకశాలను నెలకొల్పారు. 1974 నుండి 1979 వరకూ ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులుగా కృషి జానపద కళారూపాల్ని ఉద్ధరించారు. కళాకారులకి ఉపకారవేతనం కల్పించారు. రిటైర్డ్ థియేటర్ స్థాపించారు. అది హైదరాబాదు లోనే గాకుండా విశాఖపట్టణంలోనూ అనంతపురంలోనూ ప్రదర్శనలిచ్చింది. ఇబ్సన్, బెర్నార్డ్‌షా, షేరిడెన్లో, కాయిస్, టి. ఎ. లారెన్స్, ఆర్డెన్ హాగ్లీలి వంటి పాశ్చాత్య నాటకకర్తల గురించీ, కందుకూరి, గురజాడ, తిలక్ మర్తి, పానుగంటి వంటి ఆంధ్ర నాటక కర్తల గురించీ, బళ్ళారి రామదాసు దీక్షితుల గురించీ ప్రామాణిక వ్యాసాలు ప్రకటించారు. నాటకరంగం గురించి అనేకానేక విమర్శనాత్మక వ్యాసాలు వెలువరించారు. ఆంధ్ర నాటక చరిత్రని సమగ్రంగానూ సంగ్రహంగానూ తయారు చేశారు. "తెలుగు నాటకము - సంగ్రహ చరిత్ర" లో పొందుపరిచారు. ప్రయోక్త దృష్ట్యా ప్రసిద్ధ నాటికలు సంకలనం చేసి గ్రంథంగా ప్రకటించారు. తెలుగు నాటక రంగం గురించీ, తెలుగు నాటక రచయితల గురించీ ఆంగ్లేతర ప్రాంతాల వారికి ఆంగ్లభాష ద్వారా పరిచయం చేశారు.

ఇంత కృషికి వారికి ప్రధానస్థానం విశాఖపట్టణం. విశాఖపట్టణంలోనే వారు కీర్తిశేషులయ్యారు. వెంటనే కాకపోయినా మూడవ సంవత్సరం ముగిసే లోపలనైనా, విశాఖపట్టణంలోని వివిధ సంస్థలూ, కార్యాలయాలూ వెంటిన కళా మృదులులు ఈ పరమత్సరమే "శ్రీ కె. వి. గోపాలస్వామి నాటక కళా పరిషత్" స్థాపించారు. ఆంధ్ర విశ్వకళా పరిషత్ - అనుబంధాలు రంగస్థలంలో (శ్రీ కె. వి. గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ థియేటర్) పారాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలూ, జానపద ప్రదర్శన కళలు ప్రస్తుతం నిర్వహింపబడుతున్నాయి.

ఇది ఒక మహా కళావేత్తకు, మహా నాటక ప్రయోక్తకు ఆంధ్ర నాటక రంగం ప్రకటించుకున్న కృతజ్ఞతాపోకం.

—అచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి

కంభంలో పొగాకు వేలం కేంద్రం పెట్టాలి

కంభం, మార్చి 17 : కాలూకా కేంద్రం అయిన కంభంలో పొగాకు వేలం కేంద్రం స్థాపించాలని కంభం రైతులు, గిద్దలూరు రైతులు, మార్కాపురం తాలూకా రైతులు కోరుతున్నారు. మార్కాపురం, గిద్దలూరుకు మధ్యన కంభం ఉండడంతో ఇక్కడ వేలంపాట కేంద్రాలను స్థాపించాలని అనేక మంది రైతులు కోరుతున్నారు.

మార్కాపురం, గిద్దలూరు, కంభంలో ఎక్కడా పొగాకు వేలం కేంద్రం లేదని వీరు అందరూ పొగాకునుఅమ్మవలెనంటే పొదిలికి వెళ్ళాలి. ఇది చాలా కష్టంగా వున్నదని, అందువల్ల కంభంలో పొగాకు వేలం కేంద్రం స్థాపించినట్లయితే రైతులకు చాలా సౌకర్యంగా ఉంటుందని రాష్ట్ర రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ బల సుబ్బయ్య చెప్పారు.

ఈ మూడు తాలూకాలలో పొగాకు సుమారు 10 వేల ఎకరాలకు పైగా వేశారని తెలిపారు. (క)



మార్కాపురం ప్రెస్ కార్మికుల సమ్మె; చర్చలు విఫలం

మార్కాపురం, మార్చి 17 : శ్రీ యస్. ప్రహ్లాదాచారి (సహాయ కార్మిక కమీషనరు) ప్రెసు యజమానులకు, కార్మికులకు వచ్చిన వివాద పరిష్కారానికి చర్చలు సాగించారు. అది విఫల మయినట్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ వెంకటస్వామి తెలిపారు. ప్రెసు యజమానులు వ్యవధి కావాలని కోరినట్లు తెలిపింది.

యం. ఆర్. ఓ. అవినీతి

అవినీతి నిరోధకశాఖ వలలో చిల్లంగి చెక్కువు యం. ఆర్. ఓ. మహమ్మద్ షరీఫుద్దీన్ చిక్కుకున్నాడు. ఇప్పు మేనే ఇటి శ్రీ యం. శ్రీనివాసనాయుడు రు. 300 ఇచ్చినట్లు నిరూపణ కలుగగానగా ఆ పైకం ఇంటిపైకి విసిరాడని తెలుస్తోంది.

ఆ త్మ హ త్య

మార్కాపురం రోడ్డు రైల్వేస్టేషనులో ఉండేకూలి జగన్నాథం(50) అనుమతతి కుటుంబ సమస్యల వల్ల తన ఇంట్లో ఉరి పోసుకొని చనిపోయినట్లు తెలిసింది. (క)

'చో' రామస్వామి మాలతిట్రస్టు అవార్డు

రాజమండ్రి, మార్చి 17 : పరిశోధ నాత్మక పత్రికా రచనకు డాక్టర్ వాని రెడ్డి మాలతి ట్రస్టు పరిషు సంస్కర్త కందుకూరి వీరేశలింగంపంతులు పేరిట ఇస్తున్న అవార్డు 1985లో "తుగ్లక్" పత్రికా సంపాదకులు శ్రీ "చో" రామస్వామికి లభించినట్లు ట్రస్టు గౌరవ కార్యదర్శి డాక్టర్ వానిరెడ్డి ప్రభాకర రావు మెన్నటి ప్రకటనలో తెలిపారు.

కందుకూరి వీరేశలింగంపంతులు 138వ జన్మదినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 16న జరిగే ఒక ప్రత్యేక సమావేశంలో "చో" రామస్వామికి వెయ్యి రూపాయల నగదును, ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు.

న్యాయ నిర్ణేతలుగా శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి, శ్రీ కె. భుజంగ రావు, మదురై కామరాజ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ యల్లా రాధాకృష్ణశర్మ వ్యవహరించారు. (క)

ఆ ప దు ద్ధా రి ణి శతకం ఆవిష్కరణ

రాజమండ్రి, మార్చి 17 : స్థానిక గౌతమి గ్రంథాలయంలో సాహిత్య గౌతమి ఆధ్వర్యంలో "అపదుద్ధారిణి శతకం" ఆవిష్కరణ సభ జరిగింది. శ్రీ మల్లంపల్లి శరభేశ్వరశర్మ శతకాన్ని ఆవిష్కరిస్తూ రచయిత శ్రీ గొడవల్లి కుక్కుటేశ్వరరావు రచన వైశిష్ట్యాన్ని ప్రశంసించారు.

శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ పోతుకూచి సూర్యనారాయణ మూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ఆర్. వి. పెండ్యాల వందన సమర్పణ చేసారు.

మార్చి వాతావరణం: కోస్తాగాలిలో తేమ

1986 మార్చినెలలో ఆంధ్రప్రదేశ్‌లోని నిర్ణీత ప్రదేశాలలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలను గాలిలో తేమ శాతాన్ని, గాలివీచే దిక్కును, సమ వర్షపాతాన్ని పై పటంలో సూచించడం జరిగింది. రాయలసీమ, తెలంగాణాలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీల(సెంటిగ్రేడ్)ను మించవచ్చు. కొన్ని రోజులలో 40 డిగ్రీలను మించవచ్చు. కోస్తాలో గాలిలో తేమ చాలా ఎక్కువగా వుంటుంది. లోతట్టు ప్రాంతాలలో తేమ త్వరితంగా తగ్గిపోతుంది. కోస్తా వెంట గాలులు వీయవచ్చు. ఒకటి, రెండుతోజులు మధ్యాహ్నంపూట గాని, సాయంకాలం గాని జల్లులు పడవచ్చు.

—దేశిరాజు కృష్ణారావు

"వేమన"గా విజయచందర్

కేతనాపయుతనుగానూ.... పాత్రలు తాలాగానూ నటించి ఆ పాత్రలకు తానే పాటి తన నిజరూపించుకున్న విజయ చందర్ ఇప్పుడు వేమనగా నటిస్తు

సినిమా వార్తలు

నాడు. హైదరాబాదుకు చెందిన మహాకవి గోపాలకృష్ణ శ్రీ వేమన చరిత్రాను తాలాగానికి చిత్ర నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 1 నుండి 10 కళలు జరిగే షెడ్యూల్‌లో చిత్రం పూర్తి అవుతుంది.

వేమనగా విజయచందర్ నటిస్తున్న యీ చిత్రంలో చంద్రమోహన్, అలి అయితు పాత్రధారిగా వేమనే అన్న పదినగా కళ్యాణ్‌కుమార్, కె. విజయలు నటిస్తున్నారు. విశ్వదాపిగా రమ్యకృష్ణ మరో పాత్రధారిణి కాగా ఇగ్గయ్య, నారాయణరావు అతిథి పాత్రధారులు. జగ్గయ్య, సాక్షి రంగారావు, వీరభద్రరావు, తనికెళ్ల, యస్. వరలక్ష్మి, పరిమళ నాథ అనగర సుముఖ్య పాత్రలను నిర్వహిస్తున్నారు.

వి. యస్. కోటి సంగీతదర్శకత్వంలో మహాకవి గోపాలకృష్ణ నిర్మిస్తున్న యీ చిత్రానికి పోడుకూరి కాస్టిన్ పంపాదనల కర్త, ఆత్రేయ, వేటూరి, వీరాంజనేయులు, గీత రచయితలు. కెమెరా - జాక్ అనుకోలు, కళ - కిరీటసింగ్, నిర్మాణం - ఆదూరాంకర్, పర్యవేక్షణ - వి. యస్. రంగస్వామి ముఖ్య పాంతేకేవర్గం కాగా పరిగీత దర్శకులు - సత్యం.

—జ గ న్

స్వాతిముత్యాలు

హిందీమూలం : పూజ్యశ్రీ తులసీ స్వామీజీ, తెలుగు అనువాదం- కె.వి. కోమలాంబాలు, వెల- రు.5, ప్రాప్తి స్థానములు - శ్రీ బ్రహ్మదేవ ప్రెస్, 1-2-288/19, దోమలగూడ, హైదరాబాదు-800 029, విశ్వహిందూపరిషత్ కార్యాలయం, 4-5-212, హైదరాబాదు-11.

స్వాతిముత్యం, సజ్జనత్వం, జ్ఞానం, కోరిక, బిందువులు, సమదృష్టి, జ్ఞానమే పరమపవిత్రం...వలం వంటి 98 చిన్న కథలు ఈ నలభై అడుగుల పుస్తకంలో వున్నాయి. తెలుగులో ఇటువంటి చిన్న కథలు వ్రాయడానికి అనుభవము, వివేకము, సమదృష్టిఅవసరం, అందునా పరిశ్రమలో ప్రాయాలంటే రచయిత పాఠకుడై వుండాలి. ఉదాహరణకు- "బాబూ! జగత్తులో పాపమనేది, అపరాధమనేది ఏదీలేదు. అన్నీ అజ్ఞానంయొక్క పరిణామాలే. జ్ఞానదీప ప్రకాశంలో అజ్ఞాన తిమిరాన్ని కడిగేయి. ఈ స్వర్ణదీపం నీకు జ్ఞానదీపంగా మారాలని భగవానుని ప్రార్థిస్తున్నాను." ఈ నీతిని ప్రబోధించిన కథ హృదయాన్ని కదిలించుతుంది. ఇదే విధంగా "పొంగుట శృంగుట కారణే" "ఇతరులను ప్రకాశింపజేయి" "పవిత్రత", "లోనివెలుగు" అనే కథలు అనుభవాన్ని పిండి వ్రాసిన నీతికథలు. నీతులు చాలామంది వ్రాశారు. కానీ, వాటిని ఆచరించేవారేరీ?

భక్తిప్రబోధాత్మక కథలు-గాథలు

మూలం- పూజ్యపాద శ్రీరామచంద్ర శేఖర డోంగరేజీ మహారాజ్, అహమ్మదాబాద్.

అనువాదకుడు, ప్రకాశకుడు- డాక్టర్ కె. శివసత్యనారాయణ, హిందీ కోవిదుడు, శ్రీ పై.ఎన్. కళాశాల, నర్సాపురం పశ్చిమగోదావరి జిల్లా; మూల్యం - రు. 2.50.

172 పుటల యీ పుస్తకంలో 74 భక్తి ప్రబోధక కథలున్నాయి. "జీవుడు జాను వెల్లడి కాకపోతేనని కోరుకుంటాడు. పరమాత్మ గోప్యంగా వుండాలని అనుకుంటాడు. అయిన మన ఇంట కూడా వున్నాడు." ఇదే ఈ కథల సారాంశం. "శ్రీకృష్ణుని భక్తి మహిమ అమోఘమైనది, విలక్షణమైనది. అత్మ- పరమాత్మ. జన- చేతనమల కలయిక జరగవచ్చును. కానిజడశరీరము చైతన్యవంతమైన పరమాత్మతో ఐక్యమొందుట ఒకానొక క్రొత్త విషయము. ఆశ్చర్యకరమైన సంఘటన" అని మేవాడి మీరాబాయి కథ ద్వారా స్వామీజీ వివరించారు. ఇవన్నీ మంచి కథలే కాని సరళంగా వున్నవి. ఇదంతా చెక్కుచెదరని నాట్టి పారేవే వారి సంగతివేదు. అనుభవంతో తెలిసి వచ్చే విషయాలను గ్రహించగల శక్తి ఉండాలిగదా. పాత కాలంలో ఉపవాదకాలుగా ఇటువంటి పుస్తకాలను పెట్టేరోజు ఎప్పుడు వస్తుందో!

- వి.ఎస్. అవధాని

గ్రంథ స్వీకారము

యాదగిరిగుట్ట జంటకవులు తెలంగాణా మాండలికంలో వ్రాసిన శ్రీ పాత్రలేని సాంఘిక నాటిక "నాలుగుదిక్కులు ఒకటైతే!" ఆంధ్రపత్రిక కార్యాలయానికి, అందినది. రూ. 5లు వెలవున్న ఈ పుస్తకం దొరుకుచోటు -యాదగిరిగుట్ట జంటకవులు, గాంధీనగర్, యాదగిరిగుట్ట మండలం, నల్గొండజిల్లా - 508 115.

• • •

శ్రీ రావిపూడి వెంకటాద్రి సంపాదకత్వాన వెలువడిన కవితాలు త్రిపురవేని శరభయతివరిచిత "హేతువాది" ఆంధ్ర పత్రిక కార్యాలయానికి అందినది. ప్రతులకు "హేతువాది", వీరాం.-523 155

• • •

సోవియెట్ భూమి ప్రచురణ "సోవియట్ విదేశాంగ విభాగం ప్రశ్నలు - సమాధానాలు అంధ్రపత్రిక కార్యాలయానికి అందినది. ప్రతులకు సోవియెట్ భూమి ప్రచురణలు. 115, త్యాగరాయ రోడ్, మద్రాసు - 13.

• • •

శ్రీ రామానుజకీర్తికౌముది

6వపరిపుటంపుటలు-19+204+15 సంపాదకులు - విద్యాభూషణ, శ్రీ భవనమధర వరదాచార్యులు, ప్రకాశకులు శ్రీ రామానుజ కీర్తి కౌముదీ గ్రంథమాల, లక్ష్మీనారాయణపురం, గుంటూరు - 6, వెల - రు. 30.

శ్రీ వైష్ణవ విజ్ఞాన సర్వస్వంగా నిర్దేశింపబడిన ఈ సంకలన గ్రంథంలో ప్రధానంగా విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని యాయులైన విద్వన్మణులచే వ్రాయబడిన వ్యాసములు పొందుపరచబడినవి.

గ్రంథారంభంలో శ్రీ ప్రతివాది భయంకర అణ్ణన్ స్వామివారిచే ప్రణీతమైన సంస్కృత వెంకటేశ్వర సుప్రభాతానికి- శ్రీమాన్ ప్రతివాది భయంకర వేదాంతాచార్యులవారి ఆంధ్రానువాదం చేర్చబడినది. వేదవ-శ్రీమాన్ దాసరథి రథం వరదాచార్యులవారి అధ్యాయులు- తాత్విక దృక్పథము, పూజ్యశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారి శ్రీ రామానుజావతరణం, గూడ సుందరరామయ్య గారి- రామానుజ యుగము, నాటి సాంఘిక పరిస్థితులు. శ్రీమాన్ టి. కే. వి. యన్. సుదర్శనాచార్యులవారి శ్రీమద్రామానుజులు- శ్రీ వేంకటాచలము, శ్రీమాన్ విక్రాల శేషాచార్యులవారి శ్రీరామానుజ బాజ్మయము తద్విశేషము అనుసీవ్యాసములు పసుపగా నిత్యబడినవి. కడపట ఈ వ్యాసకర్తల జీవిత విశేషాలతో గూడిన సంగ్రహ పరిచయము. శ్రీ రామానుజ కీర్తి కౌముదీ సర్వత్వం వివరము చేర్చబడినవి.

విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని గూర్చి, శ్రీ రామానుజాచార్యుల వైభవాన్నిగూర్చి తెలుసుకోదలచినవారికి గ్రంథమర్మత్వంతో పయోగపడంలో సందేహంలేదు.

ఈ గ్రంథ ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆర్థిక సహాయం అత్యావశ్యకమైనది గాన దీని వెల అధిక కొంత ప్రకటించకపోయినప్పటికీ నడిచి స్తుంది.

ప్రకాశకుల తరఫున తిరుమలలో ఈ పుస్తకాలు కీర్తి కౌముదిని మొత్తం తమకు నడుపుతున్నారు కాబట్టి ప్రతులు కావలసినట్లు తెలియజేస్తున్నారు గాన మిగిలిన సంపుటాలు త్వరలో వెలువడగలవని ఆశిద్దాం.

డా॥చ. రాజరాజేశ్వరశర్మ

1. సహజ రాజయోగము 2. కర్మల గుహ్య రహస్యము

వెల - ఒక్కొక్కటి రు. 1.50, ప్రచురణ - ప్రకాశిత బ్రహ్మకుమారి, ఈశ్వరీయ విశ్వ విద్యాలయము, 11/185 శిపాయి పేటి, మదనపల్లె 517 325.

మొదటి పుస్తకంలో 5 అధ్యాయములు, ఒక అనుబంధం ఉన్నాయి. ఈశ్వరవాదులు నిరీశ్వరవాదులు కూడా "నేను ఎవరు" అనే అంశం గురించి మీమాంస చేస్తున్నారు. "నేను" అనగా ఆత్మ అని బ్రహ్మకుమార ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి నిర్వచనం. అది శంకరులు కూడా ఇదే నిర్వచనం ఇచ్చారు. వ్రాయడానికి, చదవడానికి ఇటువంటి ఆధ్యాత్మిక విషయాలు బాగుంటాయి, ఆచరణ కష్టసాధ్యము, అసాధ్యం మాత్రం కాదు. "ఆత్మ శృంగటియందు అధివసించి ఈ శరీరమును నడుపుచున్నది" అని 3 వ పుటలో వ్రాశారు. ఇంతా కొంత వివరంగా వ్రాసివుంటే బాగుండేది. ఇతర చికిత్సలవల్ల నయం కాని కొన్ని మొండి వ్యాధులు రాజయోగాభ్యాసం వల్ల నయమయినాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. రాజయోగం పహాజంగా వస్తుందా? అభ్యాసం అవసరమా?

రెండవ పుస్తకం కర్మల "గుహ్య రహస్యము" కొంచెం క్లిష్టమయినది. ఇందులో 10 అధ్యాయాలున్నాయి. వాటిలో పవిత్ర ప్రవృత్తి, కర్మలగుహ్యగతి కర్మ-గతి ముఖ్యమయినవి. విషయాలు క్లిష్టంగా వున్నా సులభ శైలిలో వివరించారు. ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారు కేవలం ఆధ్యాత్మిక చింతనతో సరిపెట్టుకొనక సేవా కేంద్రాలను నిర్వహించుతున్నారు. సంతుష్టులై ఆనందముతో స్థితమై కర్మ చేయాలి, తప్పను ఒప్పుకుని కర్మను సరిచేసుకోవాలి, లోక కల్యాణార్థము కర్మను చేయడం కంటే గొప్పకార్యం మరేమి వుంటుంది?

.వి. ఎస్. అవధాని

కంభానికి ప్రగతి కరువు

కంభం, మార్చి 17 : పట్టణం తాలూకా కేంద్రమైనప్పటికి, 30 సంవత్సరంల నుండి ఏ అభివృద్ధికి నోచుకోలేదని పెస్తారిపేట సమితి అధ్యక్షుడు శ్రీ వి. వేంక్రటామిరెడ్డి తెలిపారు. పట్టణం మున్సిప్ కోర్టుకు అనుమతి ఇచ్చినా ఇంతవరకు దాని విషయంగాని మంచినీటి పథకానికి 8 లక్షల 70 వేలు మంజూరు అయినప్పటికి ఆ నీటి విషయమ గూర్చి కాని పట్టించుకునే నాధుడే లేడని, శ్రీ రెడ్డి తెలిపాయ.

ఇంతవరకు ఒక్క అభివృద్ధి కూడా జరగలేదు. గ్రామీణ పథకం క్రింద బస్ షెల్టర్‌ను నిర్మాంచాలని అలాన్స్‌క్లబ్ వారు పెట్టబుంటుకొన్నారు. కాని పని జరగలేదు. పాలిటెక్నిక్, బి. టి. ఐ. స్టేట్ బ్యాంకు, మండల కార్యాలయం, విద్యాలయాలు మిదలగునవి ఉన్నవి అని తెలిపినా, పట్టణం మాత్రం అభివృద్ధికి నోచుకొనకుండా వుంది.

ఈ విషయం గూర్చి సర్పంచ్ శ్రీ పయ్యాల్ సహబూబ్‌ను అడుగగా కంభానికి వచ్చు ఆదాయం కేవలం 2 లక్షల 50 వేలు మాత్రమేనని, అవికూడా సరిపోవటం లేదని, విద్యుత్ పరికరాలకు, విద్యుత్ బిల్లులు, ఈచ్చుకొనెడివారికి పంచాయితీ నిబ్బందికి, రోడ్ల బాగోగులకు కూడా ఈ సొమ్ము సరిపోవటం లేదని తెలిపారు. ఈ నియోజక వర్గం నుండి నీటి పారుదల శాఖమంత్రిగాను, ఆర్. టి. సి. చైర్మన్‌గాను. ఈ విధంగా పదవులు వున్నప్పటికి వారు ఏమీ చేయలేక పోయారని ప్రజలు భావిస్తున్నారు. కంభం చెరువుకు నీరు తెప్పించి నచో కంభం, మిగతా తాలూకాలు, ఎక్కడ దాగుపడితాయనో అని వీరి భావన. ఈ విధంగా కంభం పట్టణం నలిగి చితికి పోతున్నది అని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి మాత్రం ఒకటి ఉంది కాని ఆ "6" పడకలలో ఒక్కటే పెంటు కూడా లేదు. వైద్యులు కరువు మందులు కరువే! 30 పడకల ఆసుపత్రికి మంజూరైనప్పటికీదానిని గూర్చి ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనివల్ల ప్రజలు పేదలు దాక్షణ్య ప్రతికి పోతున్నారు.

పట్టణంలో చూడడానికి బోరింగులు వేశారు కాని వాటి విషయం పట్టించుకొనేవాడు లేడు. బోరింగు చెడిపోతే ఇక దాని గతి అంతే. ఈ విధంగా కంభంలో ఎన్నో బోరింగులు మూలపడి వున్నాయి. కాబట్టి ప్రభుత్వంలో కంభం చెరువుకు నీళ్ళు తెప్పించే ఏర్పాట్లు చేయగలరని ప్రజలు ఆశిస్తున్నారు. (క)

యువకుని ఆత్మహత్య

రాజమండ్రి, మార్చి 17 : ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక స్థానిక అత్తయ్య పమ్మల మాజీ అధికారి శ్రీ కొరిపెల్ల రామకృష్ణారావు కుమారుడు సీతారామస్వామి (23) అతని స్వగృహంలో సీలింగ్ ఫ్యానుకి ఉరిపోసుకొన్నాడని పోలీసులు తెలియజేసారు.

పట్టణ సి. ఐ. శ్రీ ఎ. ఆర్. భాస్ అధ్యర్యంలో వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

క్వారి కార్మికుల సమ్మె

కనిష్ఠ వేతనాల సాధనకై పట్నంలోని 125 క్వారీ లారీలకు చెందిన సుమారు 500 మంది కార్మికులు సమ్మె చేసారు.

ఐ. యన్. టి.యు.సి. రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఎ. చౌదరి అధ్యక్షత సమావేశమై గత సంవత్సరం ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వాల పనిచేసిన వేతనాలను వెంటనే అమలు పరచాలని క్వారీ లారీ నేషనల్ వర్కర్స్ యూనియన్ కోరింది.

కందుకూరి పై డాక్యుమెంటరి చిత్రం

రాజమండ్రి, మార్చి 17: సంస్కర్త యుగపురుషుడు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవితంపై ఒక డాక్యుమెంటరీ చిత్రం తీయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసమై ప్రభుత్వం తరపున ఒక వీడియో ఫోటోగ్రాఫర్, ఒక అసిస్టెంట్, సౌండ్ రికార్డిస్ట్, ఒక లైటింగ్ టెక్నీషియన్‌ల బృందం వచ్చారు.

వీరేశలింగం జీవితానికి సంబంధించిన వివిధ దృశ్యాలనువారు దర్శించి ఫోటోలు తీసుకున్నారు.

హితకారిణి సమాజం అధ్యక్షుడు శ్రీ మేడవారి సత్యనారాయణ తదితర సభ్యులు ఈ బృందానికి వివిధ ప్రదేశాలను, వీరేశలింగంకు సంబంధించిన వస్తువులను చూపించారు. (క)

విశాఖపురంలో డిగ్రీ కళాశాల స్థాపించాలి

విశాఖపురం, మార్చి 17 : ఇక్కడ డిగ్రీ కళాశాల స్థాపన ప్రయత్నంలో భాగంగా విశాఖపురం, గొల్ల ప్రోలు గ్రామాలలో సుమారు 50 మంది యువకులు "విశాఖపురంలో డిగ్రీ కళాశాల స్థాపించాలి" అనే నినాదంతో సైకిల్ ర్యాలీ జరిపారు.

స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో సమావేశం జరిగింది. స్థానిక శాసన సభ్యులు శ్రీ వెన్నా నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 17 : విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల "రన్ వేలు" పొడిగించడానికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధులు 7వ ప్రణాళికలో కేటాయించబడినట్లు కేంద్ర పౌరవిమాన యాన శాఖామంత్రి శ్రీ జగదీశ్ టైట్లర్ తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్యమాజీ అధ్యక్షుడు శ్రీ వి. వి. సీతారామస్వామి పాలిక ఒక లేఖకేంద్రమంత్రిపై సమర్పించారు.

విశాఖపట్నం పౌరసంఘం [illegible] తూర్పునౌకాదళంవారు [illegible] కొనే కార్యక్రమం [illegible] అయిందని, త్వరలోనే [illegible] యం తూర్పునౌకాదళంవారు [illegible] చేసుకుంటారని కూడా మంత్రి తెలియచేశారు. విశాఖ విమానాశ్రయ విస్తరణలో చిన్న చిన్న కొండలు వున్న కారణంగా రాత్రి విమానరాకపోకలు సాధ్యం కాదని ఆయన అన్నారు. కేంద్రమంత్రి వ్రాసిన లేఖను శ్రీ సీతారామస్వామి పత్రికా విలేఖర్లకి విశాఖపట్నంలో విడుదల చేశారు.

కీ॥ శే. యెనుముల బావిరాజు శిలావిగ్రహం

రాజోలు, మార్చి 17 : 29 సంవత్సరాలు నీకాగ్రాంగా కేశనపల్లి సర్పంచ్‌గా, సహకార వ్యవసాయాభివృద్ధిస్థాయిని అధ్యక్షులుగా, మల్కిపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, అనేక ప్రజాహిత కార్యక్రమాలలో ప్రముఖపాత్రను నిర్వహించి ఆదర్శవంతమైన సేవలేసిన కీ॥శే. యెనుముల బావిరాజు శిలావిగ్రహాన్ని కేశనపల్లి పంచాయితీ భవనంలో నెలకొల్పుటకు కేశనపల్లిలో జరిగిన స్మారక సభలో తీర్మానించబడింది.

ఈ స్మారక సభకు శ్రీ పొన్నాడ హనుమంతరావు అధ్యక్షత వహించారు. మాజీ శాసనసభ్యులు శ్రీ సీతారామగణపతిరావు, మాజీ శాసనమండలి సభ్యులు శ్రీలోళ్ళ సత్యనారాయణ, జిల్లాయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ దుద్రరాజు వెంకట్రామరాజు, జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షులు శ్రీ శ్రీరంగ సత్తిరాజు, పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ శ్రీరంగ తుక్కుచేశ్వరరావు బావిరాజు గుణగణాలను కార్యదీక్షను కొనియాడి తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. (క)

తన్నీనడు శ్రీ చెలికాని భావనరావు సభకు ప్రారంభించారు. స్థానిక డా. యస్. యస్. ఆర్. మూర్తి, డా. కె. వెంకట్రావు; డా. గవరపాన సత్యనారాయణ మొదలగువారు శాసన సభ్యులను డిగ్రీ కళాశాల గురించి తీవ్రంగా ప్రయత్నించమని అభ్యర్థించారు. శ్రీ నాగేశ్వరరావు విశాఖపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయగలనని హామీ యిచ్చారు. అనంతరం ఈ ఉద్యమంలో తాలూకా ప్రజలు పాల్గొనాలని ప్రతి బుధవారం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో జరుగు సమావేశాలకు తప్పక హాజరు కావలసిందిగా డిగ్రీ కళాశాల సాధన కార్యాచరణ సమితి కోరింది.



బాపట్ల రంగస్థల కళాకారుల సన్మాన సందర్భంగా ఫైనార్ట్స్ థియేటర్ ఆధ్వర్యాన "సామ్రాట్ రావణ" నాటకం ప్రదర్శించబడింది.

నా సమస్య శీర్షికకు కూపన్

ఆంధ్ర పత్రిక దదివేదాలు "నా సమస్య" శీర్షికతో తమకి ఎదురయ్యే సమస్య గురించి రాసి పంపితే వీయాలనుకుంటున్నాము రచనతో పాస్‌పోర్టు సయిజు ఫొటో పంపితే పంపవచ్చు రచనతో ఈ క్రింది కూపన్‌ను అతపరచాలి.

పేరు.....

చిరునామా.....

.....

పిన్‌కోడ్.....

చట్టంముందు అంతా సమానులే: పూజారి

న్యూఢిల్లీ, మార్చి 17:

సల్లదనాన్ని వెలికితీయడంలోనూ, పన్నువిగనేత దాడుల వసూళ్లపట్టడంలోనూ వేదలు. ధనికులనే తేడాలేకుండా ప్రభుత్వం చట్టాన్ని అమలు పరుస్తుందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ జనార్దన్ పూజారి నేడు లోక్‌సభకు తెలియచేశారు.

ఈ దాడులవల్ల గతసంవత్సరం ప్రభుత్వం రూ. 2500 కోట్లు పేకరించగలిగిందని ఆయన చెప్పారు. ఈ మనస రెవెన్యూశాఖపని ఆయన శ్లాఘించారు.

అయితే వారిని పొగడానికి బదులు పరలోపు కొందరు పత్రులు, బయటవార్తా పత్రికలతో సహా సల్లుపుడు దీనిని విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు.

1985-86 కు సంబంధించినమొత్తం రు. 2809.75 కోట్ల మేరకు అనుబంధ వద్దులపై 1983-84 కు సంబంధించిన అదనపు వద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఈ వివరాలు తెలిపారు. ఈ రెండు వద్దులను సంబంధిత ద్రవ్యవినియోగ బిల్లులను తర్వాత సభ ఆమోదించింది.

పన్ను బకాయిలను వసూలు చేయడం లేదని, సల్లదనాన్ని వెలికి తీయడం లేదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించేవాడు ఇప్పుడేమో ప్రభుత్వం ఆ వసులుఅమలు చేస్తుంటే విమర్శిస్తున్నారని శ్రీ పూజారి తెలిపారు.

చట్టంముందు అందరూ సహానులేఅనీ, కిర్లోస్కర్ అయినా, ఓట్లాస్ అయినా వదిలేదిలేదని ఆయన చెప్పారు. ఒక వంక రెవెన్యూ అధికారులను ఆయనపొగుడుతూ తప్పుచేస్తే వారిని కూడా శిక్షిస్తామని అన్నాడు.

అనుబంధ వద్దులను ఆయన సమర్థించాడు. పెక్కు విత్యావసర వదుకులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని పెంచడంతో ఈ వద్దులు అవసర మయ్యాయనీ. అదీ కాక సహజ విపత్తులు సంభవించినప్పుడు రాష్ట్రాలు కిచ్చే కేటాయింపులను పెంచడం కూడా ఒకకారణమని ఆయనవివరించాడు.

ఒకకిలో బియ్యానికి కేంద్రం ఇచ్చే సబ్సిడీ 62 పైసలు. గోదుమలకు 72 పైసలు. కిరోసిన్ లీటర్‌కు 71 పైసలు, గ్యాస్ సిలిండర్‌కు రు. 13.85 అని ఆయన వివరించాడు.

ఎన్.ఆర్.ఇ.పి. కార్యక్రమం కింద పేదలకు 45 పైసల సబ్సిడీతో కిలో రు. 1.50లకు గోదుమలు ఇస్తున్నారని ఆయన చెప్పాడు. ఎదువులకు ఐస్తాకు రు.47.50లు సబ్సిడీ ఇస్తున్నట్లుఆయన తెలియచేశాడు.

పోస్ట్‌కార్డువల్ల ప్రభుత్వ ఖజానాకు 65 పైసలు ఖర్చుకాగా కేవలం 15 పైసలు మాత్రమే వసూలుచేస్తున్నామనీ, అలాగే 70పైసలు ఖర్చయ్యే ఇన్‌లాండ్ లెటరుకు 35 పైసలు మాత్రమే వస్తున్నదని ఆయన తెలిపాడు.

రిజిస్టరయిన వార్తాపత్రికల్లో ఒక ప్రతిని పోస్ట్ చెయ్యడానికి 67 పైసలు ఖర్చవుతున్నట్లు ఆయన వివరించాడు.

గుజరాత్ కరువు ప్రాంతాలకు నీరు

ధాన్యం సరఫరా

న్యూఢిల్లీ, మార్చి 17

గుజరాత్‌లో తీవ్రకరువుతో గురైన ప్రాంతాలకు అత్యవసర ప్రాతిపదికన కేంద్రం ఆహార ధాన్యాలు, పశుగ్రాసం త్రాగునీరు సరఫరా చేస్తున్నది.

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ బూటా సింగ్ నూతనపై కేంద్రం గుజరాత్‌కు అదనంగా గోధుమకూడా సప్లయ్ చేస్తోంది.

గొట్టపు బావులు త్రవ్వేందుకుఅదనంగా రిగ్గులు సరఫరా చేసేందుకు, రాజ్‌కోట్ వంటి ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ళ ద్వారా మంచినీటి సరఫరాకు తర్యలు తీసుకుంటాడు.

కరీంనగరులో ఉపాధ్యాయుల సభ

కరీంనగర్, మార్చి 17

సుమారు 1200 మంది ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈరోజేంపు జరిపారు. పెదవ బహిరంగ సభలో యాదగిరి నరసింహారావు, సత్యనారాయణ, లింగయ్య, మల్లయ్య ప్రసంగించారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీరామయ్య ఉద్యమం తీవ్రతరం గావింపగలమన్నారు.

పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ నాయకులు శ్రీ పోశెట్టి ఒక ప్రకటనలో తమ సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణకు దోహదం చేయాలని సూచించారు.

టీచర్లతో చర్చ: ప్రతిపక్షాల ఒత్తిడికి మంత్రి లొంగుబాటు

(ఆంధ్రపత్రిక విశ్రాంతి)

హైదరాబాద్, మార్చి 17

సమ్మెచేస్తున్న ఉపాధ్యాయుల కళాశాల లెక్చరర్ల ప్రతినిధులతో విద్యామంత్రి చర్చించాలన్న డిమాండ్‌ను ప్రతిపక్షాలవారు పట్టుపట్టినేడు సభలో సాధించారు. ఎన్నిసార్లు ప్రతిపక్షాలు వత్తిడి చేసినా ఒప్పుకోని విద్యామంత్రి శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు చివరకు ఉపాధ్యాయులు, లెక్చరర్ల ప్రతినిధులతో ఎల్లుండిలోగా చర్చలు జరపుతామని ప్రకటించారు.

అయితే, విద్యామంత్రి నుంచి ఇటువంటి అధికారపూర్వక హామీని రాబట్టడానికి ప్రతిపక్షాల వారికి సుమారు 45 నిముషాలు పట్టింది. ప్రతిపక్షం పోకుండా విద్యామంత్రి సమ్మె చేస్తున్న సంఘాల నాయకులతో చర్చించాలని, సామరస్య వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి చొరవ తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు పదేపదే పట్టుపట్టిన మీదట అంతకుముందు సమస్యలను అధిగమించడం ప్రభుత్వ ఉద్దేశమని మాత్రమే చెప్పిన మంత్రి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యే తేదీ (ఎల్లుండి-మార్చి 19)లోగా చర్చలు జరపుతామని ప్రకటన చేయడానికి దిగి రావాల్సి వచ్చింది.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే ప్రతిపక్ష నాయకులంతా ఒక్కసారే లేచి నిలబడి ఉపాధ్యాయులు కళాశాల లెక్చరర్ల సమ్మె విషయాన్ని చర్చించడానికి వీలుగా తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని సభాపతి శ్రీ జి. నారాయణరావు తిరస్కరించడానికి అభ్యంతరం చెప్పడంతో ఈ విషయంపై సుమారు 45 నిముషాలు చర్చ జరిగింది. వాయిదా తీర్మానాన్ని త్రోసి పుచ్చినట్టు సభాపతి ప్రకటించినప్పటికీ ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి ఆయన వారికి అనుమతి ఇచ్చారు.

ఉపాధ్యాయులు, లెక్చరర్ల సమ్మె విషయంపై తాము అభిప్రాయాలు చెప్పే సమయంలో ముఖ్యమంత్రిగానీ, విద్యామంత్రిగాని సభలో లేకపోవడంవల్ల ప్రతిపక్ష నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వెంటనే విద్యామంత్రిని పిలుపు రప్పించాలని వారు డిమాండు చేశారు. ఈ దశలో విద్యామంత్రి సభలో కొచ్చారు.

ప్రతిపక్ష నాయకులు సమ్మె విషయంలో తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి, ప్రభుత్వం వెంటనే చొరవతీసుకొని సమ్మె నాయకులతో ప్రభుత్వం చర్చించాలని ఏకకంఠంతో కోరినప్పటికి విద్యామంత్రి ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం వారికి ఎంతో ఆగ్రహం తెప్పించింది. విద్యామంత్రితో సమాధానం ఆయన కొనసాగలని అనుకోవడం లేదు, పిలయిన సంతర్భంలో వారిస్కారం చేస్తామని అయన అన్నారుఅయితేవిద్యామంత్రిసమాధానంతో ప్రతిపక్ష నాయకుడు శ్రీ జాగా రెడ్డి లేచి కోపంగా ప్రభుత్వం సమ్మె విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందా లేదా అని ప్రశ్నించారు. మంత్రితో సమాధానం చెప్పించాలని అయన కూడా సభాపతిని కోరాడు.

సమాధానం ఇవ్వాలా, వద్దా అన్న విషయంలో అయనే నిర్ణయం తీసుకోవాలని సభాపతి అన్నాడు. ఈ దశలో ప్రభుత్వ విప్ శ్రీ తమ్మినేని వీరభద్రం ఏదో సలహా ఇవ్వబోగా "నీకేరాంగారూ మీద నాకు సలహా ఇస్తే బాగుండదండీ" అనివీరభద్రం అయిన్ని మందలించాడు. విద్యామంత్రి సమాధానం ఇవ్వాలని ఆదేశించండి. లేదా ముఖ్యమంత్రిని సభకు పిలిపించండి అని విద్యామంత్రి సమాధానం చెప్పకపోవడం మాకు అగౌరవం అన్నాడు. సీపిఐ పక్ష నాయకుడు శ్రీ వి. హెచ్ రాజేశ్వరరావు, సమ్మె పరిష్కారం విషయంలో ప్రతిపక్షాల వారికంటే ఎక్కువగానే ప్రభుత్వానికి ఆసక్తి ఉన్నదని విద్యామంత్రి సమాధానమిచ్చాడు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎప్పుడూ గౌరవమిస్తూనేఉంది. కాని ప్రతి సంవత్సరం పరీక్షల ముందు వారు ఇలా సమ్మెకు దిగడం దావ్యం కాదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వమన్నపని అనుకోవడం లేదు, పిలయిన సంతర్భంలో వారిస్కారం చేస్తామని అయన అన్నారు.

ఈ విషయంపై ప్రతిపక్ష నాయకులు శ్రీ జాగా రెడ్డి లేచి కోపంగా ప్రభుత్వం సమ్మె విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందా లేదా అని ప్రశ్నించారు. మంత్రితో సమాధానం చెప్పించాలని అయన కూడా సభాపతిని కోరాడు.

సమాధానం ఇవ్వాలా, వద్దా అన్న విషయంలో అయనే నిర్ణయం తీసుకోవాలని సభాపతి అన్నాడు. ఈ దశలో ప్రభుత్వ విప్ శ్రీ తమ్మినేని వీరభద్రం ఏదో సలహా ఇవ్వబోగా "నీకేరాంగారూ మీద నాకు సలహా ఇస్తే బాగుండదండీ" అనివీరభద్రం అయిన్ని మందలించాడు. విద్యామంత్రి సమాధానం ఇవ్వాలని ఆదేశించండి. లేదా ముఖ్యమంత్రిని సభకు పిలిపించండి అని విద్యామంత్రి సమాధానం చెప్పకపోవడం మాకు అగౌరవం అన్నాడు. సీపిఐ పక్ష నాయకుడు శ్రీ వి. హెచ్ రాజేశ్వరరావు, సమ్మె పరిష్కారం విషయంలో ప్రతిపక్షాల వారికంటే ఎక్కువగానే ప్రభుత్వానికి ఆసక్తి ఉన్నదని విద్యామంత్రి సమాధానమిచ్చాడు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎప్పుడూ గౌరవమిస్తూనేఉంది. కాని ప్రతి సంవత్సరం పరీక్షల ముందు వారు ఇలా సమ్మెకు దిగడం దావ్యం కాదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వమన్నపని అనుకోవడం లేదు, పిలయిన సంతర్భంలో వారిస్కారం చేస్తామని అయన అన్నారుఅయితేవిద్యామంత్రిసమాధానంతో ప్రతిపక్షాలవారు సంతృప్తి చెందకపోవడం, అందుకు తీవ్ర అభ్యంతరం చెప్పారు. విద్యామంత్రి మొండివైఖరి అవలంబించడం వల్లనే పరిస్థితి మరింత జటిలమవుతున్నదని వారు విమర్శించారు.

ఇప్పటికైనా ప్రతిష్టకు పోకుండా విద్యామంత్రి సమ్మెనాయకులతో చర్చించాలన్న డిమాండును వారు పునరుద్ఘాటించారు. మంత్రి చర్చలకు పిలవమని చెప్పండి. పిరభదిక విరాహరదీక్ష చేస్తున్న ఉపాధ్యాయులను దీక్ష విరమింపజేయడానికిఒప్పిస్తామనిశ్రీరాజేశ్వరరావుఅన్నారు. విద్యామంత్రికి ఇంత పట్టుదల దేనికతి వి. పి. ఎం. నాయకుడు శ్రీ నర్రా రాఘవ రెడ్డి ప్రశ్నించారు.

ఉపాధ్యాయులు ప్రతిసారి పరీక్షల ముందు సమ్మెకు దిగడం దావ్యంకాదని తెలుగుదేశం పక్ష నేత శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నాడు. సమ్మె విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చలు చేయాలనిఅయన కోరాడు.సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి ప్రకటించాడు కాబట్టి ఉపాధ్యాయులు సమ్మె విరమించాలని శ్రీ బుచ్చయ్య చౌదరి కోరాడు.

మళ్ళీ విద్యామంత్రి కల్పించుకుంటూ

[2వ పేజీ చూడుడు]

ఎమ్మెల్యేలకు రాష్ట్రపరిపాలనా నివేదికలు: ఎన్టీఆర్ వివరణ

(ఆంధ్రపత్రిక విశ్రాంతి)

హైదరాబాద్, మార్చి 17

రాష్ట్ర పరిపాలనా నివేదికలను సకాలంలో ఎప్పటికప్పుడు కాసన సభ్యులకు అందించేందుకు ప్రభుత్వం అన్ని తర్యలూ తీసుకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కాసన సభకు హామీ ఇచ్చారు.

కాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సర్వశ్రీ వి. చంద్రశేఖర్, ఎన్. రామవరెడ్డి, నరసింహారెడ్డి, మహమ్మద్ జానీ, వి. విఠల్‌రెడ్డి, ఎం.పి చౌహాన్, ఎన్. వేణు గోపాలాచారి, ఎం. వెంకటేశ్వరరావు, వి. వెంకటేశ్వరరావు పి. వెంకటపతి, జక్కా వెంకయ్య, ఎం. రామ కృష్ణారావు అడిగిన వ్రశ్న వ్యవధి ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, రాష్ట్ర పరిపాలనా నివేదికలను 1977-78 సంవత్సరంవరకు ముద్రించి కాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.

1978-79 నుండి 81-82 వరకు గల కాలానికి ఆ నివేదికం ముద్రణ ఖర్చాలు వదిలిపోయిందనీ, అందువల్ల ఆ నివేదికం ప్రచురణ నిలిపివేయాలనీ, 1982-83 దాకిమిలా నివేదికం ప్రచురణను త్వరితగతిన చేపట్టాలని 1983 డిసెంబర్ 7వ తేదీన నిర్ణయం తీసుకొన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

నివేదిక తయారుచేయాలంటే పదివాలయంలోని 20 శాఖలు 157 శాఖాధికారుల కార్యాలయాలు,60 ప్రభుత్వకార్పొరేషన్లు లేదా బోర్డుల నుండి సమాచారం సేకరించి, దానిని క్రోడీకరించి సంకలనం చేయాలనీ, అంతేగాక ముద్రణలో గూడా జాప్యం జరుగుతోందని శ్రీ రామారావు వివరించారు.

1982-83 సంవత్సరపు పరిపాలనా నివేదిక ఇంగ్లీషు వ్రతి సిద్ధంగా ఉన్నదనీ తెలుగు ప్రతి ముద్రణలో ఉన్నదనీ అయన చెప్పారు. అంతేగాక 83-84 సంవత్సర నివేదిక ముద్రణలో ఉన్నదనీ 84-85 సంవత్సర వివరాలు వచ్చాయనీ ముఖ్యమంత్రి తెలిపారు.

జాప్యం జరక్కుండా ఎప్పటికప్పుడు నివేదికలు అందించేందుకు అందునా తెలుగులో నివేదికలు అందించేందుకు ప్రభుత్వం తర్యలు తీసుకొంటుందని ఎన్. రామవరెడ్డి, మహమ్మద్‌రఫీఅలీ, వి. విఠల్‌రెడ్డి గారలు అడిగిన అనుబంధ వ్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబుగా చెప్పారు.

అదిరాదులు తమ వైఫల్యాలను తప్పించుకోవడానికే జాప్యం చేస్తున్నారని జనతా నాయకుడు శ్రీ నాయిని నర్సింహారెడ్డి అరోపిస్తూ తమ నివేదికలు సకాలంలో తెలుగులో సమర్పించాలని కోరారు.

తెలుగులో ప్రచురించే మాటన తప్పక పాటిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

తెలుగుదేశం సభ్యుడు శ్రీ జి. బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల వార్షిక నివేదికలు చాలా ఆలస్యంగా ఇంగ్లీషులో వస్తున్నాయనీ, వాటిని తెలుగులో తయారు చేయించాలని కోరగా. తప్పక తెలుగులోనే వస్తే చేయడం జరుగుతుందని శ్రీ రామారావు హామీ ఇచ్చారు.

హరిజనుల దహనం కేసులో డి. సి. పి. పైనేడే చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17

కరీంనగర్ పురపాలక సంఘ ఎన్నికల సందర్భంగా 1981లో శ్రీ నాంపల్లి అనే హరిజన కుటుంబానికి చెందిన ఐదుగురు పశువులను మంటలలో కాల్చి తంచన సంగతనపై విచారణసంగంచేసిన నీపాద్సు మేరకు అప్పటి జిల్లా పోలీసు సూపరింటెండెంటుపై ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోక పోవడంపట్ల కాసనసభలో పలువురు ప్రతిపక్షసభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్త పరిచారు.

ఈ సంఘటనపై విచారణ జరిపిన న్యాయమూర్తి శ్రీ శ్రీ రాములు 1981 లోనే ప్రభుత్వానికిచ్చిన తన నివేదికలో పోలీసు సూపరింటెండెంటుపై చర్య తీసుకోవాలని స్పష్టంగా చెప్పినప్పటికీ ప్రభుత్వం అపోలీసు అధికారిపై చర్య తీసుకోకుండా ఆయన్ను హైదరాబాదు నగరానికి బదిలీచేసి ప్రభుత్వంఆయన్ను వెనకేసుకు రావడంలో ఉద్దేశ్యం ఏమిటని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

కాసన సభలో హోమంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో సర్వశ్రీ వి. హెచ్. విద్యాసాగరరావు, వి. జైపాల్, ఎన్. ఇంద్రసేనారెడ్డి, ఎ. నరేంద్ర అడిగిన ప్రధాన ప్రశ్నలకు హోంశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు జవాబిస్తూ, శ్రీ నాంపల్లి కుటుంబానికి చెందిన ఆయా దుగుడు పశువులు మాట వాస్తవమేనని విచారణ సంగం చేసిన అన్ని నీపాద్సులను మావవలను ప్రభుత్వం అంగీకరించి అమలు జరిపేందుకు తదుపరి తర్యలు తీసుకొన్నదని చెప్పాడు.

గృహ దహనానికి సంబంధించినట్లు ఆరోపించిన ఈ కేసును ఋణంగా దర్యాప్తు చేయడం కోసం సి.బి.ఐ.కి అప్పగించడం జరిగిందన్నాడు.

విచారణ సంఘంచేసిన నీపాద్సు మేరకు శ్రీ కొట్లిపాక నాంపల్లికి కరీంనగర్ పట్టణంలో ఒక యింటి స్థలంతో సహా రూ. 50 వేలు సహాయాన్ని అందచేసినట్లు మంత్రి తెలిపాడు.

ఈ కేసులో అయిదుగురు నేరస్తులను కాపాడింది అప్పటి జిల్లా పోలీస్ సూపరింటెండెంటేనని, అటువంటి వారిని సర్వీసునుండి తొలగించవలసింది పోయి పస్సెంట్ గూడా చేయకుండా ఆయనకు ప్రమోషన్ ఇచ్చి రాజధాని నగరానికి ప్రభుత్వం బదిలీ చేయడంలో ఔచిత్యం మేమిటని బి.జె.పి. నాయకుడు శ్రీ వి. హెచ్. విద్యాసాగరరావు, అపోర్టీనత్యులు శ్రీ ఎ. నరేంద్ర శ్రీ బాపిరెడ్డి ప్రభృతులు ప్రశ్నించారు.

ఈ సంఘటన 1981 లో జరిగిందనీ విచారణ నివేదిక 1981 లోనే ప్రభుత్వానికి సమర్పించబడిందనీ. 1984 జూన్ 29 న నివేదిక సభకు సమర్పించామని, 1985 లో ఈ కేసును సి.బి.ఐ. తీసుకొన్నదని మంత్రి శ్రీ నాగేశ్వరరావు చెప్పాడు. ఈ కేసులో జాప్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి అంగీకరిస్తూ, శ్రీ త్రిరామలు నివేదిక అధారంగా తప్పు చేసిన వారిపైన జాప్యానికి కారకులైన వారిపైన వెంటనే చర్య తీసుకొంటామని హామీ ఇచ్చారు.

నాంపల్లిని ఆనువ్రతికి తీసుకు వెళ్ళి నప్పుడు అక్కడ డాక్టర్లులేరని జాయింట్ కలెక్టర్ జరిపిన విచారణలో తేలిందనీ ఆ డాక్టర్లపై ఏమిచర్య తీసుకొంటారని శ్రీ వి. జైపాల్ ప్రశ్నించాడు.

నిందితులను ఎవరినైనా అరెస్టు చేశారా కేంద్ర సి. బి. డి. కి అప్పగించారు కేసు అప్పగించారని సి. పి. బి. నాయకుడు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు అడిగాడు.

అరెస్టుల వివరాలు తనవద్ద లేవని మంత్రి చెబుతూ 85 లో ఈ కేసును సి. బి. ఐ. కి అప్పగించామని మంత్రి చెప్పాడు.

పోలీస్ సూపరింటెండెంట్‌ను పస్సెండ్ చేస్తామనే ధైర్యం హోంమంత్రికి లేక పోతే అన్యాయానికి గురైన హరిజనులకు ప్రభుత్వంపై ఏమి నమ్మకం ఉంటుందని శ్రీ విద్యాసాగరరావు అడిగాడు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్. భాగారెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం ఆ అధికారిపై చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందనీ, ఎటువంటి చర్య తీసుకొంటారో మంత్రి సభలో చెప్పాలని పట్టుబట్టాడు.

ఈ కేసు కేంద్ర సి. బి. ఐ. పరిధిలో ఉన్నదనీ, వ్యాయవరమైన ఇబ్బందులు లేకుండా గత విచారణసంఘ నివేదిక ఆధారంగానే, సంబంధిత పైల్‌ను చూసి త్వరలోనే చర్య తీసుకొంటామని మంత్రి బదులు చెప్పారు.

గత విచారణ నివేదిక చూశామని శ్రీ బాపిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబివ్వగా నివేదిక చూసిన మంత్రి ఈ ప్రశ్న వచ్చిన తర్వాత వారం పదిరోజులు ఉండే కాలంలో ఆ అధికారిపై ఎందుకు చర్య తీసుకోలేదు? ఆ అధికారి ఎవరని శ్రీ శ్రీపాదరావు (కాం) అడిగాడు.

ఆ అధికారి అప్పటి కరీంనగర్‌జిల్లా ఎస్. పి. శ్రీ రహీంఆలీ ఇప్పుడు హైదరాబాదులో డి. సి. పి. గా ఉన్నారనీ అది ప్రమోషన్‌గాదనీ మంత్రి చెప్పాడు.

శ్రీ మసాలా ఈరన్న (కాం) మాట్లాడుతూ, శ్రీ నాంపల్లి కుటుంబానికి వ్రతిత్వం డు. 50 వేలు ఇచ్చిందని మంత్రి చెబుతున్నారనీ, హరిజనులంతా కలసి వ్రతిత్వానికి డు. 60 వేలు ఇస్తారు ఆ పోలీసు అధికారిని పస్పెండ్ చేస్తారా అని అడిగాడు.

ఈ సంఘటన 1981 లో జరిగిందనీ అప్పుడు ఈరన్న గారు వచ్చుకోలేదనీ, అప్పుడు ఆయన మాట్లాడలేదని మంత్రి శ్రీ నాగేశ్వరరావు అనగా, అప్పుడు తమ ప్రభుత్వం విచారణ సంఘాన్ని వేసి, నివేదిక ఇవ్వగా, ఈ ప్రభుత్వం ఆ అధికారిపై ఎందుకు చర్య తీసుకోలేదని శ్రీ ఈరన్న ప్రశ్నించాడు.

జనతా పార్టీ నాయకుడు శ్రీ జాయని నరసింహారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ వారు తప్పులు చేశారు కనుకనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, పోలీసులపై మీద ఎప్పుడు చర్య తీసుకొన్నారనీ, పోలీసులపై మీద వ్రతిత్వాన్ని నడిపించ దలుచుకొన్నారా అని ప్రశ్నించాడు.

ఈ సమావేశాలలోనే చర్య తీసుకొంటామని మంత్రి చెబుతున్నారని సభాపతి శ్రీ జి. నారాయణరావు చెబుతూ, మరో ప్రశ్నను చేపట్టాడు.

నాసిరకం పైపుల సప్లయ్‌పై దర్యాప్తు

హైదరాబాద్, మార్చి 17:

రాష్ట్రంలో రక్షితనీటి పరవరా పథకాలకు నిధిత సంస్థల నుండి కొనుగోలు చేసి ఉపయోగించిన నాసిరకం హెచ్.డి (హైడెన్సిటీ)పైపుల వ్యవహారాన్ని సి.బి. సి.ఐ.డి.కి దర్యాప్తు జరిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం తిరిగి కోరుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు తెలియచేశారు.

ఈ వ్యవహారాన్ని సిబిసిఐడి.కి విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక మర్యాదం తిరస్కరించిందనీ, తిరిగి కేంద్రాన్ని కోరుతున్నామని మంత్రి సోమవారం శాసనసభలో ఒక ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

అది సంస్థల నుండి రు. 163.49 లక్షలు విడుదలచేసి హెచ్.డి. పైపులను కొనుగోలు చేయించడం జరిగిందనీ, వాటిలో అయిదు సంస్థలు నిపైచేసిన పైపులు లోపభూయిష్టంగా ఉన్నట్లు విచారణలో తేలిందనీ. ఆ అయిదు సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చామని మంత్రి తెలిపాడు.

ఈ విషయంలో వ్యాయశాఖ సంహా తీసుకొని నాసిరకంపైపులు సప్లైచేసిన సంస్థలపై సివిల్ కేసులు ప్రభుత్వం దాఖలు చేయబోతున్నట్లు గూడా మంత్రి సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పాడు.

సర్వశ్రీ కె.విద్యాధరరావు కె.శ్రీనివాసరావు,ఎ.సత్యనారాయణఎస్.వేణుగోపాలాచారి జె.ఆర్.పుష్పరాజ్ ఎం.వెంకటేశ్వరరావు ఎం.కాశిరెడ్డి అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు మంత్రి శ్రీ రామచంద్రారావు. జవాబిస్తూ కొనుగోలు చేసిన హెచ్.డి. పైపులలో కొన్ని లోపభూయిష్టంగా ఉన్నాయనీ ప్రైవర్‌కు అవి తట్టుకోలేవని అందుచేత వాటిస్థానే కొత్తపైపులను వేయడం జరుగుతోందని చెప్పాడు.

ఇందుకు బాధ్యులైన ఒక చీఫ్ ఇంజనీర్‌ను, ఒక సూపరింటెండింగ్ ఇంజనీరును, ఐదుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పస్పెండ్ చేసి వారిపై చర్య తీసుకొంటున్నామనీ. చీఫ్ ఇంజనీరు, ఎస్.ఐ.లు ఇంకా పస్పెన్షన్‌లో ఉండగా, ఐదు మంది ఇ.ఇ.లకు వివిధ దండనలు విధించి వారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొన్నారని మంత్రి వివరించాడు.

లోపభూయిష్టమైన పైపులస్థానే కొత్త పైపులను వేసేందుకు 1 కోటి 28 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ ఈ కార్యక్రమం ఆదు నెల్లో పూర్తి చేసి. రక్షిత నీటి పరవరా పథకాల ప్రయోజనం ప్రజలకూ అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చాడు.

అంతకు ముందు శ్రీ విద్యాధరరావు మాట్లాడుతూ. పైపుల కొనుగోలులో లక్షలాది రూపాయల కుంభకోణం జరిగిందనీ ప్రభుత్వం ఈ పైపులను కొనుగోలు చేసిందా లేక ఇంజనీర్లే కొనుగోలు చేశారా అని ప్రశ్నించాడు.

పైపులు సప్లైచేసే సంస్థలు ఐ.ఎస్.ఐ మార్కు కలిగినవనీ, ఆ సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన జాబితాలో ఉన్నందున మన ఇంజనీర్లువాటిని కొనుగోలు చేశారని మంత్రి చెప్పాడు.

కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిన ఈ వ్యవహారంపై విచారణకు సభా సంఘాన్ని నియమించాలని శ్రీ వి.హెచ్. విఠల్‌రెడ్డి (కా) డిమాండ్ చేయగా, వి.వి నీ.ఐ.డి.బి విచారణ జరవవలసిందిగా కేంద్రాన్ని తిరిగి కోరుతున్నట్లు మంత్రి చెప్పాడు.

నూరుకోట్లతో వైద్య విజ్ఞాన మహానగరం సిటీలో

(ఆంధ్రపత్రిక విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 17

హైదరాబాద్‌లో అంతర్జాతీయ వైద్య విజ్ఞాన నగరాన్ని ఏర్పాటు చేయాలని అమెరికాలోని వైస్స్, హెల్త్, ఎడియర్ రీసెర్చ్. ఎడ్యుకేషన్ సంస్థ కార్యదర్శి డా. పి. ఎస్. రెడ్డి ప్రతిపాదన ఆ కేంద్రానికి పంపినట్లు ఆరోగ్య కుటుంబ నియంత్రణ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. కృష్ణకుమార్ రాజ్యసభలో ప్రశ్న మూలకంగా శ్రీ ఆర్. నాదాలిరావుకి సమాధానం చెప్పాడు.

అభివృద్ధి చెందిన దేశాల నుండి ప్రముఖ వైద్యులు ఇక్కడికి వచ్చి రోగి, రోగం మొదలయిన వాటిపై శిక్షణ ఇవ్వటం, పరిశోధనలు సాగించడం మొదలయినవని జరపడానికి ఈ సంస్థ ద్వారా ఆ స్కాలరం కలుగుతుందనీ డా, రెడ్డి తెలిపినట్లు చెప్పారు.

నూరు ఎకరాలలో 25 ఏళ్ళ లోగా ఈ సంస్థను ఏర్పరించాలని, దీనికిసుమారు రూ. 100 కోట్లు ఖర్చు కాగలదని డిప్యూటీ మంత్రి తెలియ చేశారు.

250 పడకలు సిద్ధం కాగానే ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుందని క్రమేణ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీలతో అభివృద్ధి చెందుతుందని చెప్పాడు.

భారతీయ వైద్య పరిశోధన సంస్థ, అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థల తోడ్పాటుతో ఈ పథకం తయారుఅవుతుందనిచెప్పాడు.

ఉద్యోగాల కుంభకోణంలో హెగ్డే అర్థాంగి హస్తం?

బెంగుళూరు, మార్చి 17

కర్నాటక రాష్ట్రంలో పోలీస్ డైరెక్టర్ జనరల్ సోదరికి సంబంధించిన ఒక ఉద్యోగాల కుంభకోణంలో ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే అర్థాంగి హస్తం కూడా ఉందని ఇందిరా కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ ఎ. కె. నుబ్బయ్య ఆరోపించాడు.

ఆయన చెప్పిన దానిని బట్టి పోలీసు అధికారి (డిజిపి) సోదరి శ్రీమతి నాగరత్నమ్మ హాసన్ జిల్లా ఆలూరు తాలూకా రాయర్‌కొప్పర్ గ్రామంలో ఉంటూ పెద్ద మొత్తాల్లో డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తూ వుంటుంది. ఈ వ్యవహారంలో శ్రీ నరసింహ అయ్యంగార్ అనెడు బేదోడు వాదోడుగా ఉంటున్నాడు.

ఉద్యోగాలిప్పించగా వచ్చిన డబ్బు సంబంధిత వ్యక్తులందరూ వారి వారి విత్తుల్లో వంచుకుంటున్నారు. ముఖ్యమంత్రి పత్ని

శ్రీ కృష్ణదేవరాయ భాషా నిలయంలో జరిగిన సభలో పోతన భాగవతహిందీ అనువాదకర్త డా. భీమసేన్‌నిర్మల్ ప్రసంగిస్తున్న దృశ్యం. చిత్రంలో ఆవిష్కరణ చేసిన డా. మర్రి చెన్నారెడ్డి, డా. రాం నిరంజన్ పాండే, ఆలయ గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు ఉన్నారు.

తాడిపత్రి మునిసిపాలిటీకి నిదులివ్వరేం?

హైదరాబాద్, మార్చి 17: తాడిపత్రి మునిసిపాలిటీ అధ్యక్షుల్లో ఒకరి వరలో మునిసిపల్ బహుజార్థసాధక పాఠశాలగావున్న దానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా 1969-70 లో హోదా కల్పించడం 69-70 నుండి 1975-76 వరకు ప్రిన్సిపాల్, జూనియర్ లెక్చరర్లు, తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బందికి మునిసిపాలిటీ జీతభత్యాల క్రింద రు. 2,56,360 చెల్లించింది. అలాగే పాఠశాలలో విద్యార్థులు 1975-76 నుండి 1981-82 వరకు ఆదనపు సిబ్బందికి జీతభత్యాల కొరకు రు. 2,72 671 చెల్లించింది. మొత్తము రు. 5,28,890 7 సంవత్సరములు ప్రభుత్వం మునిసిపాలిటీకి చెల్లించక పోవడం దురదృష్టకరమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శుభంగరావు విలేకరులకు వివరించారు.

మొత్తం చెల్లింపు విషయమై 1982లో విద్యాశాఖ వారికి వివరణలో సంవత్సరం జరిగింది. గత నెల 9న తేదీన పాఠశాలకు విద్యాశాఖ డైరెక్టరు, విద్యాశాఖ కార్యదర్శి, మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టరుకి వివరించారు. విద్యాశాఖ నత్తనడకతో తాడిపత్రి మునిసిపాలిటీకి న్యాయంగా చెల్లించ వలసిన పైకం నేటికి కూడా చెల్లించకపోవడం బాధాకరమని, విద్యలను విడుదల చేయాలని (శ్రీ శుభంగరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అనంతపురంలో రు. 183 లక్షల అభివృద్ధి పనులు

అనంతపురం, మార్చి 17: అనంతపురంజిల్లాలో ఎన్.ఆర్.ఇ.పి. క్రింద వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గాను 1986-87 సంవత్సరంలో రు. 183.20 లక్షలు ఖర్చుచేయనున్నట్లు జి.వి. అధ్యక్షుడు శ్రీ రెడ్డప్పరెడ్డి తెలిపారు.

ఈ పనులకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని జి.వి. సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీరెడ్డి చెప్పారు. జిల్లాపరిషత్తు రు. 92.77 లక్షల వ్యయంతో 98 పనులు, పంచాయతీలు రు. 87.57 లక్షల వ్యయంతో వందపనులు చేపట్టనున్నామని శ్రీ రెడ్డి తెలిపారు.

సి.కు. కార్యాచరణపథకం క్రింద రు. 27.97 లక్షల వ్యయంతో 63 పనులు చేస్తారు. జిల్లా లోని మూడు రెవెన్యూ మండలాలో రు.67 లక్షల వ్యయంతో 26 జిల్లా పరిషత్తు పనులు, రు 31.70 లక్షల వ్యయంతో 72పంచాయతీ పనులు ప్రతిపాదించారు.

పన్నులు రాబట్టటానికి అమానుషమార్గాలు తగవు

మద్రాసు, మార్చి 17: పన్ను ఎగవేత దాడులను గుర్తించి, శిక్షించడంలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు "అమానుషమైనవని", అంతేకాక అవి "ప్రభుత్వతీవ్రవాదం" అనే స్థాయికి చేరుకుంటున్నాయని ప్రముఖ న్యాయవాది, పన్నుల నిపుణుడు శ్రీ ఎన్. ఎ. పాల్కీవాలా విమర్శించారు. ఈ పనిలో కొంతవరకు జనసామాన్యమైన విధానాన్ని అవలంబించాలని ఆయన కోరారు.

ప్రఖ్యాత పారిశ్రామికుల నివాసాలపై దాడిచేసి వారిని జైలుకు పంపటం "అమానుష విధానాలని" ఆయన అన్నారు. అర్ధరాత్రి వేళల దాడులు జరిపి ప్రశ్నించటం, అరెస్టు చేయటం వంటివి కూడదని ఆయన అన్నారు. భారత రిజర్వ్ బ్యాంకు పెంట్ల సంస్థ స్థానీయ సంఘం ఏర్పాటు చేసిన జహరంగవజారో ఆయన ప్రసంగించారు.

దారిద్ర్య నిర్మూలనకు బడ్జెట్ కేటాయింపు, రుణ మేళాలను ప్రస్తావిస్తూ బాలికల్ల దారిద్ర్యం పునరావృతమవుతుందని, అంతేగాక అవసరాలు పార్టీలకు అనుకూలించే కార్యక్రమాలుగా మారతాయని ఆర్థిక వేత్త ప్రొఫెసర్ రాజేకృష్ణ చెప్పిన మాటలను శ్రీ పాల్కీవాలా ఉటంకించారు.

బాంకుల దుణమేళాల వల్ల చెడు పెరిగి, అవినీతి హెచ్చుతుందని ఆయన అన్నారు. అంతేగాక ప్రజాధనాన్ని దుణమేళాలలో వందటంలోని చట్టబద్ధతను సవాలు చేయవచ్చునని కూడా ఆయన చెప్పారు. అనేక సందర్భాలలో బీదలు కాక ఖలవంతులు, రాజకీయ అవకాశవాదులు ప్రయోజనం పొందుతున్నారని ఆయన విమర్శించారు.

బడ్జెట్‌లోని వాణిజ్య లోటును ప్రస్తావిస్తూ దిగుమతుల తగ్గింపు, ఎగుమతుల హెచ్చింపులకు బడ్జెట్‌లో ఆకర్షణీయమైన విధానాలు లేవని ఆయన అన్నారు.

పన్ను ఎగవేతదారుల పట్ల కఠినవాదించడంలో ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని ఎదుర్కొనటమే తమ ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తాను అంగీకరించలేనని వ్యక్తిగతమైనవుడు ప్రభుత్వ తీవ్రవాదానికి అతీతుడని ఆయన చెప్పారు. ఎక్సయిజు వాడుతున్న పెట్టిన కేసులలో సగానికిపైగా చట్టబద్ధమైన అధారాలు లేకపోతాయని శ్రీ పాల్కీవాలా వివరించారు.

అదాయ పన్ను చట్టంలో అధికారులు సమాచార సేకరణకు ఏ సమయంలోనైనా యిళ్ళలో ప్రవేశించే అధికారాలు యివ్వబూనటం హేయమని, అది వ్యక్తియొక్క ప్రాథమిక హక్కులకు భంగకరమని శ్రీ పాల్కీవాలా అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం "పోలీసు దమన నీతి"ని పెంపొందింపటానికే పనికి వస్తుందని ఆయన విమర్శించారు.

కుష్టురోగులపట్ల ఏహ్యత విచారకరం: కుముద్‌బెన్

కరీంనగర్, మార్చి 17: కుష్ఠువ్యాధిగ్రస్తుల పట్ల ఏహ్యభావం పోవాలి. అతిభయంకరమైన కడు రోగుల కన్నా కుష్ఠురోగులను దూరంగా ఉంచుకున్నామని ఇది కడు విచారకరమని రాష్ట్ర గవర్నర్ కుముద్ బెన్ జోషి అన్నారు. ఈనాడు తణుగుం గ్రామంలో పరిమళ కుష్ఠువ్యాధిగ్రస్తుల కాలనీకి ఆమె ప్రారంభోత్సవం చేశారు. కుష్ఠువ్యాధి అంటువ్యాధి అనే దురభిప్రాయాన్ని పారద్రోలాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కుష్ఠురోగులకు వ్యాధి తగ్గినాగాని వారిని దగ్గరకు రానివ్వబడంలేదని, అంటరాని వారివలె చూస్తున్నారని ఆమె అన్నారు.

కుష్ఠువ్యాధి నివారణకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎక్కువ నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నాయని కాని, ప్రజల సహకారం ఒకటే పనిచేయ లేదని, ప్రజల సహకారంతో ఈ పనులన్నీ నిర్వర్తించే సహకారం అవసరమని అన్నారు. (కరి)

వీరబ్రహ్మేంద్రస్వామి రథయాత్ర

నందికొట్కూరు, మార్చి 17: శివరాత్రినాడు స్థానిక శ్రీ విరాటపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవం జరిపారు. రథయాత్రలో వేలాది భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపు తర్వాత వెనక్కి తిరిగి వస్తుండగా రథం వెనుకభాగంలో నున్న యిరుసుకర్రవంగిరిగిపోయింది. ఎవరికీ ప్రమాదం జరగలేదు. రథంలోని విగ్రహాలనుతీసి దేవాలయానికి తరలించారు.

శివరాత్రి సందర్భంగా స్థానిక వీరశైవ సంఘంవారు వృక్షపోటీలు నిర్వహించారు. మార్కెట్‌కమిటీ చైర్మన్ శ్రీ నన్నప్ప విజేతలకు బహుమతులు పంచారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికై వినతి

జనగామ, మార్చి 17: వరంగల్ నుండి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని ఏటూరునాగారం తరలించడం వలన, జనగామ, జేర్యాల, కొడకండ్ల, వర్ధన్నపేట, మహబూబాబాద్ ప్రాంతాలలోని గిరిజనులు అనాథరక్షణకు గురవుతున్నారని, అందువలన వరంగల్‌లోనే ఒక సహాయప్రాజెక్టుఅధికారినైనా నియమించాలని వరంగల్ జంబూరా సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మణ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ గిరిజన రైతులకు కరెంటు మోటార్లను సబ్సిడీపై సరఫరా చేసి సంవత్సరం కావస్తున్నా, వారి బావులకు విద్యుత్ సరఫరా కావడంలేదు. వారికిచ్చిన సబ్సిడీ బాంకు వడ్డీలకు సరిపోతున్నవిని, వత్వరం విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గిరిజన బాలికలకు జనగామలోను, బాలురకు పాలకుర్తిలోను వచ్చే విద్యా సంవత్సరం నుండి వసతి గృహాలను ప్రారంభించాలని, గిరిజన యువకులకు వ్యవసాయ ఉపాధి కల్పనకుగాను రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

గిరిజనుల గృహనిర్మాణానికి భూములు లభించడంలేదని, గృహనిర్మాణాలకోసం గిరిజనుల భూములను సేకరించి కూడదన్న నిబంధనను సవరించాలని, గిరిజనులు నివసించే ప్రాంతాలలో గిరిజనేతరులు భూములు లేవని, యీ నిబంధనను సవరిస్తే గిరిజనులకు గృహనిర్మాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

కొడకండ్ల సమితిలోని ధర్మాపురం నుండి మైలారం మీదుగా విస్నూరుకు రోడ్డు వేసి, గిరిజన గ్రామాలకు ఆర్.టి.సి. బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. (కం)

రాజీవ్‌కు జయవర్ధనే సందేశం

కొలంబో, మార్చి 17

బారక్‌లో శ్రీలంక హైకమీషనరు శ్రీ వెర్నర్‌తిలకరత్న తమ ప్రభుత్వంతో వారం రోజుల పాటు సంప్రతింపులు జరిపిన అనంతరం ఆదివారం తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నాడు. ఆయన దేశాధ్యక్షుడు శ్రీ జయవర్ధనే వద్ద నుండి రాజీవ్ గాంధీకి ఒక సందేశాన్ని తీసుకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఇదిలా ఉండగా శ్రీలంక ప్రతిపక్ష పార్టీ నాయకులు శ్రీమతి సిరిమావోబండారు నాయకే జాతీయపరమైన సమస్యపై అధికారిక్యా తన సహకారాన్ని కోరేపక్షంలో ప్రభుత్వంతో సహకరించే విషయాన్ని పరిశీలిస్తామని ఒక ప్రకటనలో తెల్పారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌చే 19 ఎయిర్ బస్‌ల కొనుగోలు

న్యూఢిల్లి, మార్చి 17

"ఇండియన్‌ఎయిర్‌లైన్స్‌సంస్థ "యూరోపియన్ కన్సార్టియం ఎయిర్‌బస్ ఇండస్ట్రీస్" నుండి 19 "ఎయిర్‌బస్-320" లను కొంటున్నది. శనివారం ఇక్కడ రెండు సంస్థల మధ్య ఇందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఓవర్‌బ్రిడ్జి టెండరు రద్దు

జనగామ మార్చి 17: జనగామ రైలు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికై పిలిచిన టెండర్లనురద్దు చేశామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ పి. శే. శ్రీనివాసన్ తెలిపారు.

రైల్వే స్టేషన్ సందర్శనకు వచ్చినప్పుడు తనను కలిసిన మాజీ శాసన సభ్యుడు శ్రీ లక్ష్మారెడ్డి, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ శివకోటి, ఇతర పట్టణ ప్రముఖులతో మాట్లాడుతూ ఆయన, రాష్ట్ర ప్రభుత్వం ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయనందున, టెండర్లను పిలిచి తదుపరి రద్దు చేశామని స్పష్టం చేయడంతో పట్టణ ప్రజలంతా నిరాశ, నిస్పృహలకు గురి అయ్యారు.

సూర్యాపేట నుండి మహబూబ్ నగర్ ప్రాంతం వైపు లారీలు జనగామ, పిడ్డి వేటల మీదుగా రాత్రింబవళ్ళు పోతాయి. వారి యంత్రాలను తీసుకొని లారీలు విశ్రాంతిస్థానం, బొంబాయి మధ్య ఈ దారిలోనే వెడతాయి. దీనిని గ్రాండ్ ట్రంక్ రోడ్డుగా మార్చవలసిన అవసరం కూడా ఉన్నది.

జేసీబ పనివారి కాలనీ వద్ద రైలు గేటు, పర్తుతం స్టేషనులో నిర్మిస్తున్న పుట్ ఓవర్ బ్రిడ్జి విస్తరణకు పురపాలక సంఘం నిధులు సమకూరుస్తే నిర్మాణం చేపడతామని, జనగామ నుండి మద్రాసు, ఢిల్లీ, బొంబాయి, బాలైదు, తిరుపతిలకు రిజర్వేషన్ సౌకర్యం, ఇక్కడ నివిర ఎక్స్‌ప్రెస్‌లను నిలపడం విషయం పరిశీలిస్తామని శ్రీ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

బి.హెచ్.ఇ.ఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ రైలుఇంజన్లు

చిత్తరంజన్ (పశ్చిమబెంగాల్) మార్చి 17

భారతీయ బి.హెచ్.ఇ.ఎల్ (భారత హెవీఎలక్ట్రికల్స్‌లిమిటెడ్) సంస్థ తమ విస్తరణ పథకంలో భాగంగా ప్రయోగాత్మక ప్రాతిపదికపై విద్యుచ్ఛక్తితో నడిచే రైలింజన్లను తయారుచేయనున్నది. ఈ సంస్థ ఉత్పత్తిచేసే మొదటి రైలు ఇంజన్ 1986 నాటికి సిద్ధం అవుతుంది.

సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికోసం బహుగుడు బి.హెచ్.ఇ.ఎల్ ఇంజనీర్లు ఇప్పటికే ఇక్కడికి వచ్చారని చిత్తరంజన్ లోకోమోటివ్‌వర్క్స్ (సి. ఎల్. డబ్ల్యు) లో పనిచేసే ఒక సీనియర్ అధికారి చెప్పాడు. ఈ మార్పిడికి ఆరునెలల వ్యవధి అవసరమని ఆయన తెలిపాడు.

విద్యుచ్ఛక్తితో నడిచే రైలు ఇంజన్లను తయారు చేయడానికి ప్రేమలు మంచి కొన్ని భాగాలను సి.ఎల్. డబ్ల్యు తయారు చేస్తుంది. ప్రధాన భాగాలయిన బ్రాకెట్ మోటర్లు, ఇతర విద్యుత్ పాడగిని బి.హెచ్.ఇ.ఎల్. రూపొందిస్తుంది.

కాలేజి టీచర్ల సమ్మెకు ఎ.బి.వి.పి. మద్దతు

అదోని, మార్చి 17: గత నెల 20 నుండి నిరవధిక సమ్మెను చేస్తూవున్న కాలేజీ అధ్యాపకులకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు అదోని శాఖ మద్దతు ప్రకటించింది. లెక్చరర్ల అరెస్టును కూడా గర్హించింది. సమ్మె నిరవధికంగా కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తింటుందని హెచ్చరించింది. అందువల్ల ప్రభుత్వం కాలేజీ అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు విద్యార్థి పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మోలాసాబ్ తెలిపాడు. పరిషత్తుసమావేశం రాష్ట్రకార్యదర్శి శ్రీ బి. సురేంద్ర అధ్యక్షతలో జరిగింది. (కం)

అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయ నాయకుల పర్యటన

అనంతపురం, మార్చి 17: 6వ తేదీ నుండి రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించకుండా సమ్మెను భగ్నం చేయడానికి, 19వ తేదీ నుండి 7వ తరగతి పరీక్షలకు ఇతర ఉద్యోగులను నియమించడానికి సిద్ధపడుతోందని ఉపాధ్యాయుల సంఘం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ తల్లా శ్రీనివాసులు అన్నారు.

సమ్మె సందర్భంగా రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. రవీంద్ర రెడ్డి, కార్యదర్శి శ్రీ ఆర్. వెంకట్రాముడు 15న గోరంట్ల హిందూపురం సమితులలోను, బి.రాప కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణయ్య ఉరవకొండ సమితిలోను పర్యటిస్తారు.

16వ తేదీన అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. (వి)

విశ్వహిందూ పరిషత్తు అనాథ శరణాలయం

అనంతపురం, మార్చి 17: విశ్వహిందూపరిషత్తు గుంతకల్లు శాఖవారు గుంతకల్లులో ఒక అనాథశరణాలయాన్ని ప్రారంభించినట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ విఠలాపాక్షరెడ్డి తెలిపారు.

దీనిలో 25మంది అనాథ బాలురను చేర్చుకుంటారని, శరణాలయ వ్యవహారాలను విశ్వహిందూపరిషత్తుకి శ్రీ కుమార స్వామి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశామని శ్రీ రెడ్డి తెలిపారు.

కళాశాల అధ్యాపకుల రిలే నిరాహార దీక్ష

అనంతపురం, మార్చి 17: పట్టణ కళాశాల అధ్యాపక సంఘం సమ్మెను తీవ్రతరం చేయడానికి 10వ తారీఖునుండి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఫాస్టా నాయకులు శ్రీనివాసులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అధ్యాపకుల సమ్మెకు కళాశాల విద్యార్థులు సంపూర్ణమద్దతు ప్రకటించారు.

పట్టణ ఎస్.బి.వో. అధ్యక్షుడు శ్రీ పి. పెద్దన్న సందేశాన్నిస్తూ, పరీక్షలకు సంబంధించి ఏ బాధ్యతను ఎస్.బి.వో.లు తీసుకోబోరని ప్రకటించారు. (వి)

ఓరిబ్రహ్మేంద్రస్వామి రథయాత్ర

నందికొట్కూరు, మార్చి 17: శివరాత్రినాడు స్థానిక శ్రీ విరాటపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవం జరిపారు. రథయాత్రలో వేలాది భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపు తర్వాత వెనక్కి తిరిగి వస్తుండగా రథం వెనుకభాగంలో నున్న యిరుసుకర్రవంగిరిగిపోయింది. ఎవరికీ ప్రమాదం జరగలేదు. రథంలోని విగ్రహాలనుతీసి దేవాలయానికి తరలించారు.

శివరాత్రి సందర్భంగా స్థానిక వీరశైవ సంఘంవారు వృక్షపోటీలు నిర్వహించారు. మార్కెట్‌కమిటీ చైర్మన్ శ్రీ నన్నప్ప విజేతలకు బహుమతులు పంచారు.

జీడిపప్పు పరిశ్రమ

జనగామ, మార్చి 17: జనగామలో, పాలకుర్తిలోను పాలకుర్తిలోను వచ్చే విద్యా సంవత్సరం నుండి వసతి గృహాలను ప్రారంభించాలని, గిరిజన యువకులకు వ్యవసాయ ఉపాధి కల్పనకుగాను రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

రేప్ చేసినవ్యక్తిఅరెస్ట్

ఆదోని, మార్చి 17: కార్వాన్‌పేట నివాసి హనీఫ్ అనే వ్యక్తి మానభంగం అరోపణమీద పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు పంపారు. అతడు 18 ఏళ్ళ గృహిణిని రేప్‌చేసినట్లు తెలిసింది.

గతంలో హనీఫ్‌పై నమోదయిన మానభంగం కేసు కోర్టులో పీగిపోయింది. కాని మరొకకేసులో అతడికి ఏడాదిజైలు శిక్షపడింది. జైలునుండి విడుదలకాగానే మళ్ళీ మహిళపై అఘాయిత్యం జరిపిన నేరానికి అరెస్టు చేశారు. (కం)

అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయ నాయకుల పర్యటన

అనంతపురం, మార్చి 17: 6వ తేదీ నుండి రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించకుండా సమ్మెను భగ్నం చేయడానికి, 19వ తేదీ నుండి 7వ తరగతి పరీక్షలకు ఇతర ఉద్యోగులను నియమించడానికి సిద్ధపడుతోందని ఉపాధ్యాయుల సంఘం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ తల్లా శ్రీనివాసులు అన్నారు.

సమ్మె సందర్భంగా రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. రవీంద్ర రెడ్డి, కార్యదర్శి శ్రీ ఆర్. వెంకట్రాముడు 15న గోరంట్ల హిందూపురం సమితులలోను, బి.రాప కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణయ్య ఉరవకొండ సమితిలోను పర్యటిస్తారు.

16వ తేదీన అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. (వి)

విశ్వహిందూ పరిషత్తు అనాథ శరణాలయం

అనంతపురం, మార్చి 17: విశ్వహిందూపరిషత్తు గుంతకల్లు శాఖవారు గుంతకల్లులో ఒక అనాథశరణాలయాన్ని ప్రారంభించినట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ విఠలాపాక్షరెడ్డి తెలిపారు.

దీనిలో 25మంది అనాథ బాలురను చేర్చుకుంటారని, శరణాలయ వ్యవహారాలను విశ్వహిందూపరిషత్తుకి శ్రీ కుమార స్వామి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశామని శ్రీ రెడ్డి తెలిపారు.

కళాశాల అధ్యాపకుల రిలే నిరాహార దీక్ష

అనంతపురం, మార్చి 17: పట్టణ కళాశాల అధ్యాపక సంఘం సమ్మెను తీవ్రతరం చేయడానికి 10వ తారీఖునుండి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఫాస్టా నాయకులు శ్రీనివాసులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అధ్యాపకుల సమ్మెకు కళాశాల విద్యార్థులు సంపూర్ణమద్దతు ప్రకటించారు.

పట్టణ ఎస్.బి.వో. అధ్యక్షుడు శ్రీ పి. పెద్దన్న సందేశాన్నిస్తూ, పరీక్షలకు సంబంధించి ఏ బాధ్యతను ఎస్.బి.వో.లు తీసుకోబోరని ప్రకటించారు. (వి)

ఓవరాదిగా జీతం లేదు

జనగామ ఆంధ్ర భాషాభివృద్ధిని డిగ్రీ కళాశాలలో శ్రీ యం. యస్. వేంకటరాజు 84 డిసెంబర్ 7న. వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకునిగా నియుక్తులయ్యారు. వారి నియామకంపై కళాశాల విద్యా డైరక్టర్ కార్యాలయం నుండి రాటిఫికేషన్ రానందున ఇప్పటివరకు వేతనం ఇవ్వలేదు.

హైదరాబాదులోని ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్ వద్దకు 30 సార్లు వెళ్ళినా రాటిఫికేషన్ ఉత్తర్వులు రాలేదు. తన నియామకంపై రాటిఫికేషన్ వత్వరం యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (కం)

ఆంధ్రపత్రిక గ్రామీణ పాఠకులకు సదవకాశం!!

15 రోజులపాటు "ఆంధ్రపత్రిక"ను ఉచితంగా పొందండి!!

— తూర్పు గోదావరిజిల్లా, రావులపాలెం సమీపంలో మందపల్లి ఓ కుగ్రామం. ఊళ్ళోకి వెళ్ళాలంటే కాలి వంతెన మీదుగా కాలువ దాటి వెళ్ళాలి. ఊళ్ళో పక్కా రోడ్లుకూడా లేవు. పాత కాలపు యిళ్ళు కనిపిస్తాయి. అయినా ఆ ఊరికి ఒక ప్రత్యేకత వున్నది. నవగ్రహాలలో ఒకరయిన శని ప్రతిష్ఠించినట్లు చెప్పబడుతున్న శివ లింగము ఆ ఊళ్ళో వున్నది. శని త్రయోదశినాడు భారతదేశములోని వివిధ ప్రాంతాలనుంచి వేల సంఖ్యలో భక్తులు మందపల్లి వచ్చి స్వామివారిని దర్శిస్తూంటారు —

యిలా ఆంధ్రప్రదేశ్‌లోని వాడాపు 28 వేల గ్రామాలలో ఏదో ఒక విధమయిన ప్రత్యేకత వుంటుంది. ఏదయినా అపూర్వ సంఘటన ఆ ఊరిలో జరిగి వుండవచ్చు. వెలుగులోకి రాని పెక్కు విశేషాలు వుండవచ్చు. ఈ విశేషాలను ఇతర ప్రాంతాల వారికి తెలియజేయాలని "ఆంధ్రపత్రిక" సంకల్పించింది. అందుకోసమే

మా ఊరి ప్రత్యేకత

అనే కొత్త శీర్షికను "ఆంధ్రపత్రిక" ప్రారంభిస్తోంది. ప్రతి రోజూ ఒక గ్రామం ప్రత్యేకతను ప్రచురించాలన్నది ఆంధ్రపత్రిక సంకల్పం. పాఠకులు తమ ఊరి సమస్యను, దానికి పరిష్కారమార్గాన్ని తెలియజేస్తూకూడా రచనలు పంపవచ్చు. రచనలు పంపేవారు ఈ క్రింది నిబంధనలను పాటించాలి.

* రచనలు పంపేవారు గ్రామ ప్రాంతాలకు చెందినవారే అయివుండాలి.
* రచనలను కార్డుమీద వ్రాస్తే మంచిది. రచన 200 అక్షరాలకు మించకుండా వుండాలి. ఇరికించి రాయకూడదు.
* ఆంగ్ల అక్షరాలనుగాని, ఆంగ్ల పదాలనుకాని ఉపయోగించకూడదు. రచన పూర్తిగా తెలుగులోనే వుండాలి.
* పూర్తి చిరునామాను స్పష్టంగా తెలుగులోనే రాయాలి.
* ఎంపిక చేసిన రచనలను మాత్రమే ప్రచురించడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఎంత మాత్రం అవకాశము లేదు.
* రచనపైన "మా ఊరి ప్రత్యేకత" శీర్షికకు అని రాయాలి.
* రచనలను త్రిప్పి పంపే అవకాశము లేదు.
* ప్రచురణకు అర్హమయిన రచనలు పంపిన వారికి 15 రోజులపాటు "ఆంధ్రపత్రిక" దినపత్రికను ఉచితంగా సరఫరా చేస్తాము.
* రచనలు పంపేవారు దిగువ యిచ్చిన కూపన్‌ని తప్పనిసరిగా జతపరచాలి. కూపన్ లేనిదానిని పరిశీలించడం జరుగదు.

రచనలను పంపవలసిన చిరునామా:

సంపాదకుడు
ఆంధ్రపత్రిక, పో. బా. నం. 584,
గాంధీనగర్, విజయవాడ - 520003.

సంపాదకుడు
ఆంధ్రపత్రిక, 5-9-49, బషీర్‌బాగ్,
హైదరాబాద్ - 500029.

మా ఊరి ప్రత్యేకత - కూపన్

పేరు.....
చిరునామా.....
.....
.....

ఆంధ్రపత్రిక - ఆంధ్రపత్రిక - ఆంధ్రపత్రిక

— సంపాదకుడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూ సేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 4-91 ఎకరములు విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యములకు అంటే షెడ్యూలు కులములు, షెడ్యూలుతెగలు, వెనుకబడినతరగతులు, మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతుల ఇండ్లస్థలముల నిమిత్తం అవసరమైవుందని భూసేకరణచట్టంలోని 3.7 భాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండలాధికారి కొత్తపేట నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు(1)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసినమీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందని కూడ ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల కార్యాలయం కొత్తపేట కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు	మండలము : గడివేముల	గ్రామము : చిందుకూరు	
సర్వే నెంబరు 1	భూమియొక్క వివరణ 2	భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు 3	తీసుకొన్న విస్తీర్ణం ఎ. సె. 4
282/3	శ్రీ శేష అంజనేయస్వామి వ. వు.		4-91

(సం) జి. సత్యనారాయణ,
కలెక్టరు, కర్నూలు.

DIPR No. 1040/Advtl/C2/86

సాహిత్య మాసపత్రిక

"భారతి" చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 6-00 ఎకరములు విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యములకు అంటే షెడ్యూలు కులములు, షెడ్యూలుతెగలు, వెనుకబడినతరగతులు, మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతుల ఇండ్లస్థలముల నిమిత్తం అవసరమైవుందని భూసేకరణచట్టంలోని 3.7 భాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండలాధికారి కొత్తపేట నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు(1)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసినమీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందని కూడ ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల కార్యాలయం కొత్తపేట కార

అనంతపురంలో 250 గుడిసెలు దగ్ధం

అనంతపురం, మార్చి 17:

ఆదివారం రాత్రి 10 గంటలకు పట్టణంలోని 17వ వార్డులోని నేదుగంటి వీధిలో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 250 గుడిసెలు కాలిపోయాయి. సుమారు 10 లక్షల ఆస్తినష్టం సంభవించింది. ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగలేదు.

ప్రమాద వార్త అందగానే అగ్నిమాపకదళం అక్కడికి చేరుకొని అనంతపురం, కాడిపత్రి, ధర్మవరం నుండి తెప్పించిన ఫైర్ యింజన్ల సహాయంతో మంటలను అదుపులోనికి తెచ్చారు. ప్రమాద స్థలాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులు సందర్శించి ఆర్థిక సహాయానికి హామీ యిచ్చారు.

అర్యవైశ్య సంఘం భోజన ఏర్పాట్లు చేసింది. తెగిపడిన కరెంటు తీగలు అగ్ని ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

ఆయిల్ వర్తకుల బంద్

అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరులలోని హోల్‌సేల్ రిటైల్ ఆయిల్ వ్యాపారస్తులందరూ 17 నుండి 19 తేదీవరకు బంద్ పాటించడానికి నిర్ణయించినట్లు వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామాంజనేయులు, జిల్లా కన్వీనర్ శ్రీ భక్తవత్సలం ప్రకటించారు.

తూనికలు, కొలతలశాఖ, కర్మాగార తనిఖీ శాఖ అధికారుల వేధింపు చర్యలకు నిరసనగా యీ బంద్ తలపెట్టినట్లు వారు వెల్లడించారు.

ఆయిల్ వ్యాపారస్తులు బంద్‌కు మద్దతుగా పై 5 జిల్లాలోని ఇతర వర్తకులందరూ 17న ఒకరోజు బంద్ పాటిస్తారని తెలిపారు. (వి)

కాలనీకి సదుపాయాలు

జనగామ, మార్చి 17:

పారిశుద్ధ్య పనివారి కాలనీలో రోడ్లు, మురికి నీటి కాలువలు, మంచినీటి సౌకర్యంకోసం లక్ష 40 వేలరూపాయలు కేటాయించామని పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పి. శివకోటి చెప్పాడు. ఈ కాలనీని రెండు దశాబ్దాలక్రితం కట్టారు. (కం)

విరిగిన ఎముకలకు కరెంట్ చికిత్స

న్యూఢిల్లీ, మార్చి 16

విరిగిన ఎముకలకు విద్యుచ్ఛక్తి సహాయంతో చికిత్స చేయవచ్చని భారత శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. కాన్పూరు ఢిల్లీకి చెందిన కొందరు పరిశోధకులు సాధించిన ఈ పద్ధతి చాలాచౌకగా అందుబాటులో వుండటమేగాక దీనివి చిన్న చిన్న ఆస్పత్రుల్లో కూడా అమలుపరచడానికి వీలవుతుంది.

దేశవాళీ పరిజ్ఞానంతో రూపొందించిన "బోన్‌గ్రోత్ స్టిములేటర్" అనే పరికరాన్ని ఉపయోగించి ప్రయోగాలు జరిపగా 86 శాతం సత్ఫలితాలు వచ్చాయని వారు తెలిపారు.

కాన్పూర్‌లోని జి.ఎస్.వి.ఎం. వైద్య కళాశాలకు చెందిన డా॥ సత్యానంద్, హాస్పిటల్ సాంకేతిక సంస్థకు చెందిన శ్రీ ఆర్.వి.కె. జైన్, న్యూఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రికి చెందిన శ్రీ ఆర్.ఎ.కె. వర్మేవారు ఉమ్మడిగా ఈ పరిశోధనలు నిర్వహించారు.

ఈ పద్ధతివల్ల శస్త్రచికిత్స చాలా స్వల్పంగా ఉంటుందనీ, అంటు వ్యాధుల ప్రమాదంకూడా ఉండదనీ, చాలా సురక్షితమైనదని వారు చెప్పారు.

వర్షి మండలానికి కొత్త పోలీసుస్టేషను

బోధన్, మార్చి 16:

వర్షి రెవెన్యూ మండలంలో కొత్త పోలీసు స్టేషనులు 14వ నిజామాబాద్ ఎస్పీ శ్రీ ఎమ్. వి. రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోలీసు స్టేషను పరిధిలో 28 గ్రామాలు ఉంటాయి. వరలో మాట్లాడుతూ శ్రీ రామచంద్రరావు వర్షి మండలం దాదీ కర్స్, ఉగ్రవాదుల కార్యకలాపాలకు ఎక్కువగా గురి అవుతోందనీ కనుక యీ ప్రాంతంలో పోలీసు స్టేషను అవసరం ఎంతైనా ఉందనీ ప్రజలు పోలీసులతో సహకరించాలని కోరారు. (కం)

బంగ్లాదేశ్ ఎన్నికలు: ఆర్డినెన్సు జారీ

ఢాకా, మార్చి 17:

బంగ్లాదేశ్‌లో ఏప్రిల్ 26న జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఒక అభ్యర్థి అయిదుకంటే ఎక్కువ స్థానాలనుండి పోటీచేయరాదని బంగ్లా అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ ఎర్షాద్ ఆర్డినెన్సు జారీ చేశారు.

ఎన్నికలలో పక్షపాతధోరణి తమ అభ్యర్థులను అనేకస్థానాల నుండి పోటీకి నిలబెట్టడంద్వారా విరోధించటానికి అయన యీ తర్కతీసుకున్నారు. 1972 పార్లమెంటరీ ఆదేశాలను యీ ఆర్డినెన్సు సవరించింది.

పామర్రులో నూతన డైరీ భవన సముదాయానికి శంఖుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు, మంత్రులు శ్రీ వసంత నాగేశ్వరరావు, శ్రీ జానారెడ్డి హాజరయ్యారు.

4 మాసాల్లో 37 కొత్త పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ సహాయం చేసిన 37 కొత్త పరిశ్రమలు వచ్చే నాలుగు మాసాలలో ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ సహాయంతో నెలకొల్పబడుతున్న అనేక భారీ, మధ్య తరహా పరిశ్రమలు 86-87 ఆర్థిక సంవత్సరంలోఉత్పత్తిని ప్రారంభిస్తాయి. 1987 మార్చి నెలాఖరులోగా రు. 29.378 లక్షల పెట్టుబడితో నెలకొల్పుతున్న 67 భారీ మధ్య తరహా పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభిస్తాయి. వీటి వల్ల సుమారు 12 వేల మందికి నేరుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఉత్పత్తిని ప్రారంభించే పరిశ్రమలలో కొన్ని- ప్రియదర్శిని సిమెంట్, త్రివిక్రమ సిమెంట్స్, హిందూస్తాన్ ఫ్లోర్ కార్పన్స్ లిమిటెడ్, కృష్ణకావేరి స్టీల్స్ లిమిటెడ్, సూపర్ షాక్ అబ్జార్వర్స్ లిమిటెడ్, కాకతీయ సెయిన్స్ లిమిటెడ్.

మొత్తం 15 పరిశ్రమలలో 12 పరిశ్రమలకు సివిల్ పనులు ప్రారంభం కానున్నాయి. వీటి పెట్టుబడిది. 10.436 లక్షలు. వీటివల్ల 4.453 మందికిఉపాధి అవకాశాలు లభిస్తాయి.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామికాభివృద్ధి సంస్థ తగు కృషి సహకారాలనందిస్తోంది. ఒక వర్షాకలలో తెలిపింది.

ప్రస్తుతం ఉత్పత్తికి సిద్ధమైన పరిశ్రమలు గానుండా ఈసంస్థ సహాయంతో నెలకొల్పబడిన పరిశ్రమలు 1982-83 లో 42, 1983-84 లో 31 గరరెండేళ్ళలో దాదాపు 40 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి. 1985-86 ఆర్థిక సంవత్సరంలో ఈసంస్థ రు. 11.990 లక్షలు పెట్టుబడితో నెలకొల్పే 34 కొత్తయూనిట్లను ప్రోత్సహించింది. వీటివల్ల 4.366 మందికి ఉపాధి లభిస్తుంది.

1985-86లో ఈ సంస్థ పరిశ్రమల స్థాపనకు రు. 30కోట్లు రుణాలుగా పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 1986 ఫిబ్రవరి నెలాఖరువరకు రు. 29కోట్లు విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని వర్తమాన సంవత్సరాంతంలోగా పంపిణీ చేస్తుంది.

1985 డిసెంబర్ వరకు ఈ సంస్థ 624 భారీ మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందజేయగా 294 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి.

పోలీసుదళాల ఆధునీకరణ: రాష్ట్రాలకు కేంద్రం సలహా

న్యూఢిల్లీ, మార్చి 17:

దేశవ్యాప్తంగా పోలీస్ కమిషన్ సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు పోలీసు కార్యకలాపాలను ఆధునీకరణం చేయాలని, పోలీసువారికి కనిష్ఠ అవసరాలు కలుగజేయాలని కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చింది.

పోలీసులు ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకొనేటట్లుచేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో వ్యవహరించేటట్లు మార్చాలని కేంద్ర మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ ముఖ్యమంత్రులకు రాశారు.

పీపుల్స్ పోలీసు అధికారులు శిక్షణ పొందుతున్నప్పుడు ఆధునిక సామాజిక వాతావరణం అవగాహన చేసుకోవాలని కేంద్రం అభిప్రాయపడుతోందని శ్రీ అరుణ్ నెహ్రూ తమ లేఖలో పేర్కొన్నాడు.

ప్రపంచ బాంకు అధ్యక్షుడుగా కానబుల్

వాషింగ్టన్, మార్చి 17

ప్రపంచబాంకు అధ్యక్షపదవికి రిపబ్లికన్ సభ్యుడు శ్రీ బార్బర్ బి. కానబుల్‌ను నామినేట్ చేసినట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ గురువారంనాడు ప్రకటించారు. ఇప్పటివరకు ఈ పదవిలో శ్రీ ఎ. డబ్ల్యు. క్లాసన్ ఉన్నారు.

లెక్చరర్ల సమ్మెకు విద్యార్థుల మద్దతు

నందికొట్కూరు, మార్చి 17:

డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు చేస్తున్న సమ్మెకు స్థానిక ఎ.బి.ఎస్.ఎఫ్. కళాశాల విద్యార్థులు మద్దతు తెలుపుతూ తరగతులు బహిష్కరించారు.

స్థానిక డిగ్రీ కళాశాల ఎ.బి.ఎస్.ఎఫ్. అధ్యక్షుడు శ్రీ వి. నాగేశ్వరరెడ్డి ఒక విద్యార్థులందరూ వారికి మద్దతుగా సమ్మె కొనసాగిస్తూ విద్యార్థులు తరగతులను చేయగలరని కూడా అయన హెచ్చరించి దృష్టిలోవుంచుకొని ఉపాధ్యాయులు సమ్మె చేయాలని కోరారు. (కం)

కర్నూలు, మార్చి 17:

డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు చేస్తున్న సమ్మెకు ప్రజల మద్దతు కోరుతూ ఎ.బి.ఎస్.ఎఫ్. కళాశాల విద్యార్థులు మద్దతు తెలుపుతూ తరగతులు బహిష్కరించారు.

స్థానిక డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు తమ సమ్మెకు ప్రజల మద్దతు కోరుతూ పత్రికలద్వారా ప్రకటనలిచ్చి ప్రజలను మోసగించినట్లు అవుతుందంటే సమ్మెకు మద్దతు తెలుపుతామని అయన హెచ్చరించాడు.

వారి సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులందరూ వారికి మద్దతుగా సమ్మె కొనసాగిస్తూ విద్యార్థులు తరగతులను చేయగలరని కూడా అయన హెచ్చరించి దృష్టిలోవుంచుకొని ఉపాధ్యాయులు సమ్మె చేయాలని కోరాడు. (కం)

నేడే చూడండి నేడే చూడండి

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియోహక్కులు అమ్మియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడయినా వీడియోలలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 ఎ 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.

రోజూ 3 ఆటలు.

సురేష్ ప్రొడక్షన్స్

ప్రతిభగలదైనదృఢధర్మశాలియగు మహనీయుని శ్రీమద్విరాట్‌పర్వ

సుభాష్ ఎ/సి హైదరాబాదు 2-15 6-00 9-00

అంజలి సికిందరాబాదు రోజూ ఉ. 11-00గం.కు

శోభన ఎ/సి బాలానగర్ 2-30 6-15 9-15

మీరాడిలక్స్ ఎ/సి- కైరతాబాదు 2-15 6-00 9-00

రామకృష్ణా 70mm (అబిడ్స్) రోజూ ఉ.11-00గం.కు

సత్యం 70 mm (అమీర్‌పేట్) 3-00 6-45 9-45

తిరుమల 70mm (దాదర్‌హాల్) 3-00 6-45 9-45

మేనక (డాల్‌బీస్టీరియో) 2-15 6-00 9-00

సురేష్ 70mm (సీతాఫల్‌మండి) 3-00 6-45 9-45

గీత ఎ/సి-రామచంద్రాపురం

అశోక్ (హనుమకొండ) ఎ/సి-(ఖమ్మం)

సుందర్ (వరంగల్)

రామ సత్యం 70mm (ఖమ్మం)

అడ్వాన్సు బుకింగ్: సుభాష్ థియేటర్‌లో రోజూ ఉ. 11 మంటి మ. 1గం., వరకు & సా. 4నుండి 5వరకు గలదు. —సైదా: సురేష్ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్

ప్రాచీనపత్రాల భద్రతకు మేలైన పద్ధతులు అవసరం

కలకత్తా, మార్చి 17

దేశంలోని ప్రాచీన పత్రాలను భద్రపరచటానికి పునరుద్ధరించటానికి మేదగ్గైన పద్ధతులను గూర్చి ఆలోచించాలని వ్రాష్ట్రపతి శ్రీ రాజీవ్ గాంధి పిలుపునిచ్చారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రాచీనపత్రి భాండాగారం (ఆర్కివ్స్) పత్రోత్సవాల సందర్భంగా పంపిన సందేశంలో అయన దైనందిన జీవితంలో ఆర్కివ్స్‌పాత్రను మనం గుర్తించక పోయినా, దాని సేవ అమూల్యమైనదని అన్నారు.

భారత జాతీయ ఆర్కివ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. కె. పెట్రి ప్రాచీన పత్రాలు ఒక మూల భద్రపరచటం సరికాదని, ప్రజలకు దాని పట్ల స్వంతభావన కలిగే విధంగా దానిని అందుబాటులోవుంచాలని అన్నారు. విదేశ వ్యక్తిగత గృహాలందు దాచికి పంపబడిన ప్రాచీనపత్రాలు సేకరించే కృషిజరగాలని భావి విద్వాంసులు "మన దేశపు విశిష్టమైన చరిత్ర రచనకు దోహదం చేసే విధంగా వాటిని పేకరించాలని అయన చెప్పారు.

అత్యంత ప్రాచీన పత్రాల సేకరణ ద్వారా ఈస్ట్‌ఇండియా కంపెనీ, పోర్చుగీసు వారు గణనీయమైన కానుకను మనకు అందించారని వారి ఆధారంగా దేశచరిత్ర రచనకు ప్రోత్సాహం కలిగిందని శ్రీ పెట్రి అన్నాడు.

రాష్ట్ర ఆర్కివ్స్ పనితీరువల్ల అయన సంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే జాతీయ ప్రయోజనం అనేక యితర రాష్ట్రాలు, రికార్డులు పరిష్కరించవలసిన పని చాలా ఇంకా జరగవలసివుందని అయన చెప్పాడు.

ప్రాచీన పత్రాల సంరక్షణ ప్రదర్శన కాలం, పద్ధతులు వివిధ స్థలాలలో నిర్వహించి ప్రజలకు వాటివల్ల అవగాహన కలిగించాలని, జాతీయ వారసత్వ సంపద పరిరక్షణకు వీటిని ఎలా భద్రపరచాలో విద్వాంసులకు తెలియచేయాలని శ్రీ పెట్రి మాట్లాడారు.

వికలాంగుల ఎగ్జిబిషన్ ప్రారంభించి పరిశీలిస్తున్న సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఎస్. ఆర్. శంకరన్.

కృష్ణాజిల్లాలో వికలాంగులకు పునరావాస కేంద్రం మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17

కృష్ణాజిల్లాలో వికలాంగులకు జిల్లా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం మంజూరు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శంకరన్ తెలియజేశారు.

ఈ జిల్లా పునరావాస కేంద్రానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం "యూనిసెఫ్" భరిస్తాయని శ్రీ శంకరన్ ఆదివారం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ 27వ ప్రవంత వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు ఆ సంస్థ అధ్యక్షులు, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శంకరన్ ప్రారంభోత్సవం చేశారు.

మంక్‌పేటలోని ప్రభుత్వ బధిరుల పాఠశాల ఆవరణలో ఈ నెల 16 నుండి 18 వరకు జరిగే ఈ ప్రదర్శనలో వికలాంగుల సహకార సంస్థ ఇతర అనేక ప్రభుత్వ వికలాంగుల శక్తిసామర్థ్యాలను వివరించే అనేకఅంశాలను ప్రదర్శించారు.

హైదరాబాదు పాతబస్తీ అభివృద్ధికి ఏర్పాటైన కుతీకుతుబ్‌షా అభివృద్ధి సంస్థ అందుకోసం ఏర్పాటు చేస్తున్న శిక్షణ-ఉత్పత్తి సంస్థ త్వరలో ప్రారంభమవుతుందని శ్రీ శంకరన్ తమ ప్రారంభోపన్యాసంలో తెలిపారు.

రాష్ట్రంలోని వికలాంగుల జనాభా వివరాలను సేకరించేందుకు సర్వే నిర్వహించవలసిందని ఆయన చెప్పాడు.

వికలాంగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించవలసిందిగా ఆయన కోరాడు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వికలాంగుల సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. వీరరాఘవ రావు వికలాంగులు ఏమి చేయగలరో చూపడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యమన్నారు.

వికలాంగుల సహకార సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ రామలింగారెడ్డి వందన సమర్పణ చేశారు.

వికలాంగులకు ప్రత్యేక విద్యావిధానం తలపెట్టాలి. మూడుతరగతుల నైపుణ్యతయారీ. ఉద్యోగ సహాయ కార్యాలయం అర్హులకు మొదలయిన వాటిని ప్రదర్శనలో ఉంచడం జరిగింది.

ఢిల్లీలో అఖిలభారత ఉపాధ్యాయ మహాసభ

హైదరాబాదు, మార్చి 17:

అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య 15వ వార్షిక మహాసభను మార్చి 31న న్యూఢిల్లీ ఇందిరా స్టేడియంలో ప్రధాని ప్రారంభిస్తారని రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ సయ్యద్ హుస్సేన్ తెలిపారు.

సభలో పాల్గొనడానికి మన రాష్ట్రానికి 500 కోటా ఉందని, పాల్గొనదలిచిన వారు 20వ తేదీలోగా రాష్ట్ర సంఘ కార్యాలయానికి తెలియచేయాలని కోరారు. సభలో పాల్గొనేవారికి 25 శాతం రైల్వే కన్సెషన్ ఉంటుందని, ప్రయాణకాలాన్ని "అన్ డ్యూటీ" గా పరిగణిస్తారని శ్రీ హుస్సేన్ తెలిపారు.

పాతబస్తీ పాలిటెక్నిక్ మలక్‌పేటకు తరలింపు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17:

పాతబస్తీ అభివృద్ధి కోసం గత ఏడు జాహనుమాలోని ప్రారంభించిన పాలిటెక్నిక్ కళాశాలను మలక్‌పేటప్రాంతానికి తరలించే నిర్ణయాన్ని నగర టి. డి. పి. ఉపాధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మానందరావు వ్యతిరేకించారు.

ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు లేక ఇప్పటికే పాతనగరం వెనుకబడి ఉందని ఎన్నో రోజుల నుంచి పోరాడి చివరకు మహిళుద్దీన్ షా నగరాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఈ కళాశాల మంజూరయిందని అయన అన్నారు.

ఈ కళాశాలను ప్రారంభించినా కనీస సౌకర్యాలు సమకూర్చలేదనీ, విద్యార్థులకు అవసరమయ్యే పరికరాలు బాటిమెన్, సిబ్బందిని కొట్టి కొందరు దుండగులు తీసుకెళ్లారని అయన తెలిపారు.

ప్రస్తుతం ఈ కళాశాలను జాహనుమాలో అనువైన వాతావరణంలేదని చెబుతూ, గౌలిపురా, లాల్‌దర్వాజా, షాలిబండ ప్రాంతాలకైనా, వంకనుమా జూనియర్ కళాశాల ఆవరణలోనైనా మార్చాలని శ్రీ చారి సూచించారు.

పాత నగరానికి చెందిన విద్యార్థుల కోసం నిర్దేశించిన ఈ కళాశాలలో బొంగ వర్షిపేటలతో ఇతర ప్రాంతాల వాళ్ల ప్రవేశం పొందుతున్నారని నగర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ కాల్వ వెంకటేశ్ ఆరోపించారు.

రేషన్ కార్డుల ఆధారంగా విద్యార్థులకు ప్రవేశం కల్పించి అక్రమాలు జరగకుండా నివారించాలని ఆయనకోరారు. (కం)

యువతి అపహరణ

వరంగల్, మార్చి 17:

హనుమకొండ మండలం కొత్తపేట గ్రామస్థుడు లింగంపేట మల్లయ్య తన పెంపుడు కూతురు లక్ష్మి (17)ని రాడికల్స్ ఎత్తుకుపోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నాలుగేళ్ళ క్రితం మల్కాపురంలోని రాజయ్యకు లక్ష్మిని యిచ్చి వివాహం చేశారు. తగాదా కారణంగా లక్ష్మి పుట్టింటిలోనే ఉంటోంది. గతంలో అత్రియం నిరాకరించినందుకు రాడికల్స్ మల్లయ్య ఇంట్లోకి ప్రవేశించి లక్ష్మిని అపహరించారు. గ్రామ సర్పంచుకు, యితర పెద్దలకు ఫిర్యాదుచేసినా ప్రయోజనం కనపడలేదు. ఇదివరకు రు. 2వేలు ఇచ్చిపెడితే పెళ్ళికి, లక్ష్మి జాడ తెలియలేదని, తనకు న్యాయం చేకూర్చాలని పోలీసులకు మల్లయ్య విజ్ఞప్తి చేశారు. (వి)

పొద్దుటూరులో దోమల బెడద

ప్రొద్దుటూరు, మార్చి 17

పట్టణంలో మురికి కాలువలు యెక్కువై పోయి, పందుల స్వైర విహారంతోపాటు దోమలబెడద యెక్కువైపోయింది. అయినా నివిసిపాలిటీ వారు పట్టించుకోవడం లేదు.

పరిస్థితులిలాగే ఉంటే పట్టణంలో మలేరియా, మెదడువాపు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. మునిసిపాలిటీ వారు బైంటెక్స్ అయిలు సక్రమంగా వేయనందున, పీపాయిల్‌తో శుభ్రం చేయనందున పబ్లిక్ లెట్రిన్‌లు శుభ్రం చేయనందున, యీ దుస్థితి యేర్పడింది. మునిసిపాలిటీ వారు తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బస్ ఢీ: వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు-అళ్ళగడ్డ ఎస్. ప్రొద్దుటూరు సమీపంలో పల్లెవాలు గ్రామంవద్ద రోడ్డు దాటుతున్నవ్యక్తిని ఢీకొనగా, ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

యాత్రికులను దోచిన ఆర్.టి.సి. బస్సులు

మహాశివరాత్రి సందర్భంగా అనేక వేలమంది భక్తులు కడపజిల్లాలోని శ్రీ అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించారు.

ప్రొద్దుటూరు ఆర్.టి.సి. డిపోవారు ఎప్పటిలాగే యీసారు కూడా ప్రత్యేక బస్సులు నడిపి యాత్రికులకు సౌకర్యం కలిగించారు. అయితే ప్రొద్దుటూరు నుండి దేవాలయానికి రాగా రు.1.50 కాగా శివరాత్రి రద్దీని పురస్కరించుకుని ప్రయాణీకుల వద్ద రు. 2లు వసూలు చేశారు. ప్రయివేటుబస్సులు నడిచేటప్పుడు ఇలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వం నడిపే బస్సులు హెచ్చుచార్జీలు వసూలు చేయడం అన్యాయమని ప్రజలు విమర్శించారు.

అయినా గత్యంతరంలేని యాత్రికులు ఒక్కొక్క టిక్కెట్టుకు అదనంగా 50 పైసలు చెల్లించవలసి జరిగింది. (కం)

మార్చి సంచిక బాలరంజని వెలువడింది

వెల రు. 5.00

కథలు
గోపాలుడు
చూసినవేవో చూపనేమి
విద్యాధనం
యుక్తి
క్రమజీవి
యోగి మహిమ
మనిషి-దేవుడు
అమృత జలం [పెద్దకథ]
కనక రేఖ (బొమ్మలకథ)
ఉపదేశం
నాకెం తెల్సిన తంటా
పిల్ల లిఖితం

సీరియల్సు
అడవి తల్లి
సాహస వీరులు
మూడు రాజ్యాలు

గేయాలు
బుల్లి కుర్వాయి
పెండిగన్నె పాలు

విజ్ఞానం
పాల పీకలు పడ్డు
మేలుచేసే మొక్కలు
అడగండి.చెపుతాం
చెప్పుకోండి చూద్దాం!
చంద్రశేఖర్ ఆజాద్
జీరాసి ఎలా అరుస్తుంది

ఛత్రపతి శివాజీ
వేలిముద్రల చరిత్ర
చెవిటివాళ్లకోసం టి.వి.లు
మైండ్ రీడింగ్

వినోదం
బాబిగాడు....
బాలరంజని నెస్తాలు

బాబు రంజన్
ఇకిలో నా మొదటి రోజు
నిమ్మకాయ పేరురి
నే చేసిన మంచి పని
కనక రేఖ
వింతలు-విచిత్రాలు
బాల్జూన్ మూలల జోక్స్